ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
31-8-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 212, పేజీలు : 12 వెల : 6.50

**ఫ్యాక్టరీలో విషవాయువులు: ఐదుగురి మృతి**

**కర్ణాటకలో 'గృహాలక్ష్మి' అమలు**

9లో

# బ్లూమూన్.. సూపర్ మూన్



## ఆకాశంలో మరో అద్భుతం
## ఒకేరోజు కనిపించిన అపురూప దృశ్యం
## మళ్లీ పద్నాలుగేళ్ల తరువాతే..

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఆకాశంలో మరో అద్భుతం ఆవిష్కృతమయ్యింది. ఇప్పటి వరకు సూపర్ మూన్, బ్లడ్ మూన్, స్ట్రాబెరీ మూన్‌ల పేరిట నిండు పౌర్ణమి రోజున చంద్రుడు భిన్నంగా కనిపించడం గత ఏడాది పలుమార్లు చూశాం. కానీ బుధవారం నాటి అధిక శ్రావణమాస పౌర్ణిమ రోజున బ్లూ మూన్‌తో పాటు సూపర్ బ్లూ మూన్ రూపంలో చంద్రుడు మరింత ప్రకాశవంతంగా, పెద్దదిగా కనువిందు చేశాడు. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఈ అరుదైన దృశ్యం కనువిందు చేసింది. సాయంత్రం ఆరు గంటల సమయంలోనే పౌర్ణమి చంద్రుడు ఆకాశంలో దేదీపమానంగా వెలుగులు చిమ్ముతూ కానవచ్చాడు. ఇంతకు బ్లూ మూన్, సూపర్ మూన్ అంటే ఏమిటో ఒకసారి పరిశీలిస్తే...సూపర్ మూన్ అంటే చంద్రుడు భూమికి దగ్గరగా వస్తాడు, కాస్త నీలం రంగులో సాధారణం కంటే 14 శాతం పెద్ద దిగా 40 శాతం ప్రకాశవంతంగా కనువిందు చేస్తాడు. ఈ నెలలో రెండు పౌర్ణమిలు వచ్చాయి. మొదటిది ఆగస్టు ఒకటవ తేదీన రాగా రెండవది బుధవారం నాడు సంభవించింది. భారత కాలమానం ప్రకారం రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో బ్లూమూన్ తేజోమయంగా కనిపించింది. ఇది గురువారం ఉదయం వరకు కనిపిస్తుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. సాధారణంగా బ్లూ మూన్ వ్యవధి ఐదారు గంటలు మాత్రమే వుండగా బధవారం నాటి బ్లూ మూన్ దీనికి భిన్నంగా దాదాపు పది గంటల పాటు వుండడం విశేషం. ఇంత ఎక్కువ ≫2



రక్షాబంధన్ సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి రాఖీ కడుతున్న ఓ చిన్నారి

# చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం

## • రాష్ట్రమంతటా అందుబాటులోకి చిరుధాన్యాల శుద్ధి కేంద్రాలు • ప్రతి మండలానికి కోల్డ్ స్టోరేజి • ధర స్థిరీకరణ నిధితో రైతులను ఆదుకుంటాం: సిఎం జగన్



**విజయవాడ.ఆగస్టు30,ప్రభాతవార్త ప్రతినిధి:** చిరుధాన్యాలు ఉద్యాన పంటలతో అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు, వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక శీతలగిడ్డంగి(కోల్డుస్టోరేజీ) నిర్మించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది.రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలకు అను సంధానంగా వీటిని ఏర్పాటు చేయనున్నది.రైతుల తమ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను లభించే వరకు గిడ్డంగుల్లో నిల్వ చేసుకునే వీలు కల్పిస్తోంది.సరిగ్గా మార్కెటింగ్ జరుగక,గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు, ఎని మిది రకాల పంటను గుర్తించి, వాటి ప్రాసెసింగ్‌తో పాటు, వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు. ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు. టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా,ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు.పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుం దని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మంద గింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయ న్నారు. ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి, చీనీ,టమోటా,బత్తాయి,నిమ్మ ఇతర పంటల సాగు దారులు లాభాల్లో ఉండాలన్నారు. రైతు తన పంటను అమ్ముకునేలా మార్కెటింగ్‌శాఖ తోడ్పాటు అందించాలన్నారు.కనీస గిట్టుబాటు ధర రాని పక్షంలో ధర స్థిరికరణ నిధితో ఆదుకోవాలని అధి కారులను ఆదేశించారు.ప్రతి రైతు భరోసా కేంద్రం(ఆర్డీకె) పరిధిలో గిడ్డంగులు,గ్రేడింగ్,సార్టింగ్ యంత్ర పరికరాలు అందుబాటులో ఉంటాయ న్నారు.తన వద్ద ఫలానా పంట ఉందని రైతులు రైతుభరోసా కేంద్రాలకు సమాచారం ఇస్తారన్నారు. ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్‌కు చేరాలన్నారు.ఈ సమాచారం అందుకోగానే రైతుల పంట కొనుగోలు జరిగే విధంగా చూడాలన్నారు .కనీస గిట్టుబాటు ధరకన్నా తక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితులు ఉంటే ధరల స్థిరీకరణ నిధి ద్వారా ఆదుకోవాలన్నారు. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రక్రియలో వాటిని నిల్వచేయడం కోసం విధిగా ప్రతి మండలంలో శీతల గిడ్డంగి, శీతల గదులు ఉండాలన్న మనలక్ష్యం ఖచ్చితంగా అమలు చేయాల న్నారు. గోదాములకు, శీతల గిడ్డంగులకు, శీతల గదుల నిర్మాణం,ఇతర సదుపాయాలకు మనం రూ.నాలుగువేలు కోట్లు కేటాయిస్తున్నందున ఆ మేరకు వెంటనే సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేయాలన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఈక్రాపింగ్‌తో పాటు,మార్కెటింగ్, గిటు ్టబాటు ధర చెల్లింపు,ధరలస్థిరీకరణ నిధితో ప్రభుత్వమే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కీలకంగా రైతులకు ఈ కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు,ఎరువులు, ఆక్వాఫీడ్, పశువుల దాణా సరఫరా లభిస్తాయన్నారు. వాటి నాణ్యతకు ప్రభుత్వమే ≫2

# మహిళా రక్షణే ప్రభుత్వ ధ్యేయం -సిఎం జగన్

**విజయవాడ.ఆగస్టు30, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మహిళల సంక్షేమమే లక్ష్యంగా,వారి రక్షణే ధ్యేయంగా పాలన సాగిస్తున్నామని,ఇందుకు ఎంతో సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. అక్కచెల్లెమ్మలందరికీ ఆయన ట్వీటరు వేదిక, సీఎంవో కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ద్వారా రాఖీ పౌర్ణమి శుభాభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి అక్కకు,ప్రతి చెల్లెమ్మకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.తన పట్ల వారు చూపుతున్న ప్రేమాభిమానాలకు సదా కృతజ్ఞుడినని అన్నారు. రక్షాబంధన్ మన సంప్రదాయంలోని అత్యున్నత సంస్కారానికి నిదర్శనమన్నారు. మనిషికిమనిషి మధ్య పరస్పర సోదరభావం ఎంతో ఆనందమన్నారు.ప్రధానంగా రక్షాబందన్ అన్నచెల్లుళ్లు, అక్కదమ్ముళ్ల నడుమ ఉన్న ఆప్యాతలకు ప్రతీక అన్నారు.రాష్ట్ర ప్రజలందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆయన వ్యాఖ్యానించారు,మహిళల సంక్షేమమ లక్ష్యంగా,వారి రక్షణే కీలకంగా పాలన సాగిస్తున్నందుకు సంతోషిస్తున్నానని తెలిపారు.ఒక అన్నగా, ఒక తమ్ముడిగా ఎప్పుడు అండగా ఉంటానని మాట ఇస్తున్నట్లు తెలిపారు.మహిళల రక్షణ కోసం ప్రభుత్వ దిశ, అభయ్‌లతో ≫2



# రాష్ట్రంలో 5 లక్షల పేదల ఇళ్లు రెడీ

## ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** నవరత్నాలు-పేదలందరికి ఇల్లు పథకంలో భాగంగా ఇప్పటికే 5 లక్షలఇళ్ల నిర్మాణం పూర్తయినట్టు రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియాలో బుధవారం పలు అంశాలపై స్పందించారు. ఈ మేరకు అనతి కాలంలోనే గొప్ప లక్ష్యాన్ని చేరుకున్న రాష్ట్ర గృహనిర్మాణ శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించారు.మరోవైపు పేదల ఇళ్ళ నిర్మాణం ముందుకు సాగకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టించిన టిడిపికి అతి కొద్ది సమయంలోనే సాధించిన ఈ పురోగతి పెద్దగుణపాఠం అవుతుందన్నారు.

**జగన్ పాలనలో 207 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు:** జగన్మోహనరెడ్డి పాలనలో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 2.07 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని, నెలకు రూ.3.300 కోట్లు జీతాల కోసం ఖర్చు చేస్తున్నారని ≫2

# లక్షిత కుటుంబానికి మరో 15 లక్షలివ్వండి

## ఇనుపకంచెపై టిటిడి, ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నడక మార్గంలో చిరుత దాడిలో ఇటీవల మృతి చెందిన లక్షిత కుటుంబానికి మరో రూ.15లక్షలు అదనంగా ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలని ఏపీ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.తిరుపతి నడక దారిలో ఆరేళ్ళ బాలిక లక్షిత చిరుతదాడిలో మృతి చెందింది.అంతకు కొద్ది రోజుల ముందు ఒక బాలున్ని గాయపర్చింది.తరచు చిరుతలు నడక దారిలో ప్రత్యక్షమవుతున్నాయి.ఈ నేపథ్యంలో తిరుమల నడక మార్గంలో ఇనుప కంచెను నిర్మించే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఆదేశించాలని తద్వారా భక్తులకు రక్షణ కల్పించాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.చిరుత దాడిలో మృతి చెందిన లక్షిత కుటుంబానికి రూ.కోటి నష్ట పరిహారం చెల్లించే విధంగా ఆదేశించాలని పిటిషనర్ కోరారు.కంచె నిర్మాణం చేయడం వలన భక్తులకు చిరుతల నుంచి రక్షణ లభిస్తుందని పిటిషనర్ తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు.బుధవారం ఈ కేసును విచారించిన హైకోర్టు టిటిడి. ఏపీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.ఈ సందర్భంలో టిటిడి లక్షిత కుటుంబానికి ఇప్పటికే రూ.15లక్షలు నష్ట పరిహారం చెల్లించిందని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు వివరించారు.అయినప్పటికి మరో రూ.15 లక్షలు చెల్లించే విషయంలో ఆలోచించాలని హైకోర్టు ప్రభుత్వానికి(అటవీశాఖ) సూచించింది. చిరుత దాడిలో లక్షిత మరణించిన నేపథ్యంలో ఇప్పటి వరకునడకదారి పక్కగావున్నఅటవీ ప్రాంతంలో అధికారులు మూడుచిరుతలను పట్టుకున్నారు.

# ముందుచూపుతోనే 'మహాశక్తి'



బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో చంద్రబాబుకు రాఖీ కడుతున్న తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత

## ఆడబిడ్డలను శక్తివంతమైన మహిళలుగా మార్చడమే ధ్యేయం
## 'తల్లికి వందనం' కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15వేలు
## 'ఆడబిడ్డ నిధి' కింద ఒక్కో మహిళకు నెలకు రూ.1500
## రాఖీపౌర్ణమి వేడుకలో చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ సంస్కృతి చాలా విశిష్టమైందని, ఉన్నతమైందని ఇంతమంది మధ్య రాఖీ పండుగ జరుపుకోవటం తనకుదక్కిన అదృష్టంగా భావిస్తున్నానని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో చంద్రబాబుకు తెలుగుమహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత రాఖీ కట్టారు. ఈసందర్భంగా చంద్రబాబు రాష్ట్ర ప్రజానీకానికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. పిల్లల కోసమే బ్రతికే ప్రజలు మన భారతీయులు అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల గురించి వారి భవిష్యత్ గురించి ఆలోచిస్తారని అన్నారు. తల్లి భోజనం చేయకపోయినా పిల్లలకు ముందు పెట్టాలని భావిస్తారని చెప్పారు.. అందుకే నేడు అమెరికాలో కూడ మన సంస్కృతిని ఇపుడు అంతా మెచ్చుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన 'మహాశక్తి' అనేది దూర ≫2



# సెప్టెంబర్ 18నుండి తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు

## 18న పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం జగన్
## అక్టోబర్ 14నుండి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్ 18వతేదీ నుండి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు 17వతేదీ ఆదివారం సాయంత్రం అంకురార్పణ జరగనుండగా 18వతేదీ సోమవారం సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనసేవతో బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి. ఐదవరోజురాత్రి ఏడుకొండలవాడికి జరిగే గరుడవాహనసేవకు పట్టు వస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సెప్టెంబర్ 18నే తిరుమలకు విచ్చేస్తున్నారు. ఈ ఏడాది అధికమాసం రావడంతో దేవదేవునికి రెండు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. అర్చామూర్తిగా వైఖానస ఆగమోక్తంగా పూజలందుకుంటున్న తిరుమల దేవునికి అత్యంత వైభవంగా జరిగే సాంవత్సరిక ఉత్సవాల్లో ప్రత్యేకంగా తొమ్మిది రోజులు పాటు ఉదయం, రాత్రి వాహనసేవలతో అంగరంగ వైభవంగా జరిగే "బ్రహ్మోత్సవాలు" ప్రధానం.

సెప్టెంబర్ మాసంలో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్‌లో జరిగే నవరాత్రి బ్రహ్మో త్సవాలు రెండువారాల తేడాతో జరిపించేలా ముహూర్తం ఖరారుచేస్తారు. ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలేశుని ఆలయంలో అంగరంగ వైభవంగా జరిగే "బ్రహ్మోత్సవాలు"కు దేశవిదేశాల నుండి లక్షలాదిమంది భక్తులు నలుమూలల నుంచి తండోపతండాలుగా తరలివస్తారు.

తొమ్మిదిరోజులు రోజుకు రెండు వాహనా ≫2

# ల్యాండర్ ఫోటో తీసిన రోవర్



## వారం రోజుల 'ప్రజ్ఞాన్' విజయ యాత్ర
## ఇక మిగిలింది ఏడురోజులే!

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 30 ప్రభాతవార్త:** అంతరిక్షంలో భారత ప్రపంచ రికార్డుకు కారణమైన చంద్రయాన్-3 పరిశోధనలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు జాబిల్లి దక్షిణ ధ్రువంపై ఇప్పటికే కొన్ని కీలక పరిశోధనలు చేశాయి. తాజాగా తనను మోసుకెళ్లిన విక్రమ్ ల్యాండర్ ఫొటోను ప్రజ్ఞాన్ రోవర్ తీసి భూకేంద్రాలలోని ఇస్రో శాస్త్రవేత్తలకు చేర్చింది. బుధవారం ఉదయం 7.35 గంటలకు రోవర్‌లోని నావిగేషన్ కెమెరా ఈ ఫొటోలు తీసినట్లు ఇస్రో ట్వీట్ చేసింది. రోవర్‌లోని కెమెరాలను బెంగళూరులో ఉన్న ఎలక్ట్రో ఆప్టిక్స్ సిస్టమ్స్ ల్యాబ్‌లో తయారు చేసినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు. రోవర్‌లోని ఈ కెమెరాలు ఇప్పటికే అక్కడి గోతులను గుర్తించి ప్రజ్ఞాన్ రోవర్‌కు ≫2

## సిఎం జగన్ విదేశ పర్యటనపై

# విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** విదేశాలకు వెళ్లేందుకు అనుమతిని కోరుతూ సిబిఐ కోర్టులో సిఎం జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిసాయి.సెప్టెంబర్2న లండన్‌లోని తన కుమార్తె వద్దకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఈ నెల 28వ తేదిన సిబిఐ కోర్టులో సిఎం జగన్ పిటిషన్ వేసారు.దేశం విడిచి వెళ్లరాదన్న బెయిల్ షరతులు సడలించాలని పిటిషన్‌లో కోరారు.జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై కౌంటరు దాఖలు చేసేందుకు గత విచారణలో సిబిఐ సమయం కోరింది.దీంతో జగన్ పిటిషన్ విచారణను నేటికి వాయిదా వేసింది. ఇవాళ వాదనలను సిబిఐ కోర్టుకు విన్పించింది. జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దని కోర్టును కోరింది.వాదనలు విన్న సిబిఐ కోర్టు ధర్మాసనం ఈ కేసులో సిఎం జగన్ పర్యటనకు అనుమతిపై నిర్ణయాన్ని ఈ నెల 31కి వాయిదా వేసింది.ఇదే సందర్భంలో యూనివర్శిటీలతో ప్రభుత్వ ఒప్పందాల కోసం యూకే,.యూఎస్, జర్మనీ,దుబాయ్,సింగపూర్ వెళ్ళేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సిబిఐ కోర్టులో వైకాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు విజయసాయిరెడ్డి పిటిషన్ వేసారు,ఈ కేసు విచారణను సిబిఐ కోర్టు రేపటికి వాయిదా వేసింది.



బుధవారం న్యూఢిల్లీలో రక్షాబంధన్ వేడుకలలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# మోడీ నాయకత్వంపై భిన్నస్వరాలు

## భారత్‌పట్ల 46% సానుకూల స్పందన

## అమెరికా 'ప్యూ' సెంటర్ సర్వే నివేదిక

**న్యూయార్క్, ఆగస్టు 30:** భారత్ అధ్యక్షతన జి20 సదస్సు జరగనున్ననేపథ్యంలో ప్రధాని మోడీ నాయకత్వంపై 23 దేశాలప్రజలనుంచి సేకరించిన అభిప్రాయాలతో సర్వేనిర్వహించిన అమెరికా సంస్థ వెల్లడించిన అభిప్రాయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. సర్వేలో పాల్గొన్న వారిలో 46 శాతం మందిలో భారత్‌పట్ల సానుకూల అభిప్రాయం వస్తే ప్రధానిమోడీపై భిన్నస్వరాలు వినిపించాయి. అమెరికా మేథోమథన సంస్థ ప్యూ నిర్వహించిన సర్వేలో మోడీ నాయకత్వంపై అభిప్రాయాన్ని కూడా అంచనావేసారు. ఫిబ్రవరి నుంచి మే నెలమధ్య జరిగినసర్వేలో పలు ఆసక్తికర అభిప్రాయాలు వెల్లడి అయ్యాయి. 23 దేశాలవారు ఈసర్వేలో పాల్గొన్నారు. సర్వేలోపాల్గొన్న వారిలో 46 శాతం మంది భారత్‌పట్ల సానుకూల అభిప్రాయం వ్యక్తంచేసారు. మరో 34 శాతం మంది తమకు భారత్‌పై ప్రతికూల అభిప్రాయం ఉందన్నారు. జక తిరుగులేని నాయకుడిగా కొనసాగుతున్నప్రధాని మోడీపై 12 దేశాల్లోనిప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. తమకు మోడీ నాయకత్వంపై నమ్మకం ఉందని 37శాతం మంది పేర్కొంటే 40శాతం మంది మాత్రం పెదవివిరిచారు. ఈ సర్వేలోఇజ్రాయిల్ దేశస్తులు అత్యధికంగా భారత్‌పట్ల సానుకూలంగా స్పందించారు. ఆదేశంలోని 71శాతం మంది మనదేశంపై అనుకూలంగా ఉన్నారు.

జక కెన్యా, నైజీరియా, బ్రిటన్‌దేశాల్లోని ప్రతి పదిమందిలో ఆరుగురికి భారత్‌పై మంచి అభిప్రాయం ఉంది. దక్షిణాఫ్రికా ప్రజలు మాత్రం భారత్‌పరంగా కొంత విమర్శనాత్మక వైఖరితో ఉన్నారు. ఇండియాపై తమకు సదభిప్రాయం లేదని దాదాపు సగంమంది పేర్కొన్నారు. నెదర్లాండ్స్, స్పెయిన్ దేశాల్లోకూడా భారత్‌పై వ్యతిరేకత వచ్చింది. మోడీ నాయకత్వంపైనా దాదాపు ఇదే తరహా ఫలితాలు కనిపించాయి. జపాన్, కెన్యా, నైజీరియా దేశాల్లోప్రజలు మోడీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తంచేసారు. కెన్యాలో మోడీ అనుకూలురు ఏకంగా 60శాతం మంది ఉన్నారు. మరోవైపు మెక్సికో,బ్రెజిల్ దేశాల్లో సగం మందిమోడీ నాయకత్వంపై పెదవి విరిచారు.అర్జెంటీనా,దక్షిణాఫ్రికా, దక్షిణకొరియా,అమెరికాలోకూడా మోడీ నాయకత్వంపై ఒక మోస్తరుగా విశ్వాసలేమిని వ్యక్తంచేసారు. ఐరోపా దేశాల్లో భారత్‌పై వ్యతిరేకత పెరిగింది. ఈ సర్వేలో పాల్గొన్న ఐదు ఐరోపా దేశాల్లోనూ పది పర్సంటేజి పాయింట్లమేర భారత్‌పట్ల సానుకూల అభిప్రాయం తగ్గింది. ఫ్రాన్స్‌లో అత్యల్పంగా 39శాతం మందే ఇండియాపై సానుకూల వైఖరితో ఉన్నారు. 2008నాటి సర్వేలోఫ్రాన్స్ దేశస్తుల్లో 70శాతంమంది భారత్‌కు అనుకూలంగా ఉన్నట్లుసర్వే గుర్తుచేసింది. అమెరికా మేథోమథన సంస్థ ప్యూరీసెర్చి సెంటర్‌నిర్వహించిన ఈసర్వేలోమొత్తం 24 దేశాలలోని 30,861 మంది పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తంచేసారు.

# చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం

గ్యారంటీగా నిలిచే విధంగా ల్యాబ్‌లు, విత్తనశుద్ధికేంద్రాలు ఉంటాయన్నారు. ఇక్కడ,పశుసంవర్ధక సేవలు లభిస్తాయన్నారు.రైతులకు సాగు,సస్యరక్షణ చర్యలతో పాటు,ఆధునిక వ్యవసాయ విజ్ఞానానికి సంబంధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు.ౖఉతుల ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు.రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున్న వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు., రైతులకు ఉద్యానపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు,శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు,రైతు భరోసా కేంద్రాల. పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకున్నారు.రాష్ట్ర సమాచార శాఖ.సీఎంఓ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించియా అంశాలపై ఆయన అధికారులకు మార్గదర్శకాలు ఇస్తూ మన ప్రభుత్వం అంటే రైతు పక్షపాతి నమ్మకం రైతులో నడలనివ్వకూడదన్నారు.కష్టమొస్తే మనకు ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని వారికి చేతల రూపంలో కలిగించాలన్నారు. రైతుల సంక్షేమం కోసం ఎంత ఖర్చుపెట్టడానికైనా ప్రభుత్వం వెనుకంజ వేయదన్నారు,రైతుకు అవసరమైన సమయంలో సాయం అందాలని విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అడుగడుగునా తోడుగా ఉంటామన్నారు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు

లపై ఎంతో ముగ్ధమనోహరంగా, సర్వాలంకార భూషితుడై శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. శ్రీవారి భక్తులకు ఈ ఏడాది అధికమాసం కావడంతో రెండుపర్యాయాలు ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 17వతేదీ నుంచి 26వరకు,తిరిగి అక్టోబర్ 14 నుండి 23వతేదీ వరకు కన్నుల పండువగా బ్రహ్మాండనాయకుడి బ్రహ్మోత్సవాలు తేదీలు ఖరారుచేశారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిది రోజులు శ్రీవేంకటేశ్వరస్వామి ఎంతో ఆనందంతో, ప్రసన్నంగా వుంటారని, తనను సేవించ వచ్చిన భక్తులను చిరుదరహాసంతో కటాక్షిస్తారని అర్చక స్వాములు వాక్కు. వాహనసేవల్లో పాల్గొన్న భక్తుల స్వామివారు కోరిన వరాలను ప్రసాదిస్తారనేది ఐతిహ్యం.ఉదయం పూట వాహనసేవలు 8గంటల నుంచి మొదలవుతాయి. రాత్రి వేళ వాహనసేవలు 7గంటలకు ఆరంభమవుతాయి. వార్షిక బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 17వతేదీ ఆదివారం సాయంత్రం అంకురార్పణం, 18న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవ ఘట్టానికి శ్రీకారం పడుతుంది. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజా రోహణం, ధ్వజావరోహణం ఉండవు. సెప్టెంబర్ 22న గరుడసేవ, 23న స్వర్ణరథం, 25న రథోత్సవం, 26వతేదీ చక్రస్నానం, ధ్వజావరోహణం ఉంటాయి. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేస్తారు.ఎటువంటి సిఫార్సులేఖలు స్వీకరించరు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు ఉండవు. టిటిడి నూతన పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సారథ్యంలో దేవుని బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి.

## డ్రగ్స్ దందాలో వున్న నైజీరియన్లతో మరికొందరు పోలీసుల దోస్తీ

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభవార్త:** సైబరాబాద్ సైబర్ క్రైం ఎస్ఐగా వున్న రాజేంద్ర నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్ నుంచి 1.750 గ్రాముల మాదకద్రవ్యాన్ని కాజేసి దా నిని బహిరంగ మార్కెట్లో విక్రయించేందుకు యత్నించి తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్)కు పట్టుబడడం సంచలనం రేపడం తెలిసిందే. రాజేంద్ర తరహా లో మరికొందరు పోలీసు అధికారులు డ్రగ్స్ దందాలో వున్న నైజీరియన్లతో దోస్తీ చేస్తూ మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌లో వారికి సహకరిస్తూ దండిగా సంపాదిస్తున్నారని టి.నాబ్ అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై టి.నాబ్ అధికారులు భిన్న కోణాల్లో విచారించసాగారు. దీంతో పాటు మాదకద్రవ్యాలతో పట్టుబడ్డ ఎస్ఐ రాజేంద్ర బృంద లలో వున్న కానిస్టేబుళ్ల వ్యవహారాలపైనా టి.నాబ్ అధికారులు ఆరా తీయసాగారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఎస్ఐ రాజేంద్ర బృందంలో ఒకరిద్దరు జవాన్లకు డ్రగ్స్ స్మగ్లర్లతో సంబంధాలున్నాయని టి.నాబ్ అధికారులు విశ్వసిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారి సెల్‌ఫోన్ కాల్ డేటాను పరిశీలించసాగారు. హైదరాబాద్‌లో డ్రగ్స్ దందాలు ఈనాటిది కాదు. రెండు దశాబ్దాలుగా మాదకద్రవ్యాల క్రయ విక్రయాలు హైదరాబాద్‌లో జరుగుతుండడం తెలిసిందే. అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక మంది విదేశీ, స్వదేశీ నేరగాళ్లు ఇందులో పట్టుబడ్డా మొదటి నుంచి ఈ వ్యాపరంలో రింగ్ లీడర్లుగా, కింగ్ పిన్‌లుగా వుంటున్నది మాత్రం నైజీరియన్లే కావడం గమనార్హం.



సీఎం జగన్‌కు రాఖీ కడుతున్న మంత్రి విడదల రజని

# మహిళా రక్షణే ప్రభుత్వ ధ్యేయం

సహా పలు కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.దిశ యాప్ ప్రతి మహిళా ఫోన్‌లో వేసుకునే రీతిలో చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో నిలదొక్కుకునేందుకు మనం చేపడుతున్న కార్యక్రమాలపై అందరికీ అవగాహన ఉండాలన్నారు.తనను తమ ఇంటి బిడ్డగా గుర్తించి ఆదరిస్తున్న ప్రతి అక్కకు చెల్లికి,అమ్మకు..అవ్వలకు తాను రుణపడి వుంటానన్నారు.ఎటువంటి సమయంలో జగనన్న తమకు తోడుగా ఉంటారనే విశ్వసనీయత వారందరిలో ఉందన్నారు.ఇందుకు అనుగుణంగానే తాను స్పందిస్తానన్నారు.సీఎం జగన్‌కు రాఖీ సందర్భంగా ఆయనకు వివిధ ప్రాంతాల్లో సీఎం జగన్‌కు మహిళా మంత్రులు,ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు రాఖీలు కట్టారు.విజయవాడ సీఎం జగన్ జగ్గంపేట వెళ్ళిన్న తరుణంలో ఆయనకు వైద్య,ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ,విజయవాడ మేయర్ భాగ్య లక్ష్మి, జగ్గంపేట వద్ద హోంమంత్రి తానేటి వనితలు రాఖీలు కట్టారు, పలువురు మహిళా నేతలు., ఐఏఎస్ అధికారిణిలు,స్థానిక సంస్థ ప్రతినిధులు సీఎం జగన్‌కు రాఖీలు కట్టారు.మంత్రి ఆర్కే రోజా,మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద మ్మలు సీఎం జగన్ రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రంలో 5 లక్షల పేదల ఇళ్లు రెడీ

విజయసాయిరెడ్డి తెలిపారు. ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామనిచెప్పిన చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో కేవలం 34వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, జీతాలకోసం నెలకు రూ.1100 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్టు తెలిపారు.

**గ్యాస్ ధర తగ్గింపును స్వాగతిస్తున్న వైఎస్సార్సీపి**

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.200 తగ్గిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయం మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున ఊరట కల్గిస్తుందని పేదల సంక్షేమం కోరుతూ తీసుకున్న నిర్ణయాన్ని వైఎస్సార్సీ స్వాగతిస్తోందని అన్నారు. సిలిండర్ ధర తగ్గడం ద్వారా మిగిలిన ఆ ధనం వేరే అవసరాలకు వినియోగపడుతుందన్నారు.

**ఆందోళన కలిగించే స్థాయిలో సైబర్‌నేరాలు:**

దేశంలో సైబర్‌నేరాలు ఆందోళన కలిగించే స్థాయిలో పెరుగుతున్నాయని ప్రజలు పెద్దఎత్తున సైబర్ మోసాలకు గురవుతున్నారని అన్నారు. మోసాలకు గురై కష్టపడి సంపాదించుకున్న సొమ్ము పోగొట్టుకుంటున్నారని అన్నారు. కేంద్రప్రభుత్వం రాష్ట్ర ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీలతో కలిసి సైబర్ నేరగాళ్లను పట్టుకుని జైల్లో పెట్టాలని అన్నారు. అన్ని సెక్యూరిటీ ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీలూ కలిసి పనిచేయడం ద్వారా మాత్రమే సైబర్‌నేరాలను అరికట్టవచ్చన్నారు.

దేశ రాజధాని ఢిల్లీలో సైబర్‌నేరాలు షాక్‌కు గురిచేస్తున్నాయని గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది సైబర్ నేరాలు 200 శాతంపైబడి పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. 2022 జనవరి 1 నుంచి జూన్ 30 వరకు ఢిల్లీ పోలీసులు 7,500 సైబర్ నేరాల ఫిర్యాదులు అందుకుంటే అదే ఆరు నెలల కాలానికి ఈ సంవత్సరం ఏకంగా 24,000 ఫిర్యాదుల అందుకున్నారని చెప్పారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 986213
2nd Prize Rs.7000/- 16115
3rd Prize Rs.3500/-
04875 21819 29290 30513 34621
38988 42898 56895 84195 89628
4th Prize Rs.200/-
0188 1577 2373 2625 2810 6746 7625
9035 9357 9772
5th Prize Rs.100/-
0667 1384 1473 1476 2697 4364 6667
7432 8929 9684
6th Prize Rs.50/-
0008 1415 2739 4201 6064 7495 9232
0048 1538 2975 4347 6346 7674 9266
0084 1543 2979 4536 6399 7710 9397
0425 1609 3056 4613 6400 7834 9422
0447 1672 3059 4657 6439 8245 9701
0596 1828 3193 4746 6469 8280 9783
0630 1845 3249 4992 6512 8336 9846
0739 1965 3338 5026 6639 8354 9849
0745 2014 3371 5074 6861 8576 9967
0797 2111 3381 5220 6896 8690 9969
0933 2217 3490 5254 7070 8693
0943 2218 3533 5548 7189 8808
1046 2243 3537 5588 7295 8924
1047 2476 3687 5983 7309 9191
1157 2538 3888 6012 7316 9229

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 629600
2nd Prize Rs.7000/- 87255
3rd Prize Rs.3500/-
04708 07600 10749 18675 31737
41262 60958 85014 87709 95329
4th Prize Rs.200/-
0372 0645 1707 2889 3368 4043 5845
6676 6981 9943
5th Prize Rs.100/-
1179 2451 3633 4548 7095 8018 8410
8435 8765 9394
6th Prize Rs.50/-
0094 1275 2960 5255 6595 7886 9362
0105 1323 3178 5579 6677 7969 9404
0187 1443 3443 5594 6714 8081 9424
0219 1450 3786 5628 6827 8199 9432
0281 1552 3899 5773 6939 8438 9684
0406 1814 3930 5994 6987 8459 9746
0416 1972 3965 6230 7031 8462 9795
0434 2019 4214 6249 7042 8480 9847
0484 2042 4312 6257 7370 8645 9901
0704 2113 4350 6276 7380 8934 9987
0793 2203 4443 6277 7400 8965
0805 2214 4482 6283 7419 9025
0944 2377 4741 6308 7683 9159
1039 2402 4821 6401 7752 9186
1144 2542 5167 6503 7883 9280

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 795150
2nd Prize Rs.7000/- 93851
3rd Prize Rs.3500/-
00180 04625 10354 30778 32358
57653 60449 82215 87931 92728
4th Prize Rs.200/-
2623 2825 4753 4878 4968 5297 6028
7171 7985 8205
5th Prize Rs.100/-
1469 1905 2188 2520 2909 3252 6040
6684 7884 9014
6th Prize Rs.50/-
0198 1838 4005 4850 6689 8408 9436
0348 1898 4044 4940 6833 8411 9454
0602 2236 4047 4986 6850 8435 9486
0616 2402 4258 4990 6862 8546 9641
0805 2453 4260 5071 6878 8553 9658
0941 2546 4326 5074 6881 8661 9786
0959 2575 4328 5230 6995 8685 9792
0978 2602 4413 5320 7039 8785 9809
1266 2697 4429 5612 7071 8846 9821
1268 2841 4497 5667 7137 8849 9874
1279 3186 4586 5713 7192 8926
1444 3366 4605 5819 7254 8974
1522 3417 4656 5821 7385 9030
1573 3925 4732 5970 7907 9259
1616 3991 4778 6230 8047 9412

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 779409
2nd Prize Rs.7000/- 48304
3rd Prize Rs.3500/-
07014 42612 43161 46598 49557
61528 64299 66679 77444 95285
4th Prize Rs.200/-
0793 1604 2203 2956 3157 5452 5610
6520 6979 7094
5th Prize Rs.100/-
3155 4031 4630 5112 5133 8347 8568
8640 8668 9270
6th Prize Rs.50/-
0067 1555 3009 4003 4976 6895 8755
0181 1740 3058 4105 5175 7079 8935
0193 1760 3063 4118 5295 7183 9033
0267 1903 3093 4277 5325 7201 9435
0328 2004 3313 4284 5327 7397 9611
0350 2337 3518 4302 5357 7589 9650
0362 2628 3554 4316 5805 7846 9701
0655 2675 3584 4321 6035 7886 9799
0862 2693 3685 4379 6083 8127 9852
1068 2718 3767 4708 6111 8199 9907
1098 2768 3828 4766 6127 8253
1110 2785 3855 4788 6482 8273
1313 2869 3919 4849 6493 8551
1394 2889 3920 4866 6571 8694
1512 3002 3943 4923 6699 8697

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 376817
2nd Prize Rs.7000/- 55625
3rd Prize Rs.3500/-
10122 35857 51583 57318 62495
64202 68976 71897 75834 90593
4th Prize Rs.200/-
2318 4611 5064 5171 6032 6573 8543
9511 9573 9596
5th Prize Rs.100/-
0630 0974 4880 4911 5751 6307 6687
7236 8923 9288
6th Prize Rs.50/-
0022 1672 2823 4294 5923 7204 9101
0087 1774 2875 4361 5943 7544 9325
0244 1877 3138 4484 5999 7790 9327
0339 1905 3278 4644 6037 7868 9378
0380 2028 3395 4764 6192 8243 9492
0407 2139 3461 4788 6251 8257 9612
0694 2292 3560 5038 6609 8264 9639
0778 2327 3734 5045 6717 8507 9689
0819 2330 3907 5397 6735 8524 9798
0838 2374 4046 5404 6835 8555 9902
1139 2512 4096 5532 6847 8645
1348 2563 4127 5628 6925 8754
1423 2595 4172 5721 6958 8867
1434 2616 4198 5757 6971 8896
1652 2680 4230 5812 7022 9067

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 417581
2nd Prize Rs.7000/- 84202
3rd Prize Rs.3500/-
02850 03963 14058 16409 36074
53956 60097 70246 73918 92088
4th Prize Rs.200/-
1274 1837 2423 4256 4422 6736 6854
7280 8451 9115
5th Prize Rs.100/-
1111 3642 4246 4787 4996 6531 7842
8581 9412 9857
6th Prize Rs.50/-
0049 2109 3695 4939 5961 7290 8974
0300 2365 3714 5024 5976 7433 9013
0301 2486 3874 5234 5986 7791 9105
0677 2508 4032 5236 5987 7838 9198
0835 2638 4035 5376 6119 8066 9233
0976 2776 4102 5439 6235 8169 9310
1153 2788 4127 5548 6290 8230 9465
1171 2966 4309 5611 6307 8259 9515
1208 2997 4424 5711 6441 8284 9833
1583 3143 4474 5738 6588 8301 9942
1753 3333 4622 5769 6655 8316
1848 3343 4823 5789 7067 8613
1976 3517 4851 5854 7119 8666
2010 3589 4880 5922 7130 8735
2071 3672 4900 5924 7230 8902

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 311431
2nd Prize Rs.7000/- 14282
3rd Prize Rs.3500/-
01689 15265 21995 48195 52388
59179 77401 80492 87331 97924
4th Prize Rs.200/-
2269 3080 3349 4848 6343 7131 7884
8317 8449 9986
5th Prize Rs.100/-
0500 1278 2332 4395 4765 5301 7296
8254 9642 9885
6th Prize Rs.50/-
0111 1328 2358 3824 5447 6982 8908
0123 1457 2461 3930 5508 7104 9028
0163 1495 2562 4147 5534 7196 9074
0243 1597 2629 4334 5544 7202 9277
0650 1643 2945 4339 5573 7313 9725
0717 1736 3022 4469 5628 7419 9755
0720 1804 3099 4522 5651 7540 9827
0791 1806 3139 4712 5743 7769 9859
0805 1840 3176 4916 5779 7864 9877
0860 1945 3318 4959 5857 8019 9956
0886 2091 3491 4969 6050 8035
1023 2135 3562 5057 6252 8106
1064 2169 3610 5113 6309 8558
1161 2181 3705 5312 6515 8560
1305 2200 3781 5423 6866 8862

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 396212
2nd Prize Rs.7000/- 23765
3rd Prize Rs.3500/-
26786 30907 57172 68643 77733
79637 82470 84391 85082 95358
4th Prize Rs.200/-
1338 2846 3290 3700 4926 6079 6785
7095 7109 9303
5th Prize Rs.100/-
0208 0699 2156 2287 2512 4801 5821
8512 8611 9759
6th Prize Rs.50/-
0006 2031 3548 5049 6272 7304 8795
0255 2051 3655 5076 6350 7355 8833
0294 2052 3689 5131 6361 7518 8953
0337 2165 3692 5143 6381 7555 9115
0445 2222 3890 5267 6481 7614 9240
0681 2425 4027 5341 6646 7840 9357
0705 2477 4109 5404 6724 7851 9601
0820 2491 4240 5716 6749 7901 9696
1032 2554 4326 5723 6792 7961 9858
1360 2711 4382 5872 6870 8306 9949
1450 2742 4462 5943 7057 8402
1472 2896 4557 6126 7177 8407
1574 3087 4586 6145 7210 8539
1651 3110 4708 6203 7231 8659
1767 3157 5038 6265 7248 8758

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 724106
2nd Prize Rs.7000/- 35713
3rd Prize Rs.3500/-
06464 14191 20115 20214 37790
44399 49348 58451 60988 62878
4th Prize Rs.200/-
0764 0865 1256 1804 1831 3242 5421
6368 7890 9133
5th Prize Rs.100/-
0595 1002 1771 2313 3230 3795 4334
6980 7779 9010
6th Prize Rs.50/-
0193 2105 3182 4658 6089 6935 9008
0252 2191 3475 4734 6227 7066 9236
0416 2260 3522 4824 6236 7175 9281
0419 2284 3533 4826 6283 7363 9290
0523 2381 3564 4893 6289 7496 9316
0540 2451 3673 4900 6466 7562 9389
0566 2493 3880 5116 6486 7684 9536
0584 2511 3979 5159 6566 7846 9581
0872 2626 4095 5272 6592 7923 9917
1109 2787 4157 5415 6673 8139 9996
1192 2857 4195 5534 6709 8219
1245 2863 4208 5619 6765 8377
1444 2930 4325 5652 6824 8625
2008 3053 4375 5685 6834 8793
2087 3105 4411 5710 6858 8849

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 738438
2nd Prize Rs.7000/- 67509
3rd Prize Rs.3500/-
04431 18252 28978 32554 41145
49174 88799 90252 90644 95100
4th Prize Rs.200/-
2260 3316 3363 4342 6364 6744 7697
7922 8728 8912
5th Prize Rs.100/-
0845 4116 5027 5987 6058 7382 7443
7863 7930 9367
6th Prize Rs.50/-
0029 1368 3030 4326 6401 7528 9190
0045 1397 3082 4425 6404 7568 9391
0343 1469 3119 4514 6435 7856 9431
0530 1521 3359 4520 6556 7881 9446
0544 1576 3435 4757 6688 7889 9503
0604 1598 3469 4862 6725 7993 9622
0621 1627 3475 5008 6909 8290 9749
0702 1630 3516 5251 6969 8388 9859
0729 1708 3688 5253 7069 8401 9923
0857 2416 3778 5390 7074 8547 9955
0981 2443 3800 5863 7087 8590
1035 2511 3899 5934 7281 8630
1269 2595 4134 5941 7293 9007
1315 2820 4139 5967 7363 9033
1323 2859 4213 6282 7373 9053

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:30/08/23

SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 475101
2nd Prize Rs.7000/- 86222
3rd Prize Rs.3500/-
18927 29114 31248 42517 53701
64318 64407 75641 86817 97313
4th Prize Rs.200/-
0690 1323 2386 2737 3181 3364 4621
5976 7073 8648
5th Prize Rs.100/-
0164 3267 3283 3527 6173 6644 7054
9688 9818 9892
6th Prize Rs.50/-
0051 1761 3386 5574 6754 7752 8948
0150 1898 3400 5876 6825 7753 9223
0356 1952 3617 5956 6837 7809 9370
0748 2000 4021 6134 6916 7842 9482
0759 2191 4309 6187 6922 8173 9624
0784 2342 4374 6243 7065 8384 9631
0830 2384 4711 6296 7080 8412 9634
1213 2696 4740 6324 7099 8441 9788
1215 2820 4955 6390 7213 8464 9799
1221 2950 5085 6400 7232 8507 9983
1246 3091 5208 6420 7409 8535
1428 3202 5219 6493 7432 8685
1454 3231 5238 6603 7457 8789
1472 3278 5284 6616 7563 8922
1504 3291 5326 6725 7640 8944

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 241765
2nd Prize Rs.7000/- 52991
3rd Prize Rs.3500/-
17615 28498 39104 39417 52352
74307 85331 85905 96180 96430
4th Prize Rs.200/-
0193 2721 3524 4249 5276 5556 7839
8217 9552 9787
5th Prize Rs.100/-
1298 2255 2466 2983 4549 6708 8423
8843 9532 9706
6th Prize Rs.50/-
0128 2010 3582 4764 6104 7359 9071
0178 2056 3594 4773 6170 7476 9368
0225 2194 3693 4826 6240 7556 9456
0284 2397 3698 4911 6338 7561 9492
0300 2622 3800 5001 6483 7604 9629
0328 2632 3835 5059 6500 7633 9645
0391 2747 3863 5270 6588 7804 9858
0573 2868 3893 5289 6658 7974 9954
0612 3122 3946 5335 6767 8464 9976
0854 3135 4297 5373 6866 8479 9981
0989 3190 4317 5452 6879 8728
1026 3264 4335 5466 7182 8837
1432 3308 4441 5487 7198 8889
1779 3372 4618 5764 7251 8992
1815 3580 4752 6025 7302 9031

# ముందుచూపుతోనే 'మహాశక్తి'

దృష్టితో ఇచ్చిన కార్యక్రమం అని అన్నారు. భవిష్యత్ అవసరాలను గుర్తించి కార్యక్రమాలు తెచ్చేపార్టీ అన్నారు. 1986లోనే ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కలిస్తూ చట్టం చేశారని గుర్తుచేశారు.. మహిళల కోసం ప్రత్యేకంగా పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అని అన్నారు. ఆడపిల్ల పుడితే బాలికా సంరక్షణ పథకం కింద నాడు పుట్టగానే రూ.5వేలు డిపాజిట్ చేశామన్నారు. దీంతో ఆడపిల్లలకు ఎంతో మేలు జరిగిందన్నారు. రాజకీయాల్లో మహిళల పాత్ర ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ల కోసం టిడిపి పోరాడుతోందని తెలిపారు. మహిళ మగవారితో సమానంగా పోటీ పడే పరిస్థితి రావాలన్నారు. ఆడబిడ్డలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో 33శాతం రిజర్వేషన్లు పెట్టామని, దీంతో మహిళలు ఎంతో లబ్దిపొందారన్నారు. వరకట్నం అనే సమస్య పోయిందన్నారు. ఒకప్రభుత్వ పాలసీ ద్వారా ఆడబిడ్డల జీవితాలు మార్చామని, అదే టిడిపి ముందుచూపు అని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళా కండక్టర్ల విధానం తీసుకొచ్చింది టిడిపి ప్రభుత్వమే అని అన్నారు. మహిళల ఆర్థికస్వాతంత్ర్యం కోసం డ్వాక్రా సంఘాలు పెట్టామన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నపుడే బడికి వెళ్లే ఆడపిల్లలకు సైకిళ్లు ఇచ్చామన్నారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్లు కట్టించిన పార్టీ టిడిపి అన్నారు.. దీపం పథకంద్వారా గ్యాస్ కనెక్షన్లు, మహిళల కోసం 10 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించామని తెలిపారు. సామూహిక సీమంతాలు పెట్టిన పార్టీ టిడిపి అని, ఒక అన్నగా నాడు సీమంతాలు పెట్టామన్నారు. అదేవిధంగా 'పెళ్లికానుక'ను ఆడబిడ్డకు అందించామన్నారు. తల్లికివందనం పేరిట పిల్లలతో తల్లికాళ్లు కడిగించామని మన సంస్కృతి సంప్రదాయాల కోసం ఇవన్నీ చేశామని చంద్రబాబు తెలిపారు. మహిళలు అందరూ పైకి రావాలని తాము వీటిని నిర్వహించామన్నారు. ఇపుడు మహాశక్తి పథకంలో 'తల్లికి వందనం' కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15వేలు ఇస్తామన్నారు.. పిల్లల భవిష్యత్, జానాభా నిర్వహణకోసం ఈపథకానికి రూపకల్పన చేసినట్టు తెలిపారు. భూమి, డబ్బు కాదు.. మనిషి అనేవాళ్లు ఆస్తిగా ఉండాలన్నారు. అదే నా ఆలోచన అన్నారు. ఆడబిడ్డ నిధి కింద ఒక్కో మహిళకు రూ.1500 నెలకు ఇస్తామన్నారు. పి4 విధానంలో పేదల జీవితాలు మార్చవచ్చన్నారు.. నాడు పి3 విధానంతోఅనేక మార్పులు వచ్చాయన్నారు.ఇపుడు ఆ స్ఫూర్తితోనే పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్ విధానం ప్రకటించామన్నారు. దీంతోపేదల జీవితాల్లో పెనుమార్పులు తీసుకురావచ్చన్నారు. మహిళలకు ఉచితంగా ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ప్రకటించామని, అవసరం అయితే ఇంకోటి అదనంగా ఉచితంగా ఇద్దామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ నిచ్చినట్టు తెలిపారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవం ఇస్తే తాను ఆత్మస్థైర్యం ఇచ్చానన్నారు. దీంతోనే మహిళలు అద్భుతాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. గట్టిసంకల్పంతో అనుకుంటే ఏదైనా పనిఅవుతుందని, తెలుగుదేశం గెలవాలి అని గట్టి సంకల్పం చేయండని కోరారు. మహిళల జీవితాలు మార్చే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. తెలుగు ఆడబిడ్డలను శక్తివంతమైన మహిళలుగా మార్చటమే నా లక్ష్యమని మీ ఆశీర్వాదం ఇవ్వండని కోరుతూ రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

# సూపర్ మూన్

కాలంపాటు చంద్రుడు బ్లూమూన్‌గా వుండడాన్ని శాస్త్రవేత్తలు సూపర్ మూన్‌గా పిలుస్తుంటారు. నిండు పున్నమి రోజున 25 శాతం సూపర్ మూన్‌లు వుంటాయి. కానీ ఇందులో మూడు శాతం నిండు పున్నమిలే బ్లూ మూన్స్‌గా వుంటాయి. ఇందులో ఒకటి లేదా రెండు శాతమే బ్లూ మూన్‌తో పాటు సూపర్ మూన్‌లు వుంటాయి. బుధవారం నాటి బ్లూ మూన్ కం సూపర్ మూన్ ఇలాంటిదేనని శాస్త్రవేత్తలు అంటున్నారు. బుధవారం నాడు ఆవిష్కృతమైన బ్లూ మూన్ కం సూపర్ మూన్ 14 ఏళ్ల తరువాత అంటే 2037 జనవరి, మార్చి నెలల్లో పౌర్ణమి వేళ మళ్లీ సంభవించనున్నాయి. కాగా బ్లూమూన్ రోజున చంద్రుడు ఎక్కువ ప్రకాశవంతంగా కనిపించినా కొంతమేర నీలంరంగు మినహా మిగతా విషయంలో పెద్దగా తేడా వుండదని శాస్త్రవేత్తలు అంటున్నారు. సగటున రెండున్నర సంవత్సరాలకు ఒకసారి ఆకాశంలో బ్లూ మూన్ ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బ్లూ మూన్ రోజున సాధారం కంటే చంద్రుడు 14 శాతం పెద్దదిగా 30 శాతం ఎక్కువ ప్రకాశవంతంగా కనిపిస్తాడని ఇదంతా ఖగోళంలోఏర్పడే మామూలు పరిణామాలేనని వారంటున్నారు.

# ల్యాండర్ ఫోటో తీసిన రోవర్

ప్రమాదాన్ని తప్పించాయి. అంతేకాకుండా అత్యంత విలువైన ఖనిజాలు ఉన్నట్లు గుర్తించి విక్రమ్ ల్యాండర్ ద్వారా శాస్త్రవేత్తలకు సమాచారం పంపించి శభాష్ అనిపించుకుంది. చంద్రయాన్-3 ఆగస్టు 23న జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టింది. ఆ ప్రాంతంలో కాలుమోపిన తొలి ఉపగ్రహం ఇదే. జూలై 14న శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన ఈ చంద్రయాన్ 41 రోజుల సుదీర్ఘ ప్రయాణం చేసి చందమామ దక్షిణ ధ్రువాన్ని చేరుకుంది. అనంతరం నాలుగు గంటల వ్యవధిలో ఆరు చక్రాలతో ఉన్న ప్రజ్ఞాన్ రోవర్ ల్యాండర్ నుంచి బయటకు వచ్చి నెమ్మదిగా జాబిల్లి ఉపరితలానికి చేరుకుంది. అటుఇటూ తిరుగుతూ చంద్రుడిపై పరిశోధనలు ప్రారంభించింది. అక్కడి మట్టి స్వభావం, వాతావరణం, ఖనిజాలు వంటి విలువైన సమాచారాన్ని వెంటవెంటనే శాస్త్రవేత్తలకు అందించింది. ఇదిలావుంటే విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి అప్పుడే వారంరోజులు పూర్తయింది. ఇందుకుగాను మరో వారంరోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. ఈ మిగిలిన రోజుల్లో విక్రమ్, ప్రజ్ఞాన్‌లు కలిసి మరింత పరిశోధనలు చేస్తారన్నది ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తిగా మారింది. వారంరోజుల తర్వాత జాబిల్లి దక్షిణ ధ్రువంపై సూర్య కిరణాలు ప్రసరించే అవకాశం లేదు. అప్పటికి ఇక మూన్‌డే అంటే మన కాలాన్ని బట్టి 14 రోజులు ముగిసిపోతుంది.

## వారం - వర్జ్యం

**31-8-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ
పూర్ణిమ ఉ.07-38
త.పాడ్యమి తె.05-12; శతభిషం రా.07-58
వర్జ్యం తె.01-56 ల 03-25
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాక్చాతుర్యంతో పనులు చక్కబెట్టుకుంటారు. వివాదాలు సమసిపోతాయి.

**వృషభం:** పనులు పూర్తి చేస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** స్వల్ప ధన లాభం. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**సింహం:** గృహ సౌఖ్యం. వాహన యోగం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. స్వల్ప ధన లాభం పొందుతారు.

**వృశ్చికం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**ధనుస్సు:** దేశాంతర ప్రయాణ సూచనలు ఉన్నాయి. ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** గృహ లాభం. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**కుంభం:** స్త్రీల వల్ల ఖర్చులధికం. శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది.

**మీనం:** ప్రతికూలతలుంటాయి. ఆరోగ్య సమస్యలు ఉంటాయి. ధన లాభం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



బుధవారం ప్రమాణం చేసిన టిటిడి బోర్డు కొత్త సభ్యులు

## టిటిడి బోర్డు సభ్యులు ఆరుగురు ప్రమాణం

**తిరుమల,ఆగస్టు30ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం లక్షలమంది భక్తులు దేవదేవుని దర్శనానికి తిరుమలకు వస్తున్నారని, వారందరికీ మెరుగైన సేవలందించే భాగ్యం కలగడం తమ పూర్వజన్మ సుకృతమని పలువురు ధర్మకర్తలమండలి సభ్యులు తెలిపారు. నూతనంగా ఏర్పాటైన 53వ టిటిడి ధర్మకర్తలమండలి సభ్యుల్లో బుధవారం ఉదయం శిద్దా వీరవెంకటసుదీర్‌కుమార్, వై.సీతారామిరెడ్డి, బాలసుబ్రమణియన్ పళనిస్వామి, సిద్దవటం యానాదయ్య, ఆర్.వెంకటసుబ్బారెడ్డి, కరికాల వలవన్ ఎక్స్ అఫిషీయో సభ్యుడిగా దేవుని చెంత సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం వారిచేత ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శనాంతరం బోర్డు సభ్యులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం డిప్యూటీ ఇఒలు పి.హరీంధ్రనాథ్, లోకనాథం, గోవిందరాజన్ శ్రీవారి తీర్థప్రసాదాలు,చిత్రపటాన్ని అందించారు.

## భగవంతుని సేవకునిగా భక్తులకు సేవ చేస్తా

### టిటిడి బోర్డు కొత్త సభ్యుడు శిద్దా సుధీర్ కుమార్



బుధవారం టిటిడి బోర్డు కొత్త సభ్యుడిగా ప్రమాణం చేసిన శిద్దా సుధీర్ కుమార్. చిత్రంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, కుటుంబ సభ్యులు

**తిరుమల,ఆగస్టు30ప్రభాతవార్తప్రతినిధి:** లక్షలాదిమంది భక్తులు గోవిందా అని విశ్వాసంతో కొలిచే ఏడుకొండల వేంకటేశ్వరస్వామి చెంత సేవకుడిగా సేవచేసే భాగ్యం కలగడం అదృష్టమని, దేవుడిచ్చిన అవకాశాన్ని భక్తులకు సేవచేస్తూ సద్వినియోగంచేసుకుంటానని టిటిడి ధర్మకర్తల మండలి సభ్యుడు శిద్దా వీరవెంకటసుదీర్‌కుమార్ తెలిపారు. టిటిడి53వ ధర్మకర్తలమండలి సభ్యుల్లో బుధవారం ఉదయం శిద్దా వీరవెంకట సుధీర్ కుమార్ దేవుని చెంత ప్రమాణస్వీకారం చేశారు. కుటుంబ సభ్యులతో కలసి వచ్చిన ఆయన బుధవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం ఈయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారి తీర్థప్రసాదాలు,చిత్రపటం అందుకున్నారు.

## ఎస్ఐ ఉద్యోగాలకు అక్టోబర్ 14, 15న తుది పరీక్షలు

### ప్రకటించిన ఎపిఎస్ఎల్‌పి ఆర్బీ

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఎస్ఐ ఉద్యోగాల తుది రాత పరీక్షల తేదీలను ఎపిఎస్ఎల్‌పిఆర్బీ ఖరారు చేసింది.ప్రస్తుతం ఎస్ఐ ఉద్యోగాల భర్తీకి సంబంధించి పీఎంటీ/పీఈటీ పరీక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో అక్టోబరు 14,15 తేదిల్లో తుది పరీక్షలు నిర్వహించాలని ఎపి పోలీసు నియామక మండలి (ఎపిఎస్ఎల్‌పిఆర్బీ) నిర్ణయం తీసుకుంది.ఇందుకు సంబంధించి ఎపిఎస్ఎల్‌పిఆర్బీ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ పరీక్షలు విజయవాడ, ఏలూరు, గుంటూరు, కర్నూలులో నిర్వహించనున్నటు ఏపీఎస్ఎల్‌పీఆర్బీ ఛైర్మన్ అతుల్ సింగ్ వెల్లడించారు.పీఎంటీ/పీఈటీ ఫలితాలు వెల్లడించిన తరువాటత తుది రాత పరీక్ష హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.ఎస్ఐ తుది రాత పరీక్షల్లో మొత్తం నాలుగు పేపర్లు ఉంటాయి. రెండు పేపర్లు,డిస్క్రిప్టిట్ విధానంలోను, మరో రెండు పేపర్లు అబ్జెక్టివ్ రూపంలో ఉంటాయి, అక్టోబరు14న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటవరకు పేపర్ -1,, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు,ఈ రెండు పేపర్లు డిస్క్రిప్టివ్ విధానంలో ఉంటాయి.అక్టోబరు 15న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరక పేపర్-3, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్-4 పరీక్షలు నిర్వహిస్తారు.,ఈ రెండు పేపర్లు అబె జ్టివ్ విధానంలో ఉంటాయి.

రాష్ట్రంలో మొత్తం 411 ఉద్యోగాలకు గాను ఫిబ్రవరి 19న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. అందులో 57,923 మంది అర్హత సాధించారు. వీరిలో 56,130 మంది అభ్యర్దులు స్టేజ్-2 ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించారు.ఆగస్టు 25 నుంచి విశాఖ, ఏలూరు,గుంటూరు, కర్నూలు నాలుగు కేంద్రాల్లో దేహదారుద్య(పీఎంటీ/పీఈటీ) పరీక్షలు జరుగుతున్నాయి.

## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికై అవిశ్రాంత కృషి

### ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వక్తలు..

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 30 ప్రభాతవార్త :** .రైల్వే పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై అహర్నిశలు కృషి చేస్తామని ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ డివిజనల్ కార్యదర్శి ఎస్.మస్తాన్ వలి ప్రకటించారు. స్థానిక రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఫెడరేషన్ డివిజనల్ కమిటి ప్రారంభోత్సవ కార్యక్రమం ఆనందోత్సాహాలతో ఉత్సాహ భరిత వాతావరణంలో ఆడంబరంగా జరిగిన కార్యక్రమంలో సమాఖ్య జోనల్ అధ్యక్షులు శంకర్‌రావు గుంతకల్లు డివిజనల్ కార్యా లయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎంఎస్ డాక్టర్ ప్రభావతి గజలక్ష్మి, సీనియర్ డిపిఓ జయ శంకర్ చౌహాన్, సీనియ్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్ బాబు, మజ్దూర్ యూనియన్ డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన రాజు, విజయకుమార్, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కళాధర్ పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ డివిజనల్ కార్యదర్శి మస్తాన్‌వలీ తదితరులు మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా పెన్షనర్లు ఎదుర్కొం టున్న సమస్యలను రైల్వే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పెన్షన్లసమస్య లను వాటిపరిష్కా రానికి శాయాశక్తులాకృషి చేస్తామన్నారు.

**సమాఖ్య గుంతకల్లు డివిజనల్ కార్యవర్గం :** ఈ సందర్భంగా ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ గుంతకల్లు డివిజ నల్ కమిటీని జోనల్ అధ్యక్షులు శంకర్ రావు ప్రకటించారు. డివిజ నల్ అధ్యక్షు డిగా ఎ.పరమే శ్వర్‌రెడ్డి, డివిజనల్ కార్య దర్శిగా యస్. మస్తాన్ వలి, కోశాధికారిగా వి.సాయి కిశోర్‌లు ఎంపిక కాగా ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్‌లు, ఆరుగురు ఉపా ధ్యాయులు, తొమ్మిది మంది ఎడిఎస్‌లు, ఐదుగురు జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుల తోపాటు కార్యాలయం ఇన్‌చార్జ్‌గా పరదేశి విజయ్‌కు మార్‌లను నియమించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
నిట్ నం.6/TO/e-Pro/23-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 28.08.2023
పనిపేరు: NTR జిల్లాలో నూజివీడు-గంపలగూడెం రోడ్ యొక్క కి.మీ. 42/10లో కట్లేరు వాగుపైనున్న కాజ్‌వేకు తాత్కాలిక మరమ్మతులు. అంచనా మొత్తం : రూ.25.00 లక్షలు. టెండరుదారులు టెండర్ షెడ్యూల్స్ 'ఇ' మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in నుండి ఉచితముగా చూడడం/డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 04.09.2023 ఉ.10.00గం. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 08.09.2023 మ.3.00గం. బిడ్ దాఖలు ముగింపు తేది: 08.09.2023 సా.4.00గం. తదుపరి వివరాలు www.apeprocurement.gov.in నుండి పొందవచ్చును.
సం/-.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, R&B మైలవరం.
DIPR.No. 10744/CL/Advt/1/1/2022-23 తేది: 30.08.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం
నెం. 54-55/DB/ATO/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 28.08.2023
NTR జిల్లాలో వివిధ గ్రాంట్ల క్రింద, 1 భవనం పని మరియు 1 రోడ్ పనికి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా విలువ : రూ.56.00 లక్షలు 2 పనుల కొరకు. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 31.08.2023 ఉదయం. బిడ్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది: 14.09.2023 మ.3.00గం. వరకు. బిడ్ దాఖలు ముగింపు తేది: 14.09.2023 సా.5.00గం. వరకు. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 15.09.2023 ఉ.11.00గం. ప్రైస్ బిడ్ తెరచు తేది: 15.09.2023 ఉ.11.30గం. తదుపరి వివరాలను www.tender.apeprocurement.gov.in దర్శించండి. ఫోన్ నం. 9346424446.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PRI డివిజన్, విజయవాడ.
DIPR.No. 10750/CL/Advt/1/1/2022-23 తేది: 30.08.2023

# సామాజిక సంక్షోభం విముక్తి పాలసీలు రావాలి

## రామన్ మెగసెసే అవార్డు గ్రహీత డా॥పి.సాయినాథ్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు30, ప్రభాతవార్త:** భారతదేశంలో ఎన్నో సంక్షోభాలను చూశామని ప్రస్తుతం ఉన్న సామాజిక సంక్షోభం నుంచి విముక్తి పాలసీలు రావాలని రామన్ మెగసెసే అవార్డు గ్రహీత డాక్టర్ పాలగుమ్మి సాయినాథ్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుధవారం ఆయన రచించిన ఆఖరి యోధులు (స్వాతంత్ర్య పోరాట పదాతి సైనికులు) అనే పుస్తకాన్ని యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఫ్యాకల్టీతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో సాయినాథ్ మాట్లాడారు. 75ఏళ్ళ స్వతంత్ర్య భారత్ నేడు ఆజాదీకా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటుందన్నారు. అయితే ఈ అమృత్ మహోత్సవ్‌లో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని దేశ సేవలో ఉన్న వారు, ప్రస్తుతం జీవించి ఉన్న వారికి గుర్తింపు దక్కకపోవడం బాధాకరమన్నారు. వారి గురించి ఒక్క ఫోటోగానీ, వ్యాసంగానీ అమృత్ మహోత్సవ్ వెబ్‌లో లేకపోవడం విచారకరమన్నారు. ఆక్రమంలోనే ఆఖరి యోధులు పేరుతో లివింగ్ ఫ్రీడమ్ ఫైటర్స్ గురించి పుస్తకం రచించినట్లు పేర్కొన్నారు.

ఈ పుస్తకంలో దేశానికి సేవచేసిన రైతులు, కూలీలు, వంటమనుషులు, కార్పెంటర్స్, మహిళల పాత్రలను పొందుపర్చామ న్నారు. రైతుల సమస్యల మీద, వారి సంక్షేమం కోసం అధ్యన కమిటీని వేసి దేశానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రోల్‌మోడల్‌గా నిలుస్తుందన్నారు. సాంకేతిక ప్రగతితో పాటు ప్రజల సమ్మిళిత, సంతులిత అభివృద్ధి మాత్రమే నిజమైన మానవ వికాసానికి ప్రతీక అన్నారు.

ప్రపంచ దేశాల చారిత్రక సత్యాలను భావితరాలకు తెలియచేయాల్సి ఆవశ్యకత ఉందన్నారు. సైద్దాంతిక ఆరోపణలు, నూతన ప్రతిపాదనలు లేకుండా ఉన్నది ఉన్నట్లుగా భావితరాలకు చూపాలని సూచించారు. మీడియా రంగం గ్రామీణ సమస్యల పరిష్కారంపై, రైతుల సంక్షేమం కోసం కృషిచేస్తే అనుకున్న లక్ష్యాలు సాధించి సమాజ సంక్షోభం నుంచి విముక్తి కలిగే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఎందుకంటే 2010లో వచ్చిన వ్యవసాయ సంక్షోభం నేడు రూపాంతరం చెందిందని వివరించారు. వ్యవ సాయ రంగంలో వినూత్నసంస్కరణలు తీసుకొచ్చిన స్వామినాథన్ కమిటీ నివేధికలనుఅప్పటి యూపిఏ, నేటి ఎన్‌డిఏలు భూస్థాపితం చేశాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు 90శాతం కార్పోరేట్ కబంద హస్తాల్లో ఉన్నాయని వాపోయారు. దీంతో వ్యవసాయం చేసే రైతులు పెట్టుబడితోనే సగం అప్పులపాలైతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్‌చైర్మన్ ఎంవివైఎస్.నాగిరెడ్డి మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం సంక్షోభంలో లేదని, రైతు మాత్రమే సంక్షోభంలో ఉన్నారన్నారు.

వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గ్రామీణ విశ్వవిద్యాలయం నుంచి గ్లోబల్ యూని వర్సిటీగా రూపాంతరం చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాల సాధనలో వర్సిటీ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇక్కడి విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.సి.నెం.జి2/1131/2023 ఫారము-6(ఎ) తేది 30.08.2023

2013వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసము, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టములో సెక్షన్ 1.1(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2018 లో రూల్-19 సబ్ రూల్-(1) ననుసరించి.

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూలు లో చూపబడిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలం, రామాయపట్నం గ్రామము నందలి **య.2.39 సెంట్లు (హెక్టార్లు 0.967)** భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు,కాకినాడ వారు గుడ్లూరు మండలము రావూరు గ్రామము నందు **రామాయపట్నం నాన్-మేజర్ పోర్టు** స్థాపించుట కొరకు అవులవారిపాలెం, మొండివారిపాలెం మరియు సాలిపేట యస్.టి.కాలని నిర్వాసితులైన కుటుంబముల వారికి స్మశాన వాటికకు భూమి అవసరమై వున్నదని, శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు భావించినందున భూసేకరణ, పునరావాసము, పునఃస్థాపనలో పునరుపాధికల్పన చట్టం-2013 నందలి 11వ విభాగము 1వ ఉపవిభాగములోని నిబంధనలను అనుసరించి ఈ విషయము గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఎరుక నిమిత్తము ఇందుమూలముగా నోటీసు జారీ చేయడమైనది. 2018 భూసేకరణ, పునరావాసము, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2018 లోని 22వచట్టం) ద్వారా సవరించబడిన విధముగా 2013 భూసేకరణ, పునరావాసము, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2013లో 30వ చట్టం) సెక్షన్ 10 (ఎ) ప్రకారము "గుడ్లూరు మండలము రావూరు గ్రామ మజరా అవులవారిపాలెం, మొండివారిపాలెం మరియు సాలిపేట యస్.టి.కాలని నిర్వాసితులైన కుటుంబముల వారికి స్మశాన వాటిక కొరకు భూసేకరణ నిమిత్తము రామాయపట్నం గ్రామములో భూములు అవసరమై వున్న విషయములో "సామాజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వడమైనది.

పై చట్టములోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుంచి శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, మరియు శ్రీ సబ్ కలెక్టర్, కందుకూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకము మరియు కొనుగోలు(క్రయ, విక్రయాలు) ఏవిధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది. పై చట్టములో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి / వ్యక్తులు ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగ శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు మరియు శ్రీ సబ్ కలెక్టర్, కందుకూరు వారి ఎదుట అభ్యంతరములు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు - పట్టా భూములు

జిల్లా: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు — మండలం: ఉలవపాడు — గ్రామము: రామాయపట్నం

| క్రమ సంఖ్య | సర్వే నెం. | పూర్తి విస్తీర్ణం | భూమి రకం | సేకరించిన విస్తీర్ణం(ఎకరాలు) | సంబంధిత ఆసామి/ పట్టాదారు పేరు, చిరునామా మరియు అనుభవదారు | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు, కట్టడములు మరియు ఇతరములు వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 244 | 2.39 | పట్టా మెట్ట | 1.19 | సయ్యద్ హిదాయత్ అలీ తండ్రి అహ్మద్ | 245 | 220 | రావూరు గ్రామం | 229 | [illegible] |
| 2 | | | | 1.20 | సయ్యద్ అబ్దుల్ హుస్సేన్ తండ్రి రహీమ్ | | | | | [illegible] |
| | మొత్తము | | | 2.39 | | | | | | |

సం/- హరినారాయణన్.యం., కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

## వెంకన్నకు మొక్కులు తీర్చుకున్నాం

### దేవుని సేవలో నటుడు బ్రహ్మానందం

**తిరుమల, ఆగస్టు30 ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని ఆశీస్సులతో తన కుమారుడి పెళ్లి బాగా జరిగిందని, స్వామివారికి మొక్కులుతీర్చుకునేందుకు కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చామని సినీనటుడు బ్రహ్మానందం తెలిపారు. బ్రహ్మానందం కుటుంబంతో కలసి బుధవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శనంలో ఆనందనిలయంలోని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన బ్రహ్మానందంను చూడటానికి భక్తులు ఆసక్తికనబరిచారు.





### భక్తులకు సంతృప్తికరంగా


## మూలవిరాట్టు దర్శనం

### అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు: ఛైర్మన్ భూమన

**తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్ 18వ తేదీ నుండి 26వరకు, తిరిగి అక్టోబర్ 15నుండి 23వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తులకు దేవుని వాహనసేవలు, మూలవిరాట్టు దర్శనం కల్పిస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సులేఖలు స్వీకరించబోమన్నారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేయనున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారని భూమన తెలిపారు. ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలకు సంబంధించి బుక్‌లెట్లను బుధవారం మధ్యాహ్నం తిరుమలలో వెంకన్న ఆలయం ముందు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒవీరబ్రహ్మం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 18వతేదీ సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహన సేవ జరుగుతుందని, అదేరోజు సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని ఛైర్మన్ వెల్లడించారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా సెప్టెంబర్ 22న గరుడసేవ, 23న స్వర్ణరథం, 25న రథోత్సవం, 26న చక్రస్నానం ధ్వజావరోహణం నిర్వహిస్తామన్నారు. పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి వాహనసేవలను దర్శించాలని ఆయన కోరారు.

## ఆపరేషన్ 'ఎలుగుబంటి' విఫలమేనా!?

### పట్టుబడుతుందా? దారితప్పిందా?



**తిరుమల,ఆగస్టు 30ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల వాడా గోవిందా... వేంకటరమణా గోవింద అంటూ భక్తితో దేవునిపై విశ్వాసంతో కాలినడకన తిరుమలకు చేరుకునే భక్తులకు రక్షణ కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల కాలినడక మార్గాల్లో చిరుతపులులు, ఎలుగుబంట్లు సంచారంతో భక్తులు బెంబేలెత్తిపోయారు. అంతేగాక ఏకంగా చిరుత నాలుగేళ్ల కౌశిక్ అనే బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరచడం, ఆరేళ్ళ లక్షిత బాలికపై దాడిచేసి దారుణంగా చంపిన ఘటన విదితమే.

ఈ ఘటనలతో అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం వద్ద నుంచి ఏడవమైలు మీదుగా లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వరకు మెట్లమార్గంలో వందమంది వరకు భక్తులను గుంపుగా పూర్తి రక్షణవలయంలో కొండకు పంపుతున్నారు. ఇదే సమయంలో అడవిలో నడకమార్గాల సమీపంలో సంచరిస్తూ భక్తులను భయపెడుతున్న క్రూరమృగాలు చిరుతపులులు, ఎలుగుబంట్లు పట్టివేతకు టిటిడి ,పోలీసు, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా ఆపరేషన్ చిరుత,బంటి చేపట్టారు. 300కుపైగా ట్రాఫ్ సిసికెమెరాలు, 15వరకు బోన్లు ఏర్పాటుచేసి కదలికలు గమనించారు. వరుసగా చిరుతపులులు నాలుగు వరకు బంధీ అయ్యాయి. దీంతో నడకమార్గంలో చిరుతల భయం లేదనే విషయాన్ని అటవీశాఖ వెల్లడించింది. అయితే ఇప్పటికే ఎలుగుబంటి సంచారంపై సమాచారం ఉన్నా దాన్ని పట్టుకునేందుకు అటవీశాఖ ప్రత్యేక బోన్లు ఏర్పాటుచేసింది. కానీ ఎలుగుబంటి బోను వరకు రావడం, తప్పించుకుందని అటవీవర్గాల సమాచారం.

మరీ చిరుతలు బంధించిన అటవీశాఖ ఎలుగుబంటిని పట్టుకోవడంలో విఫలమయ్యారా?లేక ఎలుగుబంటి బోనుకు చిక్కడంలేదా అనేది ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. ఈ బోనుల్లో బ్రెడ్‌ముక్కలు, వాటిపై తేనె,బెల్లం ఆహారంగా ఉంచుతున్నారు. బ్రెడ్.తేనె వాసనకు ఎలుగుబంట్లు ఎక్కడ వున్నా బోనుకు చిక్కుతాయని అటవీవర్గాలు భావిస్తున్నా అవి దొరకడంలేదు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-09-23): అక్కయ్యపాలెం జీఎల్; PI90GOL4951712. అమలాపురం; P5T2GOL4888877, 4888792, 4957987, 4992482, 4994651, 5005248, 5023311, 5034824, 5061349. అనంతపూర్; P567GOL4987640, 4992886. చీరాల; P6R9GOL4936800, 4947769, 4985884, 4985736, 5007619. దాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL4923957, 4953013, 4952924, 4952756, 4960939, 5034495, 5049925, 5050090, 5049373, 5049597, 5058877. ద్వారకానగర్ జీఎల్; PI52GOL4888993, 4887654, 4950244. ఏలూరు; P566GOL4895159, 4976243, 5007225. గుడివాడ; P563GOL4952382, 4959038, 4958869, 4984521, 5023243, 5043012. (14-09-23): గుంటూర్; P443GOL4893767. జంగారెడ్డిగూడెం; PU29GOL4883375, 4894700, 4948112, 4959801, 4965944, 5006450, 5025393, 5031200, 5031444, 5063375. కాకినాడ; P469GOL4959830, 5064171, 5064859, 5064604. కంచర పాలెం జీఎల్; PI54GOL4883819, 4905972, 4984915, 4993816, 5008848, 5009006, 5032933. కొత్తపేట గుంటూర్; P73FGOL5063025. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL4952728, 4952490, 4957806, 4995469, 4995592, 4995918, 5044597, 5044425, 5044475, 5044550, 5044318, 5044138, 5044274, 5061581. మదనపల్లె; P6Q8GOL4911261. (15-09-23): కాసీబుగ్గ; P6X9GOL5013603, 5052097. మధురవాడ జీఎల్; PI93GOL4968967, 4969049, 4969121, 4968833, 4969321, 5013478. మార్కాపూర్; PW03GOL5035395, 5062814, 5062204, 5062429. మర్రిపాలెం జీఎల్; PI94GOL4919241, 4982989. నరసారావుపేట; P6W7GOL4920922, 4921048, 4975853, 4982934. నెల్లూర్; P468GOL4904083, 4984320, 4995780, 4995720, 5024254, 5024337, 5045277, 5041949, 5040523. నెల్లూరు జీఎల్; P19IGOL4889652, 4918960, 4919186, 5028264, 5027848, 5028024, 5028388. కొత్త గాజువాక జీఎల్; PI53GOL4906785, 5007803, 5007265, 5031453, 5043006. పాత గాజువాక జీఎల్; PB47GOL4919643, 4930520, 4960959, 4957527, 4957435, 4975292, 5003429, 5005700. ఒంగోలు; P564GOL4911090, 4939688, 4966394, 4966772, 4976798, 4976941, 4984692, 5017476. పెద్దవాల్తైర్ జీఎల్; PI56GOL4986366, 4986611, 4986792, 4996346, 4996518, 5004337, 5017975, 5018077, 5017889, 5052548, 5052417, 5062790, 5065417. తాడిపత్రి; P6F5GOL5050554. తణుకు; P6I4GOL4930939, 5017401, 5017552. తెనాలి; P5L0GOL5065758. తిరుపతి; P442GOL5066809, 5064498. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8GOL4929373, 4937045, 4979265, 4979413, 4988075, 5032324, 5043806, 5062325, 5062086. తిరుపతి లీలామహల్ జీఎల్; PNB1GOL5007891. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2GOL4987158, 4996862, 5044851. విజయవాడ; P409GOL5053163. విజయవాడ అడిషనల్; PA76GOL4921517, 4929473, 4929575. విజయవాడ అజిత్ సింహ్ నగర్ జీఎల్; PLB9GOL4965693, 5063767, 5063724. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6GOL4883230, 4928149, 4953216, 4953644, 4952842, 4952555, 4959194, 4959098, 5035442, 5034646, 5064087, 5064226. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3GOL4922881, 4922705, 4922363. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5GOL5064945. వైఝాగ్ P408GOL4913644, 4967786, 4977466, 4984224, 4984146, 4984046, 5014248, 5035954, 5048564. వైఝాగ్ గోపాలపట్నం జీఎల్; PB91GOL4896055, 4896112, 4895894, 4936426, 4947011, 4970508, 4970401, 4970330, 4970135, 4986388, 4983315, 4983389, 4983993, 4984094, 4988114, 5006733, 5007880, 5007814, 5007608, 5022981, 5049280. విజయనగరం; P470GOL4884221, 4895691, 4912256, 4951310, 4948925, 4957168, 4986189, 4985937, 5005704, 5018797, 5014539, 5026764, 5043918, 5044081, 5049329, 5062315. (16-09-23): పెందుర్తి జీఎల్; PI92GOL4886561, 4896454, 4901784, 4913258, 4913382, 4921289, 4919634, 4931112, 4931554, 4935976, 4937146, 4936126, 4946791, 4956858, 4983086, 4991986, 5003488, 5025562, 5021919, 5022160, 5022975, 5031519, 5048863, 5061356. రైల్వే కోడూరు; PW04GOL4940342, 4939692, 4940260, 4939963, 4940153, 4940433, 4946844, 4952251, 5026851, 5048754, 5048729. రాజమండ్రి; P467GOL4906587, 4911360, 4976027, 4983722, 4983815, 4992938, 5004693, 5004578. రవీంద్ర నగర్ జీఎల్; PI95GOL4886569, 4910475, 5024526, 5034775, 5045172. రాయచోటి; P6Y3GOL4897491, 4903871, 4905163, 4911565, 4910371, 4949258, 4959489, 4969226, 4976172, 4992498, 5006754, 5023498, 5048881, 5048935, 5063137. శ్రీకాకుళం; P525GOL4930187, 4985640, 5007333, 5004681. శృంగవరపు కోట; P25WGOL4905380, 4905512, 4979629, 4986478, 5061058. సూళ్లూరుపేట; PT47GOL4948486, 4958727, 5030949, 5049413, 5050475, 5050558.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


మనిషి మృగంలా ప్రవర్తిస్తే మృగం కంటే హీనుడవుతాడు.

- రవీంద్రనాథ్ ఠాగూర్

# పెచ్చుమీరుతున్న మృగాళ్ల అకృత్యాలు

మహిళలు నడిరేయి నిర్భయంగా తిరిగి రాగలిగినప్పుడే దేశానికి స్వాతంత్య్రం వచ్చినట్లు పరిగణించాలని మహాత్ముడు పదే పదే వ్యాఖ్యానించేవారు. దానిని పరిగణనలోకి తీసుకుంటే పవిత్ర భారతావనికి ఇంకా స్వాతంత్య్రం రానట్లేనని మనందరం భావించాలి. అఖండ భారతావనిలో కీచకపర్వానికి అంతులేకుండాపోతున్నది. అర్ధరాత్రేకాదు పట్టపగలు, సాయంత్రం ఇప్పుడు, అప్పుడు అనికాదు. ఎప్పుడుపడితే అప్పుడు, ఎక్కడపడితే అక్కడ అందులోనూ జనంమధ్యలో కూడా ఆడపిల్లలకు రక్షణ లేదనేది తెలియందికాదు. అలాని పాలకులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. కఠినంగా శిక్షస్తామని హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తున్నా ఈ కీచకపర్వాలు ఆగడంలేదు. నిన్న హైదరాబాద్ నగరంలో ఓ మహిళ సామూహిక అత్యాచారానికి గురైన విషయం వెలుగు చూసింది. కూతురిపై అలిగి వెళ్లిన మహిళపై గుర్తుతెలియని వ్యక్తులు అత్యాచారం చేయడంతోపాటు ముఖంపై బండరాయితో గుర్తుపట్టలేని విధంగా కొట్టి ప్రాణం తీశారు. ఇంట్లో నుంచి వెళ్లిన మూడు రోజుల తర్వాత నిర్మాణంలో ఉన్న ఒక భవనంలో ఆమెకుళ్లిన శవం గుర్తుపట్టలేని స్థితిలో కన్పించింది. ఓ చిన్న విషయంలో తల్లీకూతుర్ల మధ్య వివాదం రావడంతో తల్లి కోపంగా ఇంటినుంచి వెళ్లిపోయింది. తిరిగి రాకపోవడంతో కూతురు గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు కింద నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సమయంలో నిన్న మంగళవారం ఉదయం పోలీసులు మృతదేహాన్ని కనుగొన్నారు. గంజాయి మత్తుకు బానిసలైనవారేవరో ఈ దారుణానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. గతవారంలో జరిగిన మరొక సామూహిక అత్యాచారం కేసులో పోలీసులు ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. హైదరాబాద్ లాల్‌బజార్‌కు చెందిన ఒక మైనర్ బాలికను తల్లిదండ్రులు చనిపోవడంతో ఆలనాపాలనా చూసేవారులేకపోవడంతో ఆ బాలికను, ఆమె ఇద్దరు సోదరులను వారం రోజుల కిందట మీర్‌పేట్ పరిధిలోని నందనవనంలో ఉన్నవారి సమీప బంధువుల ఇంటికి తీసుకొచ్చారు. బాలిక దిల్‌సుఖ్‌నగర్‌లో ఒక వస్త్రదుకాణంలో పనికి కుదిరింది. గంజాయికి అలవాటుపడిన నిందితుడు కోరిక తీర్చాలంటూ బాలికను వేధించేవాడు. ఆ బాలిక తీవ్రంగా మందలించడంతో కక్ష పెంచుకున్న ఆ కిరాతకుడు తన ఆరుగురు మిత్రులతో కలిసి ఈ నెల 21వ తేదీన పట్టపగలు బాలిక ఉంటున్న నివాసానికి చేరుకున్నారు. ఇంట్లో పెద్దలు ఎవరూ లేని సమయం చూసి నిందితులందరూ ఒక్కసారిగా కత్తులతో లోపలికి చొరబడ్డారు. బాలిక సోదరులను కత్తులతో భయపెట్టి బాలికను మరొక గదిలోకి తీసుకువెళ్లి ఒకరి తర్వాత ఒకరు అత్యంత కిరాతకంగా అత్యాచారం చేశారు. కొద్దిసేపటికి తేరుకున్న ఆ బాలిక సోదరుడికి చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి అందులో ఆరుగురిని అరెస్టుచేయగా మరొకరు పరారీలో ఉన్నాడు. దీనిపై రాష్ట్ర గవర్నర్ తీవ్రంగా స్పందించారు. నలభైఎనిమిది గంటల్లో ఈ సంఘటనపై నివేదిక అందించాలని ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డిజిపిని గవర్నర్ ఆదేశించారు. అంతకుముందు హైదరాబాద్‌లో ఒక బాలికపై ఆరుగురు కామాంధులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఉదంతం తీవ్ర సంచలనం రేపింది. ఆ కేసు ఇంకాదర్యాప్తు దశలోనే ఉంది. ఇలాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయి. వాస్తవంగా ఢిల్లీలో నిర్భయ కేసు అనంతరం పటిష్టమైన చట్టం తీసుకురావడంతో ఈ నేరాలకు కొంతమేరకైనా ఫుల్‌స్టాప్ పడుతుందని ఆశించారు. ఆ తర్వాత ఒకటికాదు, రెండుకాదు వేల సంఖ్యలో ఇలాంటి నేరాలు జరుగుతున్నాయి. జాతీయ నేరవిభాగాల గణాంకాల ప్రకారం 2016-20 మధ్యకాలంలో మహిళలపై లక్షాఅరవైనాలుగువేల అత్యాచార కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత 2020లో ఇరవైఎనిమిదివేలకు పైగా కేసులు చోటు చేసుకున్నాయి. యేడాదియేడాదికి పెరుగుతున్నాయి. వందల సంఖ్యలో సామూహిక అత్యాచార కేసులు నమోదవుతున్నాయి. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న ఈ అత్యాచారాల పట్ల దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ఉద్దేశ్యంతో మరొకపక్క ఎంతో కృషి జరుగుతున్నది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు అనేక చట్టాలు చేస్తున్నాయి. మరెన్నో పథకాలు చేపడుతున్నాయి. అయినా ఇప్పటికీ సమాజంలో లక్షలాది మంది మహిళలు, బాలికలు రకరకాల హింసలకు గురవుతున్నారు. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో షీటీమ్స్ లాంటివి పెట్టి కొన్ని ఫలితాలు సాధించినా తెలుగు రాష్ట్రాల్లో ఈ వేధింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. అటుపెద్దలకు చెప్పుకోలేక, ఇటు ఆ వేధింపులు భరించలేక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ విషసంస్కృతి పెరుగుతుందనేందుకు ఈ సంఘటనలు అద్దంపడుతున్నాయి. పోలీసు రికార్డులు కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందినా, విద్యావిధానంలో ఎన్నో మార్పులు వస్తున్నా, ఈ విషసంస్కృతికూడా అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలను, మంచిచెడులను పట్టించుకోకుండా మద్యం, మాదక ద్రవ్యాలమత్తులో జోగుతూ ఏంచేస్తున్నారో దిక్కుతెలియని పరిస్థితుల్లో ఇలాంటి నేరాలకు ఒడిగడుతున్నారు. దీనిని నివారించాల్సిన బాధ్యత అటు పాలకులపైనే కాదు సమాజంపై కూడా ఉంది. చట్టాలు చేయడంతో సరిపోదు. రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా మహిళా రక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన తరుణమిది.

> ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపుచెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

> మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం, చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు. కానీ మనిషిగా భూమి మీద బతకడం నేర్చుకోలేదు.



బెర్ట్రాండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### ఎన్టీఆర్ స్మారక నాణెం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు శతజయంతి సంవత్సరం పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం రూ.100 నాణెం విడుదల చేయడం తెలుగు వారందరికీ గర్వకారణం. ఎన్టీఆర్ తెలుగు చలనచిత్ర రంగంలో రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రల్లో నటించి తెలుగువారి గుండెల్లో పూజ్యనీయులయ్యారు. ఆయన రాజకీయ పార్టీని స్థాపించి తక్కువ కాలంలోనే తిరుగులేని విజయం సాధించి ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు. రాజకీయం అధికారం కోసం కాదు ప్రజాసేవకోసమే అంటూ పరితపించిన గొప్ప నాయకులు ఎన్టీఆర్. రూ.2 కిలో బియ్యం పేదలకు పక్కాఇళ్లు, సగం ధరకే చేనేత వస్త్రాలు, రైతులకు విద్యుత్ రాయితీ, మండలాల వ్యవస్థ తీసుకురావడం మొదలైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశనం చేసి మహోన్నతులు ఎన్టీఆర్. ఆయన తెలుగుభాష ఉన్నతికి ఎనలేని సేవలందించారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

### ఏమిటీ విమర్శలు?

తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ముఖ్యమంత్రికెసిఆర్ రెండు స్థానాల నుంచి పోటీ చేయడం తప్పన్నట్టుగా కాంగ్రెస్, బిజెపి నాయకులు మాట్లాడుతున్నారు. కెసిఆర్ పిరికివాడంటూ విమర్శిస్తున్నారు. బిజెపికి చెందిన నరేంద్రమోడీ కాంగ్రెస్ పార్టీకి చెందిన రాహుల్‌గాంధీ రెండు స్థానాల నుంచి పోటీ చేశారు. వీరికన్న ముందుఎన్టీఆర్ ఏకంగా మూడుస్థానాల నుంచి పోటీ చేశారు. ఇలా ఇంకా ఎంతో మంది నాయకులు రెండు లేదా అంతకన్న ఎక్కువ స్థానాల నుంచి పోటీ చేశారు. అందుకు వారికేవో కారణాలు ఉండి ఉంటాయి. అలాగే కెసిఆర్‌కి కూడా ఓ కారణం ఉండి ఉంటుంది. సిట్టింగ్ స్థానంలో గెలవలేననే అనుమానంతో మరో చోటుకి పారిపోయాడని కెసిఆర్‌ను ప్రతిపక్షాలు విమర్శించడం అర్థరహితం.

-మిథునం, హైదరాబాద్

### విధుల నుంచి తొలగించాలి

ఓటర్ల జాబితా తనిఖీల్లో పలువురు వలంటీర్లు, నిబంధనలకు వ్యతిరేకంగా విధులు నిర్వహిస్తున్న వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు, అలా నిబంధనలకు వ్యతిరేకంగా విధులు నిర్వహించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి. వలంటీర్లను విధుల నుంచి తొలగించాలి. ప్రజల ఓటుహక్కు, ప్రజాస్వామ్య విలువలను అధికారులు కాపాడాలి.

-కె.నారాయణస్వామి, నల్గొండ జిల్లా

### అతని కంటె ఘనుడు

చిరంజీవి తాను స్థాపించిన ప్రజారాజ్యం పార్టీని నడిపించలేకపోయారు. ఎన్నికలలో గెలిపించలేకపోయారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆపార్టీకి కూడా ఉపయోగపడలేకపోయారు. ఇక చేసేదేమీలేక రాజకీయాల నుంచి తప్పుకుని మళ్లీ సినిమాల్లో నటిస్తూ బిజీ అయిపోయారు. చిరంజీవి తమ్ముడు పవన్ కళ్యాణ్ తన పార్టీజనసేనను అతికష్టం మీద ఒక చోట గెలిపించుకుని తాను పోటీ చేసిన రెండు చోట్లా అతి దారుణంగా ఓడిపోయారు. అయితే ఏంటి? 2024 ఎన్నికలలో తన తడాకా చూపిస్తానంటూ బయలుదేరుతున్నారు. జగన్‌పై నిత్యం విమర్శలు చేస్తూ దూసుకుపోతున్నారు. జగన్‌ను ఎలాగైనా ఓడించడమే తన లక్ష్యమంటున్నారు పవన్ కళ్యాణ్, తాను అనుకున్నది సాధించగలిగితే పవర్ పాలిటిషియన్ అవుతారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### హాస్టళ్లలో కూలీలు

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసిసంక్షేమ హాస్టళ్లలో పని చేసే వంట మనిషి, వాచ్‌మెన్, స్వీపర్, ఉద్యోగుల నెలనెల జీతాలు తీసుకొని ఇంటి వద్ద ఉంటూ హాస్టళ్లలో వారికి బదులుగా మరొకరిని కూలీలను నియమించడం జరిగింది. వారికి వచ్చే నెలజీతం నుండి కూలీలకు నెలకు ఐదువేల రూపాయల వరకు ఇవ్వడం జరుగుతుంది. నెలకు ఒకసారి వచ్చి రిజిస్టర్‌లో సంతకాలుపెడుతున్నారు. అనారోగ్య సమస్యలు అనిచెప్పి పని చేయకుండా దర్జాగా తిరుగుతున్నారు. కనుక హాస్టళ్లలో ఉద్యోగులు తప్పకుండా ఉండి ఎవరి విధులు వారే నిర్వహించాలి. పనిచేయని ఉద్యోగులను డిస్మిస్‌చేయాలి. సంక్షేమ హాస్టళ్లలో ఉద్యోగులు విద్యార్థులకు అందుబాటులో ఉండడం లేదు. పనిచేయడం లేదు. ప్రభుత్వ ధనం వృధా చేస్తున్నారు.

-రాపాక రవీందర్, జనగాం

### మాతృభాషలకు ప్రోత్సాహం

సిబిఎస్‌ఈ అనుబంధ పాఠశాలలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి 12వ తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధనను ప్రోత్సహించాలని కేంద్రంనిర్ణయించడం హర్షణీయం. మాతృభాషను బోధనా మాధ్యమంగా చేసుకుని బహుభాషా విద్యను ప్రోత్సహించే దిశగా కేంద్రం అడుగులు వేసింది. బహుభాషా విధానం చిన్నారుల ఆలోచన పరిధిని విస్తృతం చేస్తుందని కనీసం 5వ తరగతి వరకు ఈ విధానం అనుసరించాలని, 8వ తరగతి ఆ తర్వాత కూడా ఇదే విధానం మేలని జాతీయ విద్యావిధానం 2020 కూడా బలంగా చెబుతుంది.

-జి.అశోక్‌కుమార్, కరీంనగర్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# యాచకరహిత భారత్ సాధ్యమా?

**ప్రభుత్వం, పోలీసుశాఖ పబ్లిక్ పార్కుల్లో ప్రార్థనా స్థలాల్లో బస్‌స్టేషన్, రైల్వే స్టేషన్‌లలో భిక్షాటనను నిషేధిస్తూ పెద్ద బోర్డులు, ఫ్లెక్సీలుపెట్టి ప్రచారం చేయాలి. సమాచారాన్ని ఇవ్వడానికి పోలీసుశాఖ టోల్‌ఫ్రీ నెంబర్ పబ్లిక్ ప్రదేశాల్లో రాసి పెట్టాలి. బలవంతపు భిక్షాటనలోకి దించినవారి మీద యాచకవృత్తి నిషేధ చట్టం ప్రకారం మూడేళ్ల జైలుశిక్ష, కఠిన శిక్షలు ఉన్నట్లు మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం చేయాలి. ప్రభుత్వ యాచకవృత్తి నిషేధానికి కంటే ముందుగా యాచకవృత్తిలోకి వ్యక్తులు రాకుండా అడ్డుకొనే అంశాల పట్ల శ్రద్ధపెట్టాలి.**

నేదునూరి కనకయ్య

సమాజంలో ఆడుక్కోవడం (భిక్షాటన)సాంప్రదాయమైంది. నాటి రాజుల కాలం నుండి నేటి ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో భిక్షాటన కొనసాగుతూనే ఉంది. ఆనాడు ధర్మం కోసం ప్రజారక్షణ కోసం ఉండేది. కానీ నేడు భిక్షమెత్తే విధానాలు మారిపోయాయి. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులు ఎన్నికల వేళ డబ్బుల కొరకు 'నోటుకు ఓటు' నినాదంతో భిక్షమెత్తుకోవడం కొత్త రూపురేఖలు మార్చుకుంది. హైదరాబాద్‌లో యాచక వృత్తి సర్వే 1956లో హైదరాబాద్ నగరాన్ని ఉమ్మడి ఎపి రాజధానిగా ఏర్పాటైన రోజుల్లో యాచకవృత్తి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. యాచక రహిత నగరంగా ఏర్పడటానికి ప్రభుత్వం భిక్షాటనపై ఆధారపడి జీవిస్తున్న వారిపై సర్వే జరిపింది. 1956లో హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో యాచకవృత్తిపై ఆధారపడిన వారి సాంఘిక, సామాజిక, ఆర్థిక ఆరోగ్య స్థితిగతులపై ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ చేతసర్వే చేసింది. 1956లో భిక్షాటన వృత్తిలో ఉన్నవారి సంఖ్య ఐదువేల మంది ఉండగా 2016 నాటికి ఇరవైఐదువేలకు పెరిగింది. గత60 యేళ్ల హైదరాబాద్ మహానగర మున్సిపాలిటీ పరిధిలో భిక్షాగాళ్ల సంఖ్యలో పెరుగుదల 400శాతం ఉంది. ఇదే సమయంలో హైదరాబాద్ జనాభా వృద్ధి రేటు 500 శాతం నమోదైంది. దాదాపు హైదరాబాద్‌లో పెరిగిన జనాభాతో సమానంగా భిక్షగాళ్ల సంఖ్య పెరిగింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ చేసిన సర్వేలో వ్యక్తులు భిక్షాటనను వృత్తిగా ఎంపిక చేసుకోవడానికి గల కారణాలలో అంగవైకల్యం, వృద్ధాప్యం, పేదరికం, నిరుద్యోగం బతుకు తెరువు కోసం గ్రామాల నుండి పట్టణాలకు వలస వచ్చి వారు గ్రామాలలో వడ్డీ వ్యాపారుల ఆర్థికఒత్తిడి, అప్పుల బాధలు తట్టుకోలేని వారు హైదరాబాద్ వచ్చి భిక్షాటన వృత్తిని జీవనోపాధిగా ఎంచుకున్నారని ఐఐఇ తమ అధ్యయనంలో వెల్లడించింది. 2008లో హైదరాబాద్ కౌన్సిల్ ఆఫ్‌హ్యూమన్ వెల్ఫేర్ స్వచ్ఛంద సంస్థ జరిపిన సర్వే ప్రకారం హైదరాబాద్‌లో యాచక వృత్తిపై ఆధారపడిన వారు 10466 వరకు ఉన్నారు. వారి వార్షికాదాయం రూ.15కోట్ల వరకు ఉంటుందని వీరి ఆదాయంలో ఎక్కువ భాగం ఆహారం, నివాసం, తాగుడు, డ్రగ్స్, సినిమా మొదలైన వాటి మీద ఖర్చు చేస్తున్నారని సంస్థ జరిపిన సర్వేలో తేలింది. భిక్షాటన వృత్తిలో ఉన్న 82 శాతం సమాజంలో బలహీన, వెనుకబడిన వర్గాల నుండి వచ్చినవారే అధిక సంఖ్యలో ఉన్నారని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. దేశం గణనీయమైన అభివృద్ధి సాధించినప్పటికీ దేశంలో భిక్షాటన ఒక వృత్తిగా కొనసాగుతుంది. భిక్షాటన నిషేధిత చట్టాలు కాగితాలకే పరిమితం కావడం వల్ల భిక్షాటన వృత్తి సామాజిక సమస్యగా పరిణమించింది. భిక్షాటన ఒక మాఫియాగా కొనసాగుతున్నట్లు ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సంఘటనలు రుజువు చేశాయి. దేశంలో భిక్షాటన పేరుమీద పలు అక్రమ కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయి. కొందరు అక్రమార్కులు భిక్షాటన చేస్తున్న పిల్లలకు మత్తుమందుఇచ్చి అక్రమ రవాణా చేస్తున్నారని, వారిపై నిషేధిత ఔషధాలు ప్రయోగిస్తున్నారని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఉపాధి అవకాశం లేని వారు పొట్టకూటి కోసం భిక్షాటన చేస్తున్నారు. వర్ధమాన పేద దేశాలతోపాటు అభివృద్ధి చెందిన దేశాల్లో యాచకుల సమస్య ఉంది. భిన్న సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలు, జీవన విధానాలు ఉండి తీవ్ర జీవవైవిధ్యం ఉండే భారత్ లాంటి దేశంలో యాచకులపై కఠిన చర్యలు తీసుకోవడం కుదరని పని. అయితే శారీరకంగా ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు లేనివారు భిక్షాటన చేయడాన్ని నేరంగా పరిగణించాలనీ భారత న్యాయస్థానాలు పలుమార్లు స్పష్టం చేశాయి. 1959లో బాంబే భిక్షాటన చట్టాన్ని ప్రభుత్వం రూపొందించింది. దేశంలో చట్టపరమైన నిషేధంఅమలు కాకపోవడం వల్ల దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద భిక్షగాళ్లు ఎక్కువ సంఖ్యలో ప్రత్యక్షమవుతున్నారు. దేశంలో 2011జనాభా లెక్కలప్రకారం నాలుగు లక్షల మందికిపైగా



యాచకులు ఉన్నారు. వీరిలో పురుషులు 2.21 లక్షలు మహిళలు, 1.91 లక్షలు ఉన్నారని తేలింది. పశ్చిమబెంగాల్‌లో 81వేల మంది భిక్షాటనలో ప్రథమ స్థానంలోఉంది. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. భిక్షాటన ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. పసిపిల్లలను ఎత్తుకెళ్లి వారిని వికలాంగులనుచేసి దేవాలయాలు, మసీదులు చర్చిల వద్ద ప్రధాన కూడళ్లలో భిక్షాటన చేయిస్తున్న సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చాయి. కొన్ని కేసులు కూడా నమోదైనాయి. పట్టణాల్లో గంజాయి వర్తకులు భిక్షగాళ్లను ఉపయోగించి వారితో గంజాయిని మార్కెట్లో యథేచ్ఛగావిక్రయిస్తున్నారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల అమ్మకందార్లు భిక్షగాళ్లను రక్షణ కవచంగా వాడుకొని వ్యాపారంచేస్తున్నారు. యాచక మాఫియా నకిలీ ట్రాన్స్‌జండర్‌లతో హైదరాబాద్‌లోని ట్రాఫిక్ కూడళ్లలో భిక్షమెత్తించిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అలాంటి వారిని కట్టడిచేయాలని సుప్రీం కోర్టు ప్రభుత్వానికి సూచించింది. భిక్షాటనలో ఉన్నవారి సంఖ్యపై సర్వే చేయాలని, వారి పునరావాసానికి తీసుకునే చర్యల మీద అధ్యయనం చేయాలని ప్రభుత్వానికి నిర్దేశించింది. దేశంలో ఉన్న పురపాలక సంఘాలు భిక్షాటనలో ఉన్నవారికి నివాసం, ఉచిత వైద్యం, ఆహారం, ప్రాణరక్షణ మందులు, ఉచితంగా అందించాలని అందుకు అవసరమయ్యే చర్యలు చేపట్టాలని సూచించింది. భిక్షగాళ్ల పునరావాసం సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం 'స్మైల్' పేరిట పథకాన్ని ప్రవేశపెట్టింది. రాబోయే ఐదేళ్లలో 20వేల మంది భిక్షగాళ్లను భిక్షాటన వృత్తి నుండి విముక్తి కలిగించి గౌరవప్రదమైన జీవితాన్ని గడిపే విధంగా జీవనోపాధి అందించాలని నిర్ణయించింది. స్మైల్ పథకంలో హిజ్రాలను చేర్చారు. హిజ్రాల పట్ల సమాజంలో ఉన్న చిన్నచూపు పోగొట్టి వారికి జీవనోపాధి గౌరవ ప్రదమైన జీవితానికి భరోసా, భద్రత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. యాచక వృత్తి నిషేధిత చట్టాలు అమలుచేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే కానీ ప్రభుత్వాలు చట్టాల అమలులో ఉదాసీనత వైఖరి అవలంబిస్తున్నాయి. యాచకుల పునరావాసం సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్రప్రభుత్వాలు వినియోగించకపోవడం లేదా వేరేకార్యక్రమాల కొరకు నిధులను మళ్లించిన సంఘటనలు చోటుచేసుకోవడం శోచనీయం. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం బెంగళూరులో భిక్షగాళ్లు ఎక్కువ ఉన్న 70 ప్రాంతాలను గుర్తించింది. భిక్షాటన చేస్తున్న 101 మంది పిల్లలను సంరక్షణ కేంద్రాలకు తరలించింది. బెంగళూరులో 720 మంది భిక్షాటనలో ఉన్నట్లు లీగల్ సర్వీసెస్ ఆథారిటీ గుర్తించింది. భిక్షాటన చేస్తున్న పిల్లల రక్షణ కొరకు 1098 టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసింది. బీహారులో కూడా భిక్షాటనవృత్తి నిర్మూలన చర్యలు చేపడుతున్నారు. భిక్షాటన వృత్తి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలలో పేదరిక నిర్మూలన ఒకటి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనా పథకాలను అమలు చేసి హరిజన గిరిజన, మహిళా, మైనార్టీ వర్గాల సంక్షేమానికి పాటుపడాలి. మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం యాచకులకు వర్తింపచేసి వారికి ఉపాధిఅవకాశాలు కల్పించి పేదరికం నుండి వారికి విముక్తి కల్పించాలి. పట్టణాల్లో, మెట్రోనగరాల్లో యాచకవృత్తిలో ఉన్న వారిని గుర్తించి వారిలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పనలు దోహదపడే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలలో శిక్షణఇవ్వాలి. యాచకవృత్తిలో ఉన్నబాలలు బడుల్లో ఉండేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బాలలకు ఇంటర్మీడియేట్ వరకు విద్యాహక్కు ప్రకారం ఉచిత విద్య అందించాలి. యాచకుల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక వికాసానికి దోహదపడే వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టే వారికి వృత్తి విద్యను అందించి వారిలో ఉపాధి అవకాశాలు పెంపొందించాలి. ప్రభుత్వం, అధికారులు మున్సిపాలిటీ పరిధిలో నగరాలలో మెట్రో నగరాల్లో పోలీసు అధికారులు యాచకులు ఎక్కువగా కేంద్రీకృతమైన ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతానికి యాచకవృత్తి నిషేధం పునరావాసం కోసం ఒక నోడల్ అధికారాని నియమించి యాచకులు బెడదను అరికట్టాలి. యాచకులకు షెల్టర్లునెలకొల్పి వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి. మురికివాడల్లో నివసించే యాచకుల కొరకు ప్రభుత్వం ఉచిత నివాసం, వైద్యసౌకర్యం, రేషన్ సౌకర్యం కల్పించి వారికి నెలకు సరిపోయే ఆహార వస్తువులు బియ్యంపప్పు ధాన్యాలు సరఫరా చేయాలి. ప్రభుత్వం, పోలీసుశాఖ పబ్లిక్ పార్కుల్లో ప్రార్థనస్థలాల్లో బస్‌స్టేషన్, రైల్వే స్టేషన్‌లలో భిక్షాటనను నిషేధిస్తూ పెద్ద బోర్డులు, ఫ్లెక్సీలుపెట్టి ప్రచారం చేయాలి. సమాచారాన్ని ఇవ్వడానికి పోలీసుశాఖ టోల్‌ఫ్రీ నెంబర్‌పబ్లిక్ ప్రదేశాల్లో రాసి పెట్టాలి. బలవంతపు భిక్షాటనలోకి దించినవారి మీద యాచకవృత్తి నిషేధ చట్టం ప్రకారం మూడేళ్ల జైలుశిక్ష, కఠిన శిక్షలు ఉన్నట్లు మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం చేయాలి. ప్రభుత్వ యాచక వృత్తి నిషేధానికి కంటే ముందుగా యాచకవృత్తిలోకి వ్యక్తులు రాకుండా అడ్డుకొనే అంశాల పట్ల శ్రద్ధపెట్టాలి. ●

# మితిమీరుతున్న మందుబాబుల ఆగడాలు!

కామిడి సతీష్‌రెడ్డి

ఎన్నికల సీజన్ వచ్చేసింది. ఆయాపార్టీల నాయకులు, యువత ఇప్పటికీ మద్యం జోష్‌లో ఊగుతూ ఉన్నారు. ఉమ్మడి వరంగల్‌జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం ప్రియుల ఆగడాలు శృతిమించిపోతూ ఉన్నాయి. బహిరంగ మద్యపానం చేస్తే చర్యలు తప్పవు, ఎవరూ ఆరుబయట ప్రదేశాల్లో తాగొద్దు, మద్యంమత్తులో వాహనాలు నడపొద్దని అధికారులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా క్షేత్రస్థాయిలో ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. దీనికితోడు అధికారుల తనిఖీలు అంతంత మాత్రమే. దీంతో మందుబాబులకు పూర్తి స్వేచ్ఛ లభించినట్లయింది. కాస్త చీకటిపడితే జనావాసాల్లోనే మద్యం తాగుతున్నారు. జనసంచారం తక్కువగా ఉండే ప్రదేశాల్లో అయితే ఇక చెప్పనక్కర్లేదు. మద్యం మత్తులో ఏం చేస్తున్నారో తెలియక మందుబాబులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా రహదారులను సైతం అడ్డాగా మార్చుకొని మరీ తాగుతున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో రాత్రి పూట తాగి సీసాలు పగులగొట్టి, మలమూత్ర విసర్జన చేస్తూ అటు పాఠశాలల వాతావరణం కలుషితం చేస్తున్నారు. గది, కిటికీ అద్దాలు పగులగొట్టడం వస్తువులను దొంగలించడం కూడా చేస్తున్నారు. బాగా తాగి పరిమితి ఎక్కువై తూలుతున్నారు. వాకింగ్ ట్రాక్‌ల వద్ద, చెరువుల కట్టల మీద తాగడమే కాక సీసాలు పగులకొట్టి ఆ సీసా ముక్కలను చెరువులలో వేయడం, కట్టమీద వేదజల్లడం వల్ల వాకర్స్ ఇబ్బందిపడుతున్నారు. మద్యానికి బానిసైన కొంత మంది నిత్యం మద్యం దుకాణాల వద్ద కనిపిస్తు న్నారు. మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూం అందుబాటులో ఉన్నా చాలావరకు వినియోగించుకోవడం లేదు. మందు కొను గోలు చేసి మద్యం దుకాణాల పక్కన, రహదారుల పక్కన తమకు అనువుగా ఉన్న స్థలాలను ఎంచుకొని ఆరుబయటేబాగా తాగేస్తున్నారు. పిచ్చాపాటిగా మాట్లాడుకోవడం, మద్యంమత్తులో వాగ్వాదం పెరిగి ఒకరికొకరు గొడవపడడం, నానాహంగామా చేయడం సర్వసాధారణంగా మారింది. దీంతో ఆ మార్గంలో వెళ్లేవారు, స్థానికంగా నివాసముండేవారు ఇబ్బందులుపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంత మంది దుకాణాల వద్ద అంతర్గత రహదారుల పక్కన చెట్ల కొమ్మలు, పొదల మధ్య, కెనాల్ ప్రాంతాల్లో కాస్త స్థలంచూసుకొని మద్యం తాగుతున్నారు. అధికారుల తనిఖీలు అంతగా కనిపించకపోవడంతో ఈ తతంగం యధేచ్ఛగా సాగిపోతోంది. అడిగేవారు లేకపోవడంతో మందుబాబులు మరింతగా రెచ్చిపోతున్నారు. పలుచోట్ల వెంచర్లుగా మారిన ప్రాంతాలు చదునుగా ఉండడంతో సాయంత్రమైందంటే అక్కడకు చేరి తాగుతున్నారు. ఆ మత్తులో కొంతమంది సరిగా నడవలేక ఎక్కడపడితే అక్కడ పడిపోతున్నారు. అదే సమయంలో తమ వాళ్లు ఎక్కడున్నారో, ఎప్పుడొస్తారో తెలియక కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. పోలీసు అధికారుల తనిఖీలులేకపోవడం, పెట్రోలింగ్ వాహనాలు మద్యంషాపుల ముందు హారన్ కొట్టకుండా వెళ్లడం, సంబంధిత అధికారులకు నెలనెలవారిమామూళ్లు ముట్టడం వల్ల వారు దరిదాపుల్లోకి రావడం లేదనే ఆరోపణలు వినవస్తూ ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరిస్థితి అన్ని జిల్లా, మండల కేంద్రంలోని మద్యంషాపుల వద్ద ఉంది. అధికారులు స్పందించి మద్యంషాపుల వద్ద వారి ఆగడాలను అరికట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి. ●

# సమస్యల పరిష్కారంలో కాలయాపనేల?

మేకిరి దామోదర్

ప్రభుత్వాలకు ప్రజలకు అనుసంధానంగా ఉంటూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తుండే వారే ప్రభుత్వ ఉద్యోగులు. ప్రజలకు ప్రభుత్వాలకు వారధిలా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రభుత్వాల పనితీరుకు అద్దంపట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ, ఉపాధ్యాయుల పరిస్థితి దయనీయంగా ఉంది. రాబోయే నాలుగు నెలల్లో మన రాష్ట్ర ప్రభుత్వ గడువు, 10 నెలల్లో కేంద్ర ప్రభుత్వ గడువు తీరిపోయి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమ అపరిష్కృత సమస్యల సాధనకు ఇదే చివరి సమయమని ఉద్యోగులు భావిస్తున్నారు. ఈ తరుణంలోనేఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన బాట పడుతున్నారు. ఆ మేరకు ఉమ్మడి ఐక్య ఉద్యమ కార్యక్రమాన్ని తీసుకొని దశలవారీగా ముందుకు వెళుతున్నారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్య, ఉపాధ్యాయ, ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ యుఎస్‌పిసి పోరాట కార్యక్రమాలు చేస్తున్నది. సగటు ఉద్యోగ, ఉపాధ్యాయులు మాత్రం పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ప్రభుత్వాల పన్నులు, సెస్సుల బాదుడుకు తోడుగా పెండింగ్‌లో ఉన్న ఏ ఒక్క సమస్య కూడా నేటికీ పరిష్కారం కాకపోగా, ఒకటో తారీఖునే వచ్చే వేతనాలు నెల చివరి వరకు రాకపోవడంతో అది ఒక డిమాండ్‌గా చేయాల్సిన దుర్భర పరిస్థితులు దాపురించాయని ఆందోళన చెందుతున్నారు. ప్రతినెల మొదటి తేదీన వేతనాలు పడేలా ఉమ్మడి రాష్ట్రంలో పోరాడి సాధించుకున్న హక్కు గత కొన్నేళ్లుగా ఏనాడు, ఏ నెలలో పొందిన దాఖలాలు లేవు. ఉద్యోగులకు వేతనాలే ప్రధాన ఆదాయ వనరు. కావున ఆ పూచీకత్తుతో ఇంటికో, వాహనానికో, వ్యక్తిగత రుణమో, పిల్లల చదువుల కోసమో చేసిన అప్పుల, ఇఎమ్‌ఐలు చెల్లించకపోవడంతో బ్యాంకులో సిబిల్ స్కోర్ పడిపోతుంది. బయట అప్పు అడగలేక ఆత్మన్యూనతతో ఉద్యోగ, ఉపాధ్యాయులు కాలం వెళ్లదీస్తుంది నిజం కాదా! తెలంగాణ ధనిక రాష్ట్రమని, మిగులు బడ్జెట్, ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటూ ప్రచార గొప్పలే కానీ వాస్తవం అందుకు విరుద్ధంగా ఉంది. ఇది వాస్తవం కాదా! ట్రెజరీల్లో ఆమోదం పొందిన వివిధ రకాల బిల్లులు నెలల తరబడి పెండింగులో ఉన్నాయి. అంతేకాదు ఉద్యోగుల జీవితకాలం పొదుపు చేసుకున్న జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ క్లైములు, పెన్షనర్ బెనిఫిట్స్, పిఆర్సీ బకాయిలు తదితర బిల్లులు రావడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొదటి పిఆర్‌సి గడువు 30 జూన్ 2023తో ముగిసినా, పూర్తి స్థాయిలో ఆ ఒప్పందాలు అమలు జరగలేదు. గత పిఆర్సీలోనే 22 నెలల ఆర్థిక ప్రయోజనాలు నష్టపోయిన తీరు, మిగిలిన బకాయిలు రాని అనుభవంతోనైనా వెంటనే మధ్యంతర భృతి సాధించుకోవడంతోపాటు పీఆర్సీ కమిటీ వేసేలా ఒత్తిడి తేవాల్సి ఉంది. అధికారంలో ఎవరు ఉన్నా వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ ఉద్యోగుల హక్కులకు భంగం కలిగిస్తున్న తీరు ఈ మధ్య ఎక్కువ అవుతుందని సగటు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆవేదన



చెందుతూ, ఉద్యోగ సంఘాల నాయకులపై గుర్రుగా ఉన్నారు. గత కాలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకుల నిస్వార్థ సేవ, పోరాటాలు, త్యాగాల వల్ల సాధించుకున్న హక్కులు ఒక్కొక్కటిగా సంఘాల నాయకులు ఉదాసీన వైఖరి మూలంగా కోల్పోవలసి వస్తుందంటూ ఆవేదన చెందుతున్నారు. సంఘ నాయకులుగా, ఎమ్మెల్సీలుగా బాధ్యతల్లో ఉన్నవారు, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిన వాళ్లు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉద్యోగ ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని, పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను పణంగా పెట్టడం చూస్తుంటే బాధగా ఉందని పెన్షనర్లు, అనుభవజ్ఞులు నిర్ఘాంతపోతున్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పాలన కాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల వ్యతిరేక విధానాలకు పాల్పడినప్పుడు ఉమ్మడి ఉద్యమం చేసి సమ్మెకు పిలుపు నిచ్చి న్యాయమైన హక్కులను సాధించుకున్నారు. సమస్యలను పరిష్కరించుకున్నారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీకాలంలో వారు అదేవిధంగా వ్యవహరిస్తే అదే తీరుగా ఉమ్మడి ఐక్యకార్యాచరణతో హక్కులను సాధించుకున్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదని, మరువలేనిదని నాడు పలికిన ఉద్యమ నాయకులే నేడు పాలకులైన వేళ కూడా ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను చూస్తుంటిమి కదా అని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఒక్కతాటిపైకి వచ్చి ఉమ్మడి కార్యాచరణతో సాగాల్సిన సమయంలో మీనమేషాలు లెక్కిస్తూ ఉదాసీనంగా ఉన్నారు. ఒకవైపు ప్రజాసేవ పేరుతో ఐదేళ్లు పాలకులైన వారికి పెన్షన్లు, మరోవైపు 30 సంవత్సరాల పైబడి ఉద్యోగ సేవలు అందించిన వారికి నో పెన్షన్ ఇదేనా ఫ్రెండ్లీ ప్రభుత్వమంటే? రేపో మాపో పిఆర్సీ, ఐఆర్ ప్రకటన అనే లీకులు ఇస్తూ కాలం వెళ్లదీస్తుంది నిజం కాదా? రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి. పిఆర్సీ కమిటీ వేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్‌ను రద్దు చేయడంలో ద్వంద్వ నీతిని వీడాలి. ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి. గత ఒప్పందంలోని పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి. బదలీలు, పదోన్నతులు, హెల్త్‌కార్డులు, ఇలా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్న వేళ ఇన్నాళ్ల ఉద్యోగులు, ఉపాధ్యాయుల బాధ్యతాయుతమైన సేవల మూలంగా ప్రభుత్వాలని పేరు ప్రతిష్టలు, అవార్డులు వచ్చాయని మాటలు చెప్పడమే కాకుండా ఎన్నికలు సమీపిస్తున్న వేళ అన్ని సమస్యలు పరిష్కరించేలా వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలి. అవి కార్యరూపం దాల్చాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులను ప్రజల నుండి వేరు చేసేలా దేశంలోనే ఎక్కువగా జీతాలు ఇస్తున్నామనే ప్రచారం ప్రభుత్వాలకు ఏమాత్రం మంచిదికాదు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఎమ్మెల్సీలు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపాలి. పాలకులు బేషజాలకు పోకుండా వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి ధర్నాలు, ర్యాలీలకు పోకుండా చర్చల ద్వారా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన కనీస బాధ్యతను పాలకులకు మరువరాదు. ఫ్రెండ్లీ గవర్నమెంటే కదా మరి ఎందుకు ఇంకా ఆలస్యం. ●

# ఓటర్ల ఇంటింటి సర్వే వేగవంతం

## వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఆదేశం



ఎ కొండూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో బుధవారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, డిఆర్‌వో మోహన్‌రావులు నిర్వహించిన విసి కాన్ఫరెన్స్‌లో ఎండిపివో రవికాంత్ తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, ఎంఇవో-2 కేశవరావు హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ బి.దాసు పాల్గొన్నారు. ఈ విసి కాన్ఫరన్స్‌లో నాడు - నేడు పనులపై అలాగే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్ల లిస్టుల జాబితా గురించి బిఎల్‌ఓ'ల ఇంటింటి సర్వే గృహ నిర్మాణం మంజూరుల తదితర పనుల పురోగతిపై కలెక్టర్ ఢిల్లీరావు, డిఆర్‌వో మోహన్‌రావులు ఈ విసిలో మండల స్థాయిలో పాల్గొన్న అధికారులతో సమీక్షించారు.



పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ఆన్ ట్రాన్స్‌పోర్ట్స్ టూరిజం అండ్ కల్చరల్ చైర్మన్‌గా నియమితులైన వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు వేణుంబాక విజయసాయిరెడ్డిని తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ (అమరావతి-ప్రభాతవార్త ప్రతినిధి)

# ఇసుక, మద్యం మాఫియా చేతుల్లో ఎపి : 'ప్రత్తిపాటి' విమర్శ



చిలకలూరిపేట,ఆగసు ట 30,ప్రభాతవార్త: జగన్ పాలనలో రాష్ట్రంలో పోలీస్ అరెస్టల రాజ్యం నడుస్తుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం ప్రత్తిపాటి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ అరాచకం బ్రిటీష్ రోజులకంటే దారుణంగా ఉందని ఇలాంటి వారికి ప్రజాస్వామ్యంలో చోటులేదని ప్రత్తిపాటి అన్నారు. సిఎం జగన్‌కు రాజ్యాంగం అంటే కనీసం గౌరవం లేదని, పౌరహక్కులను పీడించుకుతింటున్నారని ఘాటు వా ్యఖ్యలు చేశారు. వైసిపి ప్రభుత్వాన్ని విమర్శించినా లేదా ప్రశ ్నించినా, విపక్షాలు ఏమైనా నిరసన కార్యక్రమం చేపట్టినా మహాపాపమన్నట్లు పోలీసులు ప్రతిపక్ష నేతల తలుపులు తడుతున్నారని, గృహనిర్భంధాలు, అరెస్టలతో విరుచుకుపడుతున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ధన,మాన,ప్రాణాలకు రక్షణగా ఉండవలసిన డిజిపి ముఖ్యమంత్రిని మించిన నియంతలా ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఇసుక సత్యాగ్రహంలో భాగంగా విజయవాడ డిఎంజీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా టిడిపి నేతలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్రంలో ఇసుక మాఫియా చెలరేగిపోతున్నా కనీసం పిర్యాదు చేయటానికి కూడా అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా అతావుల్లా బాబా చాంద్‌కెతేరా ఫరీద్ మస్తాన్ జయంతి

ఎ కొండూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె బాగ్దాద్ షరీఫ్‌లో నఖీబుల్ ఔలియా హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా (ర.అ) వారి చాంద్ కె తేరా ఘనమైన రోజును పురస్కరించుకొని,



అలాగే కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని పెదకర అగ్రహారంలో వేంచేసి ఉన్న బాబా ఫరీద్ మస్తాన్ ఔలియా వారి 122వ జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని చాంద్‌కె ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్, బాబె - ఎ - బాగ్దాద్ షరీఫ్‌లో నఖీబుల్ ఔలియా అలుపెరుగని అన్నదాత హజరత్ ముమమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా వారి దివ్య ఆశీస్సులతో పీఠాధిపతి పీర్‌జాదా, ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ తాజ్ ఖాదరీ కేక్ కట్‌చేసి కులమతాలకతీతంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాస్తు శిల్పి దైవజ్ఞ జిఎం జాఫర్ షరీఫ్ యేరువ వెంకటేశ్వరరావు (పెనుగంచిప్రోలు) బొగ్దాద్, తాజ్ ఖాదర్ బాబు, భుట్టో బాబు, గౌస్, షౌకత్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు అతావుల్లా బాబా దర్గాను సందర్శించి ప్రత్యేక దువా నిర్వహించి బాబా వారి దివ్యవ ఆశీస్సులు పొందారు.

# మెన్ ఆఫ్ ప్లాటినం కొత్త అధ్యాయం

విజయవాడ, ఆగస్టు 30,ప్రభాతవార్త: ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ ఇండియాస్ మెన్ ఆఫ్ ప్లాటినం కొత్త అధ్యాయాన్ని పరిచయం చేసింది. బ్రాండ్ ప్రముఖ క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్‌ను నూతన ప్రచారానికి ఎన్నుకుని, ప్లాటినం అంటే శాశ్వితమైన అరుదైన లక్షణాలకు అద్ద పడుతూ డిజిటల్ ఫిల్మ్‌ల్లో సూర్యకుమార్ యాదవ్ అనే సిరీస్‌తో ఆయన జీవితంలో మైలురాళ్లు అందరికీ సుపరిచితమయ్యాయి.

# యువగళంకు సంఘీభావంగా నేడు పాదయాత్ర

ఎ కొండూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎ కొండూరు మండలం కంభంపాడు పట్టణం నుండి ఈ నెల 31 (గురువారం) సాయంత్రం 4 గంటలకు ఎ కొండూరు వరకు టిడిపి శ్రేణులతో కార్యకర్తలతో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్‌రాజు బుధవారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ పాదయాత్రలో తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శావల దేవదత్ తిరువూరు ఎ కొండూరు గంపలగూడెం విసన్నపేట మండలాల పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొంటారని వీరు తెలిపారు. కావున టిడిపి కుటుంబ సభ్యులు గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీల కన్వీనర్లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు మహిళలు యువత పార్టీ సీనియర్ నాయకులు అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు విరివిగా పాల్గొని ఈ పాదయాత్రను జయప్రదం చేయాలని కృష్ణారెడ్డి, డేవిడ్‌రాజు ఈ సమావేశంలో కోరారు.





# గుంటూరు యార్డుకు 29వేలకు పైగా మిర్చిబస్తాల రాక



గుంటూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 29,650 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 28,270బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 11,048 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.9,500 నుంచి 23,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.12,000నుంచి 20000 వరకు, 273 నంబర్ రకం రూ.12,000 నుంచి రూ.20,000 వరకు, 341 నంబర్ రకం రూ.10,000 నుంచి 22,000 వరకు, తేజ రకం రూ.9,500నుంచి రూ.24,300వరకు, బాడిగి రూ.10,000 నుంచి 25,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.14,500 వరకు ధరపలికింది.

# విజయవాడ వార్త





రక్షా బంధన్ సందర్భంగా మంత్రి విడదల రజనీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాఖీ కట్టి స్వీట్లు తిన్పించారు. అనంతరం మంచి రజనీని సిఎం ఆశీర్వదించారు. (చిలకలూరిపేట-ప్రభాతవార్త)

# వ్యవసాయ సంక్షోభం సామాజిక సంక్షోభంగా రూపాంతరం

## - రామన్ మెగసెసే అవార్డు గ్రహీత డాక్టర్ పి.సాయినాథ్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు30, ప్రభాతవార్త: భారతదేశంలో ఎన్నో స ంక్షోభాలను చూశామని ప్రస్తుతం ఉన్న సామాజిక సంక్షోభం నుంచి విముక్తి పాలసీలు రావాలని రామన్ మెగసెసే అవారు ్డ గ్రహీత డాక్టర్ పాలగుమ్మి సాయినాథ్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుధవారం ఆయన రచించిన ఆఖరియోధులు (స్వాతంత్ర్య పోరాట పదాతి సైనికులు) అనే పుస్తకాన్ని యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఫ్యాకల్టీతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో సాయినాథ్ మాట్లాడారు. 75ఏళ్ళ స్వతంత్ర్య భారత్ నేడు ఆజాదీకా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటుందన్నారు. అయితే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని దేశ సేవలో ఉన్న వారు, ప్రస్తుతం జీవించి ఉన్న వారికి ఈ అమృత్ మహోత్సవ్‌లో గుర్తింపు దక్కకపోవడం బాధాకరమన్నారు. వారి గురించి ఒక్క ఫోటోగానీ, వ్యాసంగానీ అమృత్ మహోత్సవ్ వెబ్‌లో లేకపోవడం విచారకరమన్నారు. ఆక్రమంలోనే ఆఖరి యోధులు పేరుతో లివింగ్




ఫ్రీడమ్ ఫైటర్స్ గురించి పుస్తకం రచించినట్లు పేర్కొన్నారు. ఈ పుస్తకంలో దేశానికి సేవచేసిన రైతులు, కూలీలు, వంటమనుషులు, కార్పెంటర్స్, మహిళల పాత్రలను పొందుపర్చామన్నారు. రైతుల సమస్యల మీద, వారి సంక్షేమం కోసం అధ్యయన కమిటీని వేసి దేశానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రోల్‌మోడల్‌గా నిలుస్తుందన్నారు. సాంకేతిక ప్రగతితో పాటు ప్రజల సమ్మిళిత, సంతులిత అభివృద్ధి మాత్రమే నిజమైన మానవ వికాసానికి ప్రతీక అన్నారు. ప్రపంచ దేశాల చారిత్రక సత్యాలను భావితరాలకు తెలియచేయాల్సి ఆవశ్యకత ఉందన్నారు. సైద్ధాంతిక ఆరోపణలు, నూతన ప్రతిపాదనలు లేకుండా ఉన్నది ఉన్నట్లుగా భావితరాలకు చూపాలని సూచించారు. మీడియా రంగం గ్రామీణ సమస్యల పరిష్కారంపై, రైతుల సంక్షేమం కోసం కృషిచేస్తే అనుకున్న లక్ష్యాలు సాధించి సమాజ సంక్షోభం నుంచి విముక్తి కలిగే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఎందుకంటే 2010లో వచ్చిన వ్యవసాయ సంక్షోభం నేడు రూపాంతరం చెందిందని వివరించారు. వ్యవసాయ రంగంలో వినూత్న సంస్కరణలు తీసుకొచ్చిన స్వామినాథన్ కమిటీ నివేధికలను అప్పటి యూపిఏ, నేటి ఎన్‌డిఏలు భూస్థాపితం చేశాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు 90శాతం కార్పోరేట్ కబంద హస్తాల్లో ఉన్నాయని వాపోయారు. దీంతో వ్యవసాయం చేసే రైతులు పెట్టుబడితోనే సగం అప్పులపాలైతున్నారన్నారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్‌చైర్మన్ ఎంవివైఎస్.నాగిరెడ్డి మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం సంక్షోభంలో లేదని, రైతు మాత్రమే సంక్షోభంలో ఉన్నారన్నారు. వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గ్రామీణ విశ్వవిద్యాలయం నుంచి గ్లోబల్ యూనివర్సిటీగా రూపాంతరం చెందుతుందన్నారు. రెక్టార్ పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, ప్రిన్సిపాల్స్ పి. సిద్దయ్య, ఇ.శ్రీనివాసరెడ్డి, గంగాధరరావు, ఆర్‌టిఐ కమీషనర్ శామ్యూల్ జొనాథన్, జర్నలిజం విభాగాధిపతి డా॥జి.అనిత, సిడిఇ డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, విభాగాధిపతులు, కోఆర్డినేటర్లు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

బాపట్ల ఆగస్టు30,ప్రభాతవార్త : అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. అభివృద్ధి పనుల పురోగతిపై మండల స్థాయి అధికారులతో బుదవారం స్థానిక కలెక్టర్ నుంచి వీక్షణా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా జిల్లాలో 1356 పనులు మంజూరు అయ్యాయన్నారు. అ పనుల కొసం రూ.57.22 కోట్లు నిధులు జిల్లాకు వచ్చాయన్నారు. ఇప్పటి వరకు 323 పనులు పూర్తి కాగా 96 పనులు మొదలు కాకపొవడం ఎమిటని అధికారులను నిలదీశారు. మిగిలన పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలన్నారు. సామాజిక భద్రత ఫించన్లు జిల్లాకు నూతనంగా 5150 మంజూరు అయ్యాయన్నారు. వాటిని లబ్ధిదారులకు పంపిణి చేసేలా



ఎంపిడివోలు పర్యవేక్షించాలన్నారు. వృద్దులు ,శాస్వతంగా వలసలు వెల్లిన వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించే సమయంలో పున: పరిశీలన చేయాలని తహశీల్దార్‌లను అదేశించారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరించి ఫామ్-7 ఉన్నవాటినే తొలగించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియ జిల్లాలో పర్యవేక్షించడానికి జాయింట్ కలెక్టర్ జిల్లా రెవిన్యూ అదికారిణి ని,కలెక్టరేట్ ఏవోలను ప్రత్యేక అధికారులుగా నియమించామన్నారు. రా ష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న డిజిటల్ లైబ్రేరిల నిర్మాణాలకు ఒక్కొక్క పంచాయితిలో 5 సెంట్ల భూమిని గుర్తించాలని తహశీల్దా ్దలకు సూచించారు. జగనన్న కాలనీల్లో వెలుసుబాటు ఉన్న పక్కా గృహాలకు ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ఇప్పటికే 2900 ఇంకుడు గుంతలు మంజూరు అయ్యాయన్నారు. 1300 ఇంకుడు గుంతలు నిర్మానం జరుగుతున్నాయన్నారు. మిగలిన 1600లకు పంచాయితీల్లో అనుమతులు తీసుకోవాలన్నారు.ఉపాది హామీ పథకం కింద 6249 పక్కా గృహాల అనుభందంగా వ్యక్తిగత మరుగుదోడ్లు నిర్మించాలన్నారు. జగనన్న కాలనీల్లో భూమి చదును అభివృద్ధి పనులు 10 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. వేమూరు సంతమాగులూరు,బల్లికురవ,పంగులూరు,చీరాల అద్దంకి ,రేపల్లే మండలాల్లో పక్కా గృహ నిర్మానాలలలో పురోగతి లేదన్నారు. అ ప్రాంతాల్లోని సచివాల అసిస్టేంట్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. పునాదికి దిగువ స్థాయిలో రేపల్లే మండలంలో 1134 పక్కా గృహాల నిర్మాణం పెండ్డింగ్‌లో ఉన్నాయన్నారు. మార్టూరులో 815,బాపట్లలో 1500 ఉండటం ఏమిటని సంబందిత శాఖల అదికారులకు ,ఇంజనీర్‌లు,ఇంజనీర్ అసిస్టేంట్‌లను ఆయన నిలదీసారు.మండలాల్లోని అధకారులు పనిచేస్తున్నారా, నిద్రిస్తున్నారా అని ప్రశ్నించారు. పనులలో పురోగతి లేకపోతే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జెసి సిహెచ్ శ్రీధర్,డిఆర్‌వో కె.లక్ష్మిశివజ్యోతి,గృహనిర్మాన శాఖ అదికారి ప్రసాద్,సిపివో భరత్,డిఆర్‌డిఏ పిడి అర్జున్‌రావు,ఆర్‌డివోలు,మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు తొలి టీకా: డాక్టర్ శాంతిశ్రీ

## - మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్ట్30, ప్రభాతవార్త: తల్లిపాలు పోషకాల ఘని అని మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.వి.శాంతిశ్రీ అన్నారు. వర్సిటీ ఆధ్వర్యంలో కాజా గ్రామంలో మంగళగిరి ఐసిడిఎస్ సెక్టార్‌లోని అంగన్‌వాడీ టీచర్‌లకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతిశ్రీ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు తొలి



టీకా అని, పుట్టిన బిడ్డలకు తల్లిపాల ఆవశ్యకత మెండుగా ఉంటుందన్నారు. తల్లిపాలు కలియుగ అమృతంగా భావిస్తారన్నారు. తల్లి, బిడ ్డ ఆరోగ్యానికి తల్లిపాలు దోహదం చేస్తాయన్నారు. తల్లికి బిడ్డకు ఒక ఆత్మీయ అనుబందం ఏర్పడటానికి తల్లిపాలు భాగం అవుతాయన్నారు. తల్లిపాలలో యాంటీబాడీస్ ఎక్కువగా ఉంటాయన్నారు. తద్వార వ్యాధులు దరిచేరకుండ రక్షణ ఇస్తాయన్నారు. శిశువు ఆరోగ్యకరమైన బరువు మాత్రమే పెరిగేలా చేస్తాయన్నారు. జీర్ణాశయంలో మంచి బాక్టీరియా పెరుగుదలకు, ఊబకాయం నిరోదానికి, మెదడు పెరుగుదలకు దోహదంచేస్తాయన్నారు. తల్లికి బ్రెస్ట్ క్యాన్స ర్ రాకుండా కాపాడుతుందన్నారు. శిశువు పుట్టగానే ముర్రుపాలు పట్టాలని, ఇవి బిడ్డకు ఎంతో మేలు చేస్తాయన్నారు. వ్యాది నిరోదానికి, తల్లిపాలు దోహదపడతాయన్నారు. కనీసం ఏడాది వయస్సు వరకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. ఆవిధంగా అంగన్‌వాడీలు గ్రామాల్లో ఉన్న గర్భిణులకు, బాలింతలకు అవగాహన పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం సిబ్బంది డాక్టర్ చుక్కా జ్యోతి, షరీఫ్ , బ్రహ్మారెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంగళగిరి సెక్టార్-2 జి.వేణుకుమారి, మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# సాగు ప్రశ్నార్థకమే.!

కారంపూడి, ఆగస్టు 30 ప్రభాతవార్తః ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలలు గడుస్తున్నప్పటికీ పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. సరైన వర్షాభావ పరిస్థితులు లేకపోవడంతో రైతులు చినుకు కోసం ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారు. జూన్ నెలలోనే రుతుపవనాలు వస్తున్నాయని చెప్పిన వాతావరణ శాఖాధికారులు అవి కూడా మాయమైపోయాయి. ఈ యేడాది పంటలసాగు ఎలా అన్నది రైతులు చర్చించుకుంటున్నారు. గతంలో పంటలపై తీసుకున్న రుణాలు ఎలా కట్టాలనే ఆలోచనలో పడ్డారు. మండలంలో 29 వేల హెక్టార్ల సాగు భూమి ఉంది. ఇప్పటికీ రైతులు బోర్ల కింద 3300 హెక్టార్లలో మాత్రమే పత్తి, కంది, మిర్చి పంటలు సాగు ఊహించిన రైతులకు వరుణుడు ఆగ్రహిస్తున్నాడు. పంటలపై ఆధారపడి ఉన్న సన్న, చిన్నకారు రైతులు ఏం చేయాలో అర్థంకాని పరిస్థితిలో ఉన్నారు. సాగర్ కుడి కాలువ నుంచి ప్రతి యేడాది జూలై, ఆగస్టు మాసాల్లో జల వనరుల శాఖాధికారులు సాగు నీటిని విడుదల చేసే వారు. సాగర్ ఆయకట్టులో ఉన్న 11,14,614 ఎకరాల భూమి సాగులో ఉంది. వరి పంటపై ఎక్కువగా రైతులు దృష్టి పెట్టేవారు. యేటా రెండు పంటలను ఆసగు చేసుకునే రైతులు ఈ యేడాది ఆ అవకాశం కూడా లేకుండా పోయింది. సెప్టెంబర్ మాసం వస్తున్నా సాగర్ కుడి కాలువ ద్వారా సాగునీరు లేకుండా పోయింది. పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని


## అనుకూలించని వర్షాభావ పరిస్థితులు
## అడుగంటుతున్న భూగర్భ జలాలు
## సాగునీటి ఊసే లేదు!



చేశారు. మండుతున్న ఎండలకు బోర్లలో కూడా నీరు రాక భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు వేసుకున్న పత్తి పంటకు బోర్లలో ఉన్న కొద్దిగొప్ప నీరు ఉపయోగించుకుంటున్నారు. ఖరీఫ్ ప్రారంభంతోనే రైతులు తమ పొలాలను దుక్కుకొని పంటల సాగుకు సిద్ధమయ్యారు. కొద్దిగొప్ప పడిన వర్షానికి పొలాలను పంటలు వేసుకునేందుకు అనుకూలంగా చేసుకున్నారు. మరికొందరు రైతులు పత్తి, కంది విత్తనాలు నాటుకోగా, వర్షం లేని కారణంగా అవి మొలకెత్తకుండా పోయాయి. పంటలు పండకపోతే పరిస్థితి ఏమిటని రైతులు ఆలోచనలో పడ్డారు. వర్షాలు సానుకూలంగా ఉంటాయని రైతులు సాగునీటి కోసం ఎదురుచూపులు చూస్తున్నా ప్రస్తుతం సాగర్ జలాశయంలో 522.4 అడుగులు నీరు మాత్రమే ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. జలాశయంలో సరిపడా నీరు లేకపోవడం, ఎగువున ఉన్న శ్రీశైలం, జూరాల జలాశయాల నుంచి కూడా నీరు రాకపోవడంతో నీటిని జలవనరుల శాఖాధికారులు విడుదల చేయడం లేదు. తాగునీటి అవసరాల కోసం మాత్రమే 6 టీఎంసీల నీరు గత కొద్ది రోజుల క్రితం విడుదల చేశారు. ఏది ఏమైనప్పటికీ ఈ యేడాది రైతుల పరిస్థితి అధ్వాన్నంగా మారే అవకాశాలున్నాయని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 'కళాశాల మైదానంలో మట్టి అక్రమ తవ్వకాలు'

ఎ కొండూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ అధికారుల అనుమతులు లేకుండా గ్రౌండ్‌లో మట్టి తవ్వకాలు



జరిపించడం ఏంటని ప్రజాప్రతినిధులు విమర్శిస్తున్నారు. ఈ కళాశాలకు కొద్ది దూరం లో ఉన్న గ్రౌండ్‌లోని మట్టిని జెసిబి ద్వారా తవ్వించి ట్రాక్టర్ల ద్వారా మట్టి తరలించడం ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకమని అన్నారు. అక్రమంగా మట్టి తరలించటంపై ఉన్నతాధికారులు దృష్టిసారించి కారకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మొబిల్ సరికొత్త క్యాంపైన్

విజయవాడ, ఆగస్టు 30,ప్రభాతవార్త: మొబిల్ సరికొత్త క్యాంపైన్‌ను లాంచ్ చేసింది. ఇంజను ఆయిల్ ట్రక్కులకు సహాయపడటమే లక్ష్యంగా పేర్కొంది.ఇంజనాయిల్ ఎంపికను సరళతరం చేయడం, లూబ్రికెంట్స్‌ను విస్తృత స్థాయిలో పరిచయం చేయటంపై దృష్టి పెట్టినట్టు సంస్థ ప్రకటించింది

## గిడుగు రామమూర్తి జయంతి వేళ ఆళ్ళకు సత్కారం

**తెనాలి, ఆగస్టు 30, ప్రభాత వార్త :** వ్యవహారిక భాషగా తెలుగు భాషను తగు గుర్తింపు తెచ్చే అంశంలో విశేష కృషి చేసిన గిడుగు రామమూర్తి సేవలను స్మరించుకుంటూ ఆయన జయంతి వేళ ప్రముఖ కవి ఆళ్ళ నాగేశ్వరరావును ఆర్టీసీ ఉద్యోగ సంఘ నాయకులు అధికారులు ఘనంగా సత్కరించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెనాలికి చెందిన గుంటూరు 2 డిపో ఆర్టీసీ కండక్టర్ సాహితీ వేత్త తెలుగు భాషా వికాసానికి తన వంతు కృషి చేస్తున్న రాష్ట్రీయ ప్రతిభా పురస్కార గ్రహీత, ప్రముఖ కవి ఆళ్ళ నాగేశ్వరరావును బుధవారం జిల్లా ప్రజారవాణా అధికారి ఎం.రవికాంత్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి పరంగా ఆర్టీసీ కండక్టర్‌గా పని చేస్తూ, ప్రవృత్తిపరంగా సాహితీ రచనలు చేస్తూ రోజుకు వచన కవితను వ్రాస్తూ సాహితీ కళామ్మతల్లికి నైవేద్యంగా సమర్పిస్తున్నారు. జీవిత ఉత్తరప్రదేశ్ లక్నో ప్రాంతానికి చెందిన వర్లి వెల్ఫేర్ సంస్థ ద్వారా రాష్ట్రీయ ప్రతిభా పురస్కారం 2023ను పొందడం ఆనందించ దగ్గ అంశమని ఇది ప్రజారవాణా సంస్థకు గర్వకారణమని భవిష్యత్‌లో ఆళ్ళ నాగేశ్వరరావు మరెన్నో అవార్డులు అందుకోవాలని సంస్థకు మరింత కీర్తి ప్రతిష్టలు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిఐఎంఎ ఎస్.శ్రీనివాసరావు, పి.ఓ.మాలతి, ఎ.పవన్, గుంటూరు 2 డిపో మేనేజర్ షేక్ అబ్దుల్ సలాం, గుంటూరు 1 డిపో మేనేజర్ ఎ.శివరామకృష్ణ, సూపర్‌వైజర్లు, కార్మికులు పాల్గొన్నారు.



## కొలకలూరులో 7వ రోజు కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం

**తెనాలి, ఆగస్టు 30, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్న తీరును ప్రజాప్రతినిధులు తెలుసుకుని వారికి అవసరమైన మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి తెచ్చే విధంగా ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మండలంలోని కొలకలూరు గ్రామంలో బుధవారం 7వ రోజూ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆయన ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, మండల వైఎస్ ఎంపిపి కోడూరి స్వప్నరమేష్, ఎంపిటిసి 1 దొమపాటి నాగదేవిక, ఎంపిటిసి 2 కాళెట్టి ఫణికుమార్, ఎంపిటిసి 4 చెక్కా సీతమ్మ, వైఎస్ఆర్‌సిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల వెంట రాగా ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబంలో ప్రభుత్వం ద్వారా లబ్దిపొందుతున్న సంక్షేమ పథకాలు, ఆయా వార్డుల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తెలుసుకున్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరువ చేసిన సేవలను ఎమ్మెల్యే శివకుమార్ ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో తెనాలి మండలంలోని కొలకలూరు గ్రామానికి ఇచ్చిన ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వైసిపి నాయకులు, గ్రామస్థాయి వైసిపి నాయకులు, పలువురు అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రిజిస్ట్రేషన్ రంగాన్ని నమ్ముకున్న వారి పొట్ట కొట్టకండి

### కార్డు 2.0 రిజిస్ట్రేషన్ తీరుపై నిరసనలు

**తెనాలి, ఆగస్టు 30, ప్రభాత వార్త :** సిపిలో స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ కొత్త సాఫ్టువేరు తీసుకువస్తుంది దీనిపేరు 2.0కంప్యూటర్ ఎయిడెడ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (కార్డు)సాఫ్టువేరు అభివృద్ధి చేసి కార్డు ప్రైమ్ సాఫ్ట్ వేర్ 2.0వర్షన్ తీసుకురావడం ద్వారా ఆ రంగాన్ని ఆధారంగా చేసుకుని జీవిస్తున్న ఎంతో మంది పొట్టకొట్టడం ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని స్టాంపు వెండర్లు, డాక్యుమెంటు రైటర్లు, డిటిపి ఆపరేటర్లు వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ తమ ఆందోళనను బుధవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ వజ్జల రామలింగాచారి, సిద్ధం అంజనేయులు మాట్లాడుతూ సదరు అంశం వల్ల ఎంతో మంది రిజిస్ట్రేషన్ శాఖలను నమ్ముకుని ఉపాధి అవకాశాలు పొందుతున్న వారికి నిరాశే మిగులుతుందని, వారి పొట్టకొట్టే విధానం పట్ల ప్రభుత్వం మరోసారి పరిశీలించాలని, ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ జరిగితే సాఫ్టుకాపీ తప్ప మాన్యువల్ అవకాశం ఉండవన్నారు.ఈ విషయంపై ప్రభుత్వం పునఃపరిశీలించి ఈ రంగంపై ఆధారపడిన డాక్యుమెంట్ రైటర్లు, వెండర్లు, డిటిపి ఆపరేటర్లు వారి సహాయ కుటుంబాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పేరయ్య, నందిరాజు రాంబాబు, గ్రంధి రాంబాబు, యార్లగడ్డ రవికుమార్, షేక్ ఆలీ, ద్వారకా శ్రీను పాల్గొన్నారు.



## టిడిపి ఆడపడుచూ పెళ్ళికి పెన్నిధిగా ఆలపాటి పెళ్ళి కానుక

**తెనాలి, ఆగస్టు 30, ప్రభాత వార్త :** రాజకీయ రంగంలో విలువలకు ప్రాధాన్యం ఇస్తూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించే మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేదింటి ఆడపడుచుల పెళ్ళికి పెన్నిధిగా ఆలపాటి పెళ్ళి కానుకను అందిస్తున్న తీరు గతంలో ఎన్నడూ ఈ ప్రాంతంలో ఏ నాయకుడు అందించని విధంగా అందిస్తున్న సేవ పట్ల ప్రజల్లో సానుకూల స్పందన లభిస్తుంది. ఈ సంవత్సరం జూన్ నెలలో ప్రారంభమైన ఆలపాటి పెళ్ళి కానుక కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 29,32,33వార్డుల్లోపెళ్లి కుమార్తెలకు పెళ్లి కానుక అందించారు. ఇస్మాయిల్ భవనమ్మ, కనగవరపు కౌసల్య, చట్టు భార్గవిల వివాహాల సందర్భంగా ఆ ముగ్గురికి ఆలపాటి పెళ్ళి కానుకను స్థానిక టిడిపి నాయకులు తాతినేటి బుజ్జి, బీరసాని తో అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ నాయకులు, ఆయా వార్డుల స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## టిడిపి కార్యాలయంలో పరిటాలకు ఘన నివాళి

**తెనాలి, ఆగస్టు 30, ప్రభాత వార్త :** సమాజం పట్ల బాధ్యతగా ఎన్నో సామాజిక సేవలకు ప్రాధాన్యత కల్పించిన నేతగా పరిటాల రవీంద్ర ప్రజల హృదయాల్లో చిరంజీవిగా నిలిచిపోయారని ఆయన అందించిన సేవలు నిరుపమానమని తెలుగుదేశం పార్టీ నాయకులు పరిటాల జయంతిని పురస్కరించుకుని బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ పరిటాల రవి పార్టీకి అందించిన సేవలు, అదే విధంగా ప్రజల్లో పేద వర్గాలకు అందించిన సేవలు నిరుపమానమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, మహ్మద్ ఖుద్దూస్, రావి చిన్న, మామిడాల హరిప్రసాద్, రావితేజ, బాలాజీ, కల్లూరి గోపి, జొన్నాదు మహేష్, ఈదర శ్రీను, కుదరవల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అవగాహన...లో గిడుగు రామ్మూర్తి జయంతి

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** గిడుగు రామ్మూర్తి నిర్వహించిన తెలుగు వ్యవహారిక భాషోద్యమం వల్లనే ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యవహారిక భాషలో కొనసాగి అందరికీ అందుబాటులోనికి వచ్చిందని అవగాహన సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సాహితీవేత్తలు, కవులు, కళాకారులు గిడుగుకి నివాళులర్పించారు. స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో గిడుగు రామ్మూర్తి జయంతి, తెలుగుభాషా దినోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త ముప్పాళ్ళ వి.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ గ్రాంధికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోనికి తీసుకొచ్చి, నిత్యా వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్ని వీలునూ తెలియజెప్పిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి అన్నారు. రచయిత్రి ఏవికే సుజాత మాట్లాడుతూ తెలుగు భాషా సోయగం చూసి తన్మయులు కానివారుండరని, తెలుగు భాషలో ఉన్నన్ని సాహితీ ప్రక్రియలు మరే భాషలో లేవన్నారు. ఈ సందర్భంగా పాడనా తెలుగుపాట అంటూ గాయనీ గాయకులు రాజశేఖర్, పోతురాజు, భాగ్యలక్ష్మి, కమలకుమారి, నారాయణలు పాడినపాటలు అందర్ని అలరించాయి.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## ఓటర్ల సవరణజాబితా పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

**బాపట్ల ఆగస్టు30, ప్రభాతవార్త :** ఓటర్ల సవరణ జాబితా పక్కాగా రూపొందించడానికి పారదర్శకంగా ప్రక్రియ చెపట్టామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్థానిక కలెక్టర్ చాంబర్‌లో బుధవారం వివిధ రాజకీయ పార్టీలతో ఓటర్ల జాబితా ప్రక్రియ పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మృతులు, శాస్వత వలసలు వెల్లిన వారిని తొలగించే ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్ల సవరణ జాబితా కోరకు 5లక్షల29వేల651 గృహాలను సర్వే చేశామన్నారు. ఓట్ల తొలగింపు కోసం వచ్చిన 28925 దరఖాస్తులను పరిశీలించే ప్రక్రియ ప్రారంబమైందన్నారు. ఇప్పటి వరకు మృతులు, శాస్వత వలసలు వెల్లినట్లు 4494 మంది దరఖాస్తులు, వాటి ధృవీకరణ పత్రాలను పరిశీలించి నిర్ధారించామన్నారు. 1195 దరఖాస్తులను అర్హతమైనవిగా గుర్తించామనా ్నరు. నూతనంగా ఓటు హొక్కు పొందడానికి 30722 దరఖాస్తులు రాగా 17827 దరఖాస్తులు అర్హత ఉన్నట్లు గుర్తించామన్నారు. 2785 దరఖాస్తులను తీరస్కరించామన్నారు. అదే విధంగా మార్పులు చెర్పుల కోసం వచ్చిన 29574 దరఖాస్తులలో 1241 తిరస్కరించామన్నారు. 18586 దరఖాస్తులు అర్హత ఉన్నట్లుగా నిర్ధారించామన్నారు. ఓట్ల సరవణ జాబితా పక్కాగా రూపొందించడానికి పారదర్శకంగా ప్రక్రియ చెపట్టామన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను రాజకీయ పార్టీ నాయకులు కలెక్టర దృష్టికి తెచ్చామన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌వో కె.లక్ష్మి శివజ్యోతి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఆడపిల్లలను కాపాడుకుందాం....ఎస్ఎఫ్ఐ పిలుపు

**బాపట్ల ఆగస్టు30, ప్రభాతవార్త :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ బాలికల టీమ్ అద్వర్యంలో రాఖీ పండుగ సందర్భంగా బుధవారం పి.రంజిత్‌బాషకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ రాఖీ అంటే అన్నా చెల్లిల్ల అనుభందానికి ప్రతీక అని అన్నారు. డ్రగ్స్ నిర్మూమూలన కై ప్రతిజ్ఞ చేద్దా అడపిల్లలను కాపాడుకుందా అనే నినాధంతో రాఖీ పండుగను జరుపుకుంటున్నామన్నారు. సమాజంలో అడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలకు డ్రగ్స్ ప్రధాన కారణమన్నారు. డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం విఫలమైందన్నారు. రా ష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చట్టాలతో మద్యాన్ని నిషేదించి అడపిల్లలను కాపాపడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థినులు పాల్గొన్నారు.



## విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రజలు సద్వినియోగించుకోవాలి

### ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర, అగష్టు 30 ప్రభాతవార్త:** విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా గ్రామ స్థాయిలో 12 రకాల వైద్యసేవలు అందిస్తున్నారని, కావున పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించ ుకోవాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని దంతలూరులో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నాడు..నేడు ద్వారా ప్రభుత్వ వైద్యశాలలను మరింత అభివృద్ధి చేస్తుందన్నారు. పేదలకు మెరుగైన వైద్యంఅందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, సర్పంచ్ జ్యోతుల భాగ్యమ్మ, వేమూరు దీనమ్మ, తెనాలి మార్కెట్ యార్డు చైర్మన్ అవుతు సీత, మండల తహశీల్దార్ నాంచారయ్య, మండల వైద్యాధికారి లక్ష్మీసుధ, వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రారెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు కళ్ళం వెంకటప్పారెడ్డి, ఉప సర్పంచ్ పాములు తదితరులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానాన్ని ఆపివేయాలి

### డాక్యుమెంట్ రైటర్ల సంఘం అద్యక్షుడు యర్రు కోటేశ్వరరావు

**కొల్లిపర, అగష్టు 30 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు ఆన్‌లైన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ల సంఘం అద్యక్షుడు యర్రు కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానాన్ని ఆపివేయాలన్నారు. ఆన్‌లైన్ విధానం వలన భవిష్యత్తులో డాక్యుమెంట్ రైటర్ల మనుగడకు ప్రమాదముందన్నారు. ఆన్‌లైన్ విధానం వలన అమ్మకందారులకు, కొనుగోలుదారులు మోసం చేసే అవకాశం ఉందన్నారు. అనంతరం డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రార్ కిషోర్‌కుమార్‌కు వినతి పత్రం అందజేసారు. కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్ల నాయకులు బొందలపాటి గంగాధర్, వి.మాధవరెడ్డి, ఆరిమండ కోటిరెడ్డి, ఆళ్ళ సాంబిరెడ్డి, రమణశర్మ, దాది సుజారావు, వి.దాసు, టి.విష్టువర్ధన్,, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ అధ్యాపకులు, ఉపాధ్యాయుల ఎంపిక ఖరారు

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** సమైఖ్య ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ, అధ్యాపక పురస్కారాల ఎంపిక కమిటీ చైర్మన్ శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు నేతృత్వంలో రాష్ట్రస్థాయి గుర్తింపు పొందిన అపుస్మ, అప్సా ఉపాధ్యాయ సంఘాల సహకారంతో పూర్తిచేసినట్లు సమైక్య ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పి.నాగయ్య రాష్ట్ర కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరెడ్డి లు తెలియజేశారు. స్థానిక అరండల్‌పేట జిల్లా గ్రంధాలయ సంస్థలో చైర్మన్ బత్తుల దేవానంద్ ఆధ్వర్యంలో గోడపత్రికల ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభాజిత 26జిల్లాల నుండి 26మంది ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులతో కలపి 45మందిని సత్కరిస్తున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 3వ తేది ఆదివారం ఉదయం స్థానిక బ్రాడీపేట లోని సిపిఎం కార్యాలయం కొరటాల రాఘవయ్య భవన్ సమావేశ మందిరంలో నిర్వహించే అవార్డుల ప్రధానోత్సవ సభలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు సభా అధ్యక్షత వహిస్తారని ముఖ్యఅతిధిగా శాసనమండలి సభ్యుల లేళ్ళ అప్పిరెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు పాల్గొంటారన్నారు. ఆహ్వాన పత్రికల ఆవిష్కరణలో ఆర్గనైజేషన్ స్టేట్ కో-ఆర్డినేటర్ కె.గోవిందరాజులు, అపుస్మ, అప్సా రాష్ట్ర నాయకులు కాటూరి వెంకటేశ్వరరావు, మేకల రవీంద్రబాబు, మాదాసు కిరణ్, తాడేపల్లి విజయకృష్ణ, సమైక్య ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఎం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.రమేష్, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌బాబు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మీ భూమి - మా హామీ భాగస్వాములు కండి

### - ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య

**పొన్నూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మీ భూమి - మా హామీ పథకంలో రైతులందరూ భాగస్వాములై లబ్దిపొందాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కోరారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు, దండమూడి గ్రామాల్లో రీ సర్వే గ్రామ సభలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అపరిష్కృతంగా వున్న భూ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మీ భూమి - మా హామీ పేరుతో రీ సర్వే చేస్తున్నారన్నారు. దీని ద్వారా రైతులకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు. సుమారు వంద సంవత్సరాల తర్వాత ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ గ్రామ సభల ద్వారా సర్వే విధానం, షెడ్యూల్ ప్రయోజనాలను అధికారులు వివరిస్తారన్నారు. అధికారుల సూచనలను, సలహాలను పాటించి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ మాట్లాడుతూ గ్రామాల్లోని పొలాల్లో డ్రోన్‌లు తిరిగి భూములకు సంబంధించిన ఛాయా చిత్రాలను తీయడం జరిగిందన్నారు. ఆ చిత్రాలను తమ సిబ్బంది తీసుకొని భూమిపైకి వచ్చి సరిచూస్తారన్నారు. వారికి రైతులు సహకరించి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ రీ సర్వే ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, ఎంపిడిఓ శ్రీనివాసరావు, దండమూడి, పచ్చలతాడిపర్రు సర్పంచ్‌లు భవనం వంశీరెడ్డి, పెరికల సుధ, బొద్దులూరి రంగారావు తదితరులున్నారు.



## విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

**పొన్నూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈదర దీపక్ చౌదరికి తమ యూనివర్సిటీ సీఎస్ఈ విభాగంలో బుధవారం పీహెచ్‌డీ పట్టా అందించిందని వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. డిజైన్ ఆఫ్ డీప్ లెర్నింగ్ ఫ్రేమ్‌వర్క్స్ ఫర్ యాస్పెక్ట్ బేస్డ్ ఒపినియన్ మైనింగ్ ఆన్ యూజర్ జెనరేటెడ్ కంటెంట్ ఇన్ ఎలక్ట్రానిక్ మీడియా అనే అంశంపై పరిశోధన చేశారని తెలిపారు. ఈయనకు యూనివర్సిటీ సీఎస్ఈ విభాగం డీన్, ప్రొఫెసర్ డాక్టర్ కెవి క్రిష్ణకిషోర్ గైడ్‌గా వ్యవహరించారని తెలిపారు. ఈదర దీపక్ చౌదరిని వీసి నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



## అలరించిన పాడనా తెలుగుపాట కార్యక్రమం

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** అవగాహన మనమూ పాడుదారం రండి బృంద సభ్యులైన గాయనీ గాయకులు ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా జరిగిన పాడనా తెలుగు పాట కార్యక్రమం హాజరైన వారందర్ని అలరించింది. చేయెత్తి జైకొట్టు తెలుగోడా గతమెంతో ఘనకీర్తి కలవోడా..అన్న పాటతో పాడనా తెలుగుపాట కార్యక్రమం ప్రారంభమైంది. రచయిత్రి ఎవికే సుజాత కార్యక్రమాని ్న ప్రారంభించి మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువచేసిన గిడుగు రామ్మూర్తి జయంతినే తెలుగు భాషోదినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలియజేసే పాడనా తెలుగుపాటతో కార్యక్రమం మొదలై నిన్నటిదాక శిలనైనా, శ్రీరామ నామాలు శతకోటి, పాడెద నీనామమే గోపాల, ఏమని పాడేద ఈవేళ లాంటి అనేక పాటలతో గాయనీ గాయకులు రాజశేఖర్, భాగ్యలక్ష్మి, దయామణి, పోతురాజు, మల్లేశ్వరరావు, నారాయణ తదితరులు ఆలాపించారు. రెండురోజుల పాటు కొనసాగిన తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమాలకు సహకరించిన వారికి అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



## చైనా, పాకిస్థాన్‌ల నుండి ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** స్వదేశంలో పరిస్థితులు బాగోలేనప్పుడు పొరుగుదేశాలపై విరుచుకుని పడటం పాకిస్థాన్, చైనాలు అనుసరిస్తున్న వైఖరని, భారత నాయకుల, సైనికుల స్థైర్యాన్ని దెబ్బతీయటమే ఆదేశాల ముఖ్యఉద్దేశ్యమని అవగాహన సంస ్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. అరుణాచల్‌ప్రదేశ్, అక్సా య్‌చిన్ తనవిగా చూపిస్తూ చైనా విడుదల చేసిన మ్యాప్‌పై బుధవారం అవగాహన సంస్థ కార్యాలయంలో చర్చ జరిగింది. చర్చను విద్యావేత్త, విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య ప్రారంభించి మాట్లాడుతూ చంద్రయాన్-3మిషన్ విజయవంతం కావడంతో ఆనందంతో ఉన్న భారత్‌ను మానసికంగా దెబ్బతీయడానికి ఇదే సమయమని చైనా భావిస్తూ 2023చైనా ఎడిషన్ పేరుతో ఒక మ్యాప్ విడుదల చేసిందన్నారు. అరుణాచల్ ప్రదేశ్, అక్సా య్‌చిన్ ప్రాంతాలు తమవేనంటూ, అరుణాచల్‌ను దక్షిణ టిబెట్‌గా ఆ మ్యాప్‌లో చూపించిందన్నారు. విశ్రాంత అధికారి సిహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ చైనా సరిహద్దుల్లో పరిస్థితులు ప్రస్తుతానికి నియంత్రణలోనే ఉన్నా ఎప్పుడేమి జరుగుతుందో అంచనా వేయలేమన్నారు. చైనా, పాకిస్థాన్‌ల రూపంలో ఉన ్న ప్రమాదాలను చాకచక్యంగా ఎదుర్కోవాలన్నారు. చర్చలో సీనియర్ సిటిజన్స్ నాయకుడు వెంకటరత్నం, సాంబయ్య తదితరులు ప్రసంగించారు.



## పవన్ జోవిత ఫౌండేషన్ కి జాతీయ సేవా రత్న పురస్కారం

**గుంటూరు విద్య, ఆగస్టు 30, ప్రభాతవార్త :** అఖిల భారత ఎన్జీఓస్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ సేవా రత్న పురస్కారానికి సీదా పవన్, పవన్ జోవిత ఫౌండేషన్ ఫౌండర్ ఎంపికయ్యారు. కెబిఆర్ ఫౌండేషన్ 5వ వార్షికోత్సవ సందర్భంగా ఈ పురస్కారానికి సీదా పవన్‌ని ఎంపిక చేశారు. గుంటూరులో జరిగిన వార్షికోత్సవానికి గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరి, డిప్యూటీ మేయర్ సాజిల, కెబిఆర్ ఫౌండేషన్ ఫౌండర్ కొడవటి బాలరాజు ద్వారా ఈ పురస్కారం సీదా పవన్‌కి అందజేశారు.

## తెలుగు వ్యవహారిక భాషకు పట్టం కట్టిన గిడుగు వెంకట రామ్మూర్తి

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** శతాబ్ధ కాలం క్రితం తెలుగుభాషను వ్యవహారిక చేసిన ఘనాపాటి గిడుగు వెంకట రామ్మూర్తి సేవలు తెలుగు భాష ఉన్నంతకాలం వెలుగుతుందని 'తానా' ప్రపంచ సాహిత్య వేదిక అధ్యక్షులు డాక్టర్ తోటకూర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వ మహిళా కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి వెంకట రామ్మూర్తి 160వ జయంతిని ఘనంగా జరిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశాల్లోనైనా మాతృభాషలోనే విద్యాబోధన జరుగుతుందన్నది అక్షర సత్యం అన్నారు. నేడు దేశం ప్రపంచం గరి ్వంచదగ్గ శాస్త్రవేత్తలు విద్యావేత్తలు వివిధ రంగాల ప్రముఖులు తెలుగు భాషలోనే చదువుకున్నారన్న సంగతి మరువకూడదన్నారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక ద్వారా ప్రవాస తెలుగువారికి అమెరికాలో తెలుగు పాఠశాలలు నెలకొల్పి తెలుగులో మన సంస్కృతి, సాంప్రదాయాలు, కళలు పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు. విశిష్ట అతిధిగా పాల్గొన్న డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవహారిక తెలుగు సాహిత్యానికి నాటక రంగం పునాది వేసిందని తదనంతరం సిపి బ్రౌన్ నిఘంటువు ద్వారా క ళలు, సాహిత్యం, కవిత్వం రచనలు అభివృద్ధి చెందిందని వివరించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి అంతర్ కళాశాలల పోటీల్లో వ్యాసరచన మొదటి బహుమతి, కథా రచనలో రెండవ బహుమతి, వక్తృత్వం పోటీల్లో రెండవ బహుమతి, పద్య పఠనంలో మొదటి బహుమతి సాధించి బహుమతులు గెలుచుకున్న విద్యార ్థినులను అతిధులు సత్కరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శైలజ సభకు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో కవి అబ్దుల్ రజా హుస్సేన్, తెలుగు విభాగాధిపతి డాక్టర్ వాసిరెడ్డి భవాని, అధ్యాపకులు డాక్టర్ ఎం విజయలక్ష్మి, డాక్టర్ ధాత్రి కుమారి, డాక్టర్ దివిజాదేవి, డాక్టర్ పి.విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**క్రోసూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త :** అన్నివర్గాల అభ్యున్నతి కోసం సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో ఎంపీ నిధులు రూ.10 లక్షలతో నిర్మించబోతున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ దొడ్లేరులో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.10 లక్షల ఎంపీ నిధులు కేటాయించిన లావు శ్రీకృష్ణదేవరాయలుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలో జరగనంత అభివృద్ధి దొడ్లేరులో చేశామన్నారు. ముస్లిం సోదరుల కోసం షాదీఖానా, బీసీ, ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ నిర్మించామన్నారు. దొడ్లేరులో రూ.23 కోట్లతో అభివృద్ధి పనులు చేయడంతో పాటు రూ.42 కోట్లు సంక్షేమ సాయం అందించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇందులో కనీసం పది శాతం పనులు అయినా జరిగాయా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు. అందుకే అన్ని వర్గాల ప్రజలు తమకు, తమ ప్రభుత్వానికి అండగా నిలిచారన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఈ అభిమానం ఇదే విధంగా కొనసాగాలని, గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ దొడ్లేరు ప్రజలు గత ఎన్నికల్లో మంచిని నమ్మి అండగా నిలిచారని, అందుకే వారి కలలు ఒక్కొక్కటి సాకారమవుతున్నాయన్నారు. పేదలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి భవిష్యత్తులో కూడా ఇదే విధంగా అండగా నిలవాలని కోరారు. అప్పుడే భావితరాల భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు.



# ప్రజారోగ్యమే ప్రథమ లక్ష్యం..అందుకే ఆసుపత్రి నిర్మాణం

: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**క్రోసూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త :** ప్రజారోగ్యమే ప్రథమ లక్ష్యంగా తమ పాలన సాగుతోందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండలం దొడ్లేరులో రూ.2.5 కోట్లతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ నాలుగు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి డిసెంబర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గత ఎన్నికల్లో దొడ్లేరు తనకు మంచి మెజారిటీ ఇచ్చిందని, భవిష్యత్తులో కూడా అదే అభిమానం ఉంటుందని చెప్పారు. దొడ్లేరు అభివృద్ధిలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. నాలుగేళ్ళలో దొడ్లేరు అభివృద్ధికి రూ.23 కోట్లు ఖర్చు చేశామన్నారు. రూ.43 కోట్ల సంక్షేమ సాయం అందించామన్నారు. నియోజకవర్గంలోనే అత్యధికంగా నిధులు అందిన గ్రామం దొడ్లేరు అని చెప్పారు. గత 30 ఏళ్ళలో ఎంతో మంది పాలకులు వచ్చారు వెళ్ళారని కానీ గత నాలుగేళ్ళలో జరిగిన అభివృద్ధి గతంలో ఎవరైనా చేశారా అని ప్రశ్నించారు. ఎస్సీ కాలనీల్లో సిమెంట్ రోడ్లు, పాఠశాలల అభివృద్ధి, ముస్లిం సోదరుల కోసం షాదీఖానా నిర్మిస్తున్నామన్నారు. త్వరలోనే బీసీ కమ్యూనిటీ హాల్‌కు శంఖుస్థాపన చేస్తామన్నారు. దొడ్లేరులో రెండు సచివాలయాలు, రెండు రైతు భరోసా కేంద్రాలు, రెండు హెల్త్ వెల్ నెస్ సెంటర్లు నిర్మిస్తున్నామన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి సురక్షిత మంచినీరు అందించేందుకు రూ.2.5 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. దొడ్లేరులో 380 మందికి జగనన్న కాలనీల్లో ప్లాట్లు ఇచ్చామన్నారు. గతంలో ఒక్క ఇల్లు అయినా ఇచ్చిన దాఖాలాలున్నాయా అని ప్రశ్నించారు. దొడ్లేరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణంతో చుట్టుపక్కల ఎన్నో గ్రామాల ఆరోగ్య అవసరాలు తీరుతాయన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు కూడా అండగా నిలవాలని కోరారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ళలో చేసిన అభివృద్ధి, అందిన సంక్షేమమే తమ పనితీరుకు అద్దం పడుతున్నాయన్నారు. అభివృద్ధి చేశ్శామని తాము చెప్పుకోవాల్సిన అవసరం లేదని అందరి కళ్ళకు కనిపిస్తున్నాయన్నారు. 2019 ఎన్నికలకు ముందు ప్రతి గ్రామంలో ప్రజలు తమ సమస్యలపై నాయకులను నిలదీసిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ సిఎం జగన్ పాలనలో ప్రజా సమస్యలను ముందే గుర్తించి పరిష్కరిస్తున్నామన్నారు. అందుకే ప్రతి గ్రామంలో తమకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అన్ని వర్గాలకు అందుతున్న సంక్షేమమే తమను ధైర్యంగా ప్రజల్లో తిరిగేలా చేస్తోందన్నారు.



# నేడు యువగళం పాదయాత్రకు సంఘీభావ ర్యాలీ

**సత్తెనపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త :** టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు అయిన సందర్భంగా నేడు సంఘీభావ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి వక్కంటి అజయ్‌కుమార్ తెలియజేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గురువారం సాయంత్రం 4 గంటలకు నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహిస్తున్నామని, ఈ ర్యాలీలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళా, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు రాఘవ యాదవ్, కార్తీక్, శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, వలి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రక్షా బంధన్ పండుగ

**పెదకూరపాడు, ఆగస్టు 30 ప్రభాతవార్త :** సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం రక్షా బంధన్ పండుగను జరుపుకుంది. ఇది ఏకత్వం మరియు భిన్నత్వం యొక్క పండుగ, ఈ పండుగ మన సొంత సోదరులు, సోదరీమణులతో ఐక్యతా భావాన్ని పెంపొందిస్తుంది. సిస్టర్ జ్యోతి విద్యార్థులందరిని ఎంతో ఉత్సాహంగా విద్యార్థులచే అన్నా చెల్లుల్లు, అక్క తమ్ముళ్ళకి రాఖీలు కట్టించి ప్రేమ బంధాన్ని బలపరిచారు.

# దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్‌కు జై భీమ్ భారత్ పార్టీ మద్దతు

**సత్తెనపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం దస్తావేజులేఖరుల పొట్ట కొట్టే విధానాన్ని విరమించుకోవాలని జై భీమ్ భారత్‌పార్టీ జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక రిజిస్ట్రర్ కార్యాలయ ఆవరణలో బుధవారం దస్తావేజు లేఖరుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వారు చేస్తున్న పెన్‌డౌన్‌కు జై భీమ్ భారత్‌పార్టీ తరపున మద్దతు పలుకుతున్నట్లు విజయ్‌కుమార్ తెలియజేశారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్‌శాఖలో నూతనంగా తీసుకువచ్చిన డిజిటల్ ఆన్‌లైన్ విధానంతో దస్తావేజు లేఖరులు ఉపాధి కోల్పోతారన్నారు. ఈ విధానంతో ప్రజల ఆస్తులకు భద్రత ఉండదన్నారు. పెన్‌డౌన్ శిబిరంలో కూర్చున్న దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు బృగుబండ్ల మల్లేశ్వరరావు, చింతపల్లి కోటేశ్వరరావు, బి.బాలకృష్ణ, గొర్రెపాటి వెంకటేశ్వరరావులకు పూలమాలలు వేసి మద్దతు తెలిపారు.



# టిడిపి ఆధ్వర్యంలో మహాశక్తి రక్షాబంధన్

**పెదకూరపాడు, ఆగస్టు 30 ప్రభాతవార్త :** టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడుకి పల్నాడు జిల్లా టిడిపి కార్య నిర్వహణ కార్యదర్శి షేక్.ముంతాజ్ రాఖీ కట్టి సోదర భావాన్ని పంచుకున్నారు. టిడిపి తలపెట్టిన మహాశక్తి రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా ముంతాజ్ రాఖీ కట్టారు. బుధవారం మంగళగిరి టిడిపి జాతీయ కార్యాలయంలో చంద్రబాబును కలిసి రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. అనంతరం స్వీట్ తినిపించి వారి ఆశీర్వాదాలు పొందారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# 100రూపాయిల నాణెంపై ఎన్టీఆర్ ప్రతిమను ముద్రించడం గర్వకారణం

: టిడిపి మహిళానేతలు

**చిలకలూరిపేట, ఆగస్టు30, ప్రభాతవార్త:** భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతిముర్ము, మరియు నందమూరి తారక రామారావుగారి కుటుంబసభ్యులు మధ్య నందమూరి తారక రామారావుగారి ప్రతిమ ముద్రించిన 100రూపాయిల నాణెం వారి చేతులమీదుగా ఆవిష్కరింపచేయడం శుభపరిణామం అని టిడిపి మహిళా నేతలు అన్నారు. బుధవారం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు గారికి ఎటువంటి సంభందం లేని వీరగంధం లక్ష్మిపార్వతి 100రూపాయిల నాణెం విడుదల గురించి అవాకులు, చవాకులు పేలడం సరైన పద్దతికాదు అని, చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుమహిళ నాయకులు ఖండించారు. నందమూరి తారకరామారావు భార్య అని చెప్పుకునే అర్హత ఆమెకు లేదని, ఎన్టీఆర్ యూనివర్సిటి పేరును మార్చినప్పుడు ఏమైపోయిందని, ఎన్టీఆర్ కుమార్తె అయిన భువనేశ్వరి పై వ్యక్తిగత విమర్శలకు దాడి చేసినప్పుడు ఖండించని నోరు ఇవాళ పిచ్చి పిచ్చి ప్రేలాపనలను చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలని ఈ సందర్భంగా టిడిపి మహిళానేతలు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు అమరా రమాదేవి, నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి, టిడిపి కౌన్సిలర్ రాయని హరిత, వీరకుమారి తదితరులు పాల్గొన్నారు.



# కార్డ్ ప్రైమ్2.0 విధానాన్ని ఉపసంహరించుకోవాలని మంత్రి విడదల రజినికి వినతిపత్రం అందజేత

**చిలకలూరిపేట, ఆగస్టు30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా నూతనంగా ప్రవేశపెట్టనున్న కార్డ్ ప్రైమ్2.0 వలన ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుందని రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు మంత్రి విడదల రజినికి తెలిపారు. ఈ మేరకు వినతిపత్రాన్ని వారు ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి సుధాకర్, కోశాధికారి అవ్వారు సత్యనారాయణ మరియు దస్తావేజు లేఖరులు పాల్గొన్నారు.



# పేదల ఆకలి తీరుస్తున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటిన్లు

**చిలకలూరిపేట, ఆగస్టు30, ప్రభాతవార్త:** ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు అన్నక్యాంటిన్ల సేవలు పట్టణంలో నిర్విరామంగా కొనసాగుతున్నాయి. గడియారస్థంభం, ఎన్ఆర్‌టి సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన అన్న క్యాంటిన్ల వద్ద నిత్యం ఎంతోమంది పేదలు, యాచకులు, కారి ్మకులు, ఆకలి తీర్చుకుంటున్నారు. బుధవారం రెండు అన్న క్యాంటిన్ల వద్ద 945మందికి భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్‌సింగ్ పాల్గొని తమ సేవలు అందించారు.



# ఎయంజి పాఠశాలకు రాష్ట్రస్థాయి క్రీడా ప్రతిభ అవార్డు

**చిలకలూరిపేట, ఆగస్టు30, ప్రభాతవార్త:** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడా ప్రతిభ అవార్డులను అందించడం జరిగింది. దీనిలో భాగంగా గత విద్యాసంవత్సరం స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో పాల్గొని అత్యధిక పతకాలు సాధించిన మొదటి 5 స్థానాలలో నిలచిన పాఠశాలలను రాష్ట్ర సా ్థయి అవార్డులకు ఎంపిక చేయడం జరిగింది. ఈ విభాగంలో ఎయంజి హైస్కూల్ 496 పాయింట్లు సాధించి రాష్ట్ర స్థాయిలో 3వ స్థానంలోనూ, పల్నాడుజిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. కాగా నరసరావుపేట పట్టణంలోని టౌన్‌హాల్‌లో బుధవారం జరిగిన స్కూల్‌స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, శాసనమండలి సభ్యుడు కెఎస్ లక్ష్మణరావు, డిఈఓ సామ్యూల్, డిపూ ్యటి డిఈఓ వేణుగోపాల్ చేతులమీదుగా ఎయంజి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం కృపాదానం, వ్యాయామ ఉపాధ్యాయులు కె రాజు, రాజేష్ ఈ అవార్డు అందుకున్నారు. కాగా పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో వీరిని ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి, సిఎఓ మాశిలామణి, స్కూల్‌గేమ్స్ కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావులు అభినందించారు.



# డిఆర్ఎన్ కళాశాల విద్యార్థి నాగజ్యోతికి గోల్డ్‌మెడల్

**చిలకలూరిపేట, ఆగస్టు30, ప్రభాతవార్త:** నాగార్జున విశ్వవిద్యాలయం 40వ వార్షిక స్నాతకోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని డిఆర్ఎన్ఎస్‌సివియస్ కళాశాలకు చెందిన విద్యార్ధిని ఉండవల్లి నాగజో ్యతి బిఎ డిగ్రి స్పెషల్ తెలుగులో మొదటిర్యాంకు సాధించినందుకుగాను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్, ఎఎన్‌యు వైస్ ఛాన్సలర్ ఆచార్య రాజశేఖర్ చేతులమీదుగా బంగారుపతకాన్ని అందుకుంది. అదేవిధంగా బిఎ డిగ్రి పరీక్షలలో తెలుగుసబ్జెక్ట్‌లో అత్యధిక మార్కులు సాధించి నందుకు నాగజ్యోతికి ప్రత్యేక బహుమతిని కూడ ఆందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధినితోపాటు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరా సుజాత, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. కాగా బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాలకవర్గ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ యంవి శివానందకుమార్, కళాశాల ఎఓ చుండి వెంకన్నరావు, కళాశాల అధ్యాపకులు నాగజ్యోతిని అభినందించారు.



# గణపవరం హైస్కూల్‌కు చెందిన 30మంది విద్యార్థులకు ఎన్‌సిసి ఎ సర్టిఫికెట్లు

**నాదెండ్ల, ఆగస్టు30, ప్రభాతవార్త:** శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణపవరంకు చెందిన 30మంది విద్యార్థులు ఎన్‌సిసిలో ఎ సర్టిఫికెట్‌ను సాధించారు. వీరందరికి 25ఎ బిఎన్ఎన్‌సిసి గుంటూరు నుండి వచ్చిన ఎన్‌సిసి అధికారులు సుబేదార్ సెంధిల్‌కుమార్, హవాల్దార్ హరికృష్ణలు సర్టిఫికెట్లు విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణానాయక్ మాట్లాడుతూ ఉన్నత విద్యలో, ఐఐటీలలో, ఎంబిబిఎస్‌లో ఎన్‌సిసి సర్టిపికెట్లు సాధించిన విద్యార్థులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ కార ్యక్రమాన్ని ఎన్‌సిసి ఎఎన్ఓ ఎస్‌కె యండి రసూల్ నిర్వహించారు. అనంతరం ఎన్‌సిసి అధికారులను ఘనంగా సత్కరించారు.



# వినుకొండ అభివృద్ధే నా శ్వాస

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**వినుకొండ, ఆగస్టు30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వినుకొండ నియోజకవర్గాన్ని అభివృది ్ధలో టాప్‌లో ఉంచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక ఎన్నార్టీ రోడ్డు నందు ఎన్ఎస్‌పి స్థలంలో వైఎస్సార్ కూరగాయల మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్యే బొల్లా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వినుకొండలో నాలుగేళ్ళుగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గీతాంజలి స్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలు

**వినుకొండ, ఆగస్టు30, ప్రభాతవార్త:** స్థానిక గీతాంజలి స్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలికలు బాలురకు రాఖీలు కట్టారు. ప్రిన్సిపాల్ కృష్ణవేణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోదర, సోదరీమణుల మధ్య అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ అన్నారు. అక్కచెల్లెమ్మలకు, అన్నదమ్ములు అండగా ఉంటామని చెప్పే పండగ రాఖీ పండగ అని విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కిషోర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రాధా డిగ్రీ కాలేజి విద్యార్థికి గోల్డ్ మెడల్.....

**వినుకొండ, ఆగస్టు30, ప్రభాతవార్త:** స్థానిక రాధా డిగ్రీ కాలేజి విద్యార్థి సయ్యద్ ఆశిష్ ఆచార్య నాగార్జున యూనివర్శిటి స్నాతకోత్సవం సందర్భంగా గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా కాలేజి గోల్డ్‌మెడల్ విద్యార్థి ఆశిష్‌కు అభినందన సభ నిర్వహించారు. బీకాం జనరల్ కోర్స్ చదివి గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందని తెలిపారు. కాలేజి కరస్పాండెంట్ కె.వి రాధాకృష్ణమూర్తి, అధ్యాపకులు తదితరులు అభినందించారు.



# పాడి రైతులకు ఆర్థిక చేయూత

**నూజెండ్ల, ఆగస్టు30, ప్రభాతవార్త:** కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా పాడి రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వాటిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో వీరభద్రాచారి అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రవ్వారం గ్రామంలో రైతు భరోసా కేంద్రాల్లో పాడి రైతులకు రుణమేళా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిడివో మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువ కార్యక్రమం ద్వారా మహిళా పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీవో నాగేశ్వరరావు, కార్యదర్శి చిట్టిబాబు, సర్పంచ్ శ్రావణి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సత్తెనపల్లి రూరల్ సి.ఐ.గా ప్రేమయ్య

**సత్తెనపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త :** సత్తెనపల్లి రూరల్ సి.ఐ.గా ప్రేమయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను జై భీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్‌కుమార్, మండల అధ్యక్షులు మాతంగి సుధాకరరావు తదితరులు ప్రేమయ్యను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.



# భావన కృషి మందిర నిర్మాణానికి ఆర్థికసాయం

**పెదకూరపాడు, ఆగస్టు 30 ప్రభాతవార్త :** శ్రీలక్ష్మీ గణపతి శ్రీ భద్రావతి సమేత భావన ఋషి మందిర నిర్మాణానికి నాగేంద్ర చౌదరి ఆర్థిక సహాయం అందించారు. లగడపాడులోని టెంపుల్ నిర్మాణానికి ఐదున్నర సెంట్ల భూమి, రూ.60 వేలు మోటార్‌కి, బోర్ కొనుగోలుకు ఆర్థిక సహాయం చేశారు. దాతలు సాంబశివరావు సిద్ధాంతి కుమారులు నాగేంద్రచౌదరి చరణ్‌సింగ్, మైనేని ఉమామహేశ్వర చౌదరి, నాగజ్యోతి గుడి నిర్మాణానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు బత్తుల కోటేశ్వరరావు, గోలి యలమంద, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు

**సత్తెనపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త :** అసంఘటితరంగ కార్మికుల హక్కులు, చట్టాలపై కార్మికులకు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. బుధవారం జరిగిన సదస్సులో మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్, న్యాయమూర్తి డి.నాగలక్ష్మి కార్మికులకు అవగాహన కల్పించారు. ప్రతి కార్మికుడు విధిగా కార్మికశాఖలో తమ పేరు నమోదు చేసుకొని గుర్తింపు కార్డులు తీసుకోవాలన్నారు. నమోదైన కార్మికులకు మాత్రమే చట్టం కల్పించిన హక్కులు ఉంటాయన్నారు. కార్మికశాఖ ద్వారా లభించే సంక్షేమ పథకాలకు అర్హులవుతారన్నారు. అలా నమోదు చేసుకోని వారు కార్మికశాఖ నుండి ఎటువంటి పథకాలకు అర్హులు కారని, ఏదైనా ప్రమాదం జరిగితే వారి వారసులకు రావాల్సిన నష్ట పరిహారం కూడా అందదని తెలియజేశారు. సదస్సులో సత్తెనపల్లి కార్మికశాఖ అధికారి వి.అన్నపూర్ణ, న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు, కార్మికశాఖ ఉద్యోగి శ్రీనివాసరెడ్డి, పారా లీగల్ వాలంటీర్లు షేక్.సుభాని, షేక్.ఖాజావలి, కార్మికులు పాల్గొన్నారు.



# వైకాపా జిల్లా ఉపాధ్యక్షునికి ఘన సన్మానం

**పెదకూరపాడు, ఆగస్టు 30 ప్రభాతవార్త :** పెదకూరపాడు గ్రామానికి చెందిన నల్లపాటి యోహాన్ పల్నాడు జిల్లా వైకాపా పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఆయన బుధవారం గుంటూరులోని ఎమ్మెల్యే శంకరరావు నివాసంలో ఎమ్మెల్యే శంకరరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే శంకరరావు యోహాన్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యోహాన్‌కు జిల్లాలో వైకాపా పార్టీని పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సారథ్యంలో ముందుకు తీసుకెళ్లడానికి విశేష కృషి చేయాలని, రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపులో కీలకపాత్ర వహించాలని కోరారు.





# 'భగవంత్ కేసరి' గణేష్ సాంగ్ ప్రోమో..

ప్రీ-గణేష్ చతుర్ధి వేడుకలు ప్రారంభమయ్యాయి.. భగవంత్ కేసరి మేకర్స్ గణేష్ సాంగ్ పాట ప్రోమోను విడుదల చేశారు. మాస్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, శ్రీలీల -బాబాయ్, అమ్మాయిగా కన్పించారు. అనిల్ రావిపూడి ప్రతిసినిమాలో ఒక యూనిక్ పాయింట్ ఉంటుంది.. భతవంత్ కేసరిలో బాలకృష్ణ, శ్రీలీల బాబాయ్, అమ్మాయిగా కన్పించనున్నారు.. వీరిద్దరి అనుబంధం గణేష్ సాంగ్ ప్రోమో ద్వారా రివీల్ అయ్యింది.. బాలకృష్ణ, శ్రీలీల వారి మధ్య అందమైన కెమిస్ట్రీని చూడటం కనులపండువగా ఉంది.. థమన్ ఈచిత్రానికి సంగీతం అందించారు.. మాస్, తీన్మార్ నంబర్‌తో మ్యూజిక్ ప్రమోషన్లు ప్రారంభమయ్యాయి..ఈ పాట సెప్టెంబర్ 1న విడుదల కానుంది.. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలోకాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. జాతీయ అవార్డు గ్రహీత అర్జున్ రాంపాల్ ఈచిత్రంలో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. దసరాకానుకగా అక్టోబర్ 19న ఈచిత్రం విడుదల కానుంది..

# గ్లోబల్ లెవల్‌లోనూ దూసుకెళ్తున్న ఐకాన్‌స్టార్

జాతీయ అవార్డు గెలుచుకున్న తొలి తెలుగు నటుడిగా అల్లు అర్జున్ చరిత్ర సృష్టించారు.. ప్రాంతీయ సరిహద్దులను దాటి దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షించారు.. గంగోత్రి నుంచి పుష్ప వరకు తనదైన నటనతోప్రేక్షకులను మెప్పిస్తూ వస్తున్నారు.. పుష్ప ది రైజ్ చిత్రంతో వరల్డ్‌వైడ్‌గా గుర్తింపు అందుకున్నారు.. సోషల్‌మీడియాలోనూ ఆయనకు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అల్లు అర్జున్‌తో ఇన్‌స్టాగ్రామ్ చేసిన ఓస్పెషల్ వీడియో అదుర్స్ అన్పించేలా ఉంది. ఇన్‌స్టాగ్రామ్ టీం ఒక రోజు అంతా ఈ ఐకాన్‌స్టార్‌తోనే ఉంది.. ఫస్ట్‌టైం అమెరికాలోఉన్న ఇన్‌స్టాగ్రామ్ టీం స్వయంగా హైదరాబాద్ వచ్చి ఓరోజంతా అల్లు అర్జున్‌తో గడపటం విశేషం..




ఈ వీడియోలు బన్నీ దినచర్యను వీరు చూపించారు.. ఉదయం లేచినప్పటి నుంచి షూటింగ్ ముగిసేవారకూ తాను ఏయే పనులు చేస్తారో ఈ వీడియోలో వివరించారు.. సెట్స్‌లోకి తీసుకెళ్లే ముందు తన ఇంట్లోనూ అర్జున్ ఓ టూర్ వేసి చూపించారు.. ఇక రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగు తున్న పుష్ప2 షూటింగ్‌కు తీసుకెళ్లటంతో పాటు అక్కడ మూవీ కోసం వేసిన సెట్స్, తన కాస్ట్యూమ్స్, డైరెక్టర్ సుకుమార్, మూవీ షూటింగ్ .ఇలా ఈ వీడియోలో చూపించారు.. పుష్ప2 సెట్‌కు వెళ్లే ముందు అల్లు అర్జున్ ఉదయాన్నే కాస్త చిల్ అవుతారు.. అంటూ ఈ వీడియోను ఇన్‌స్టా పోస్ట్‌చేసింది.. అంతేకాదు ఈ వీడియోలో బన్నీ చేసిన కామెంట్స్‌ను కూడ క్యాప్షన్ రూపంలో చెప్పింది.. ఇండియాలో అభిమానులు చాలా భిన్నం.. ప్రపంచంలో మరెక్కడా ఇలాం టిది కన్పించదు.. మీరు చూడాల్సిందే..దీనిని వర్ణించలేం.. అంటూ చెప్పటం అల్లు అర్జున్ గ్లోబల్ లెవల్‌లో ఏ రేంజ్‌లో దూసుకుపోతున్నరో అర్థమవుతుంది.. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీ ఇది. ప్రపంచంలోని అతిపెద్ద స్టూడియోల్లో ఇదీ ఒకటి.. పుష్ప2 ది రూల్ షూటింగ్ ఇక్కడే జరుగుతుంది.. అని ఫిల్మ్‌సిటీ గురించి బన్నీ వివరించారు.. అభిమానులే తనకు మోటివేషన్ అని, వాళ్ల ప్రేమే తాను తన సరిహద్దులను చెరిపేస్తూ ముందుకు వెళ్లేలా ప్రోత్సహిస్తోందని

# 'స్కంద' నుంచి మరో సాంగ్

బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ స్కంద..విడుదలకు ముందే మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా మారుతోంది.. మొదటి పాట ఎనర్జిటిక్ డ్యాన్స్ నంబర్ అయితే, రెండోపాట మాస్ ఫోక్ నంబర్.. బుధవారం మేకర్స్ చిత్రంలోని మూడవ సింగిల్ .డుమ్మరే డుమ్మాసాంగ్‌ను విడుదల చేశారు.. తమన్ డిఫరెంట్



సిట్యువేషన్స్‌కు డిఫరెంట్ ట్రాక్‌లను స్కోర్ చేశారు.. ఇపుడు సెలబ్రేషన్స్, వైబల్‌తో డుమ్మరే డుమ్మా పాటను నింపారు.. ఇది పల్లె అందాన్ని కుటుంబ సభ్యుల మధ్య గొప్పబంధాన్ని చూపి స్తోంది.. ప్రతి భావోద్వేగాన్ని, ప్రతి సందర్భాన్ని జరుపుకోవటం ప్రాముఖ్యతనుప్రజెంట్ చేస్తోంది. విజువల్స్ కూడ ఆకట్టుకునేటా ఉన్నాయి.. కల్యాణచక్రవర్తి త్రిపురనేని సాహిత్యం అందించారు. ఆర్మాన్ మాలిక్, అయ్యన్ ప్రణతి ఆలపించారు.. రామ్, సాయిమంజ్రేకర్‌తోపాటు శ్రీకాంత్, గౌతమి కుటుంబ సభ్యులు కూడ సందడి చేశారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి అత్యంత భారీ బడ్జెట్‌తో అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు ,తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది



లేటెస్ట్ ఫొటోషూట్: మృణాల్ ఠాకూర్

# దయచేసి విరాళాలు పంపొద్దు: రాఘవ లారెన్స్



రాఘవ లారెన్స్ అందరికీ పరిచయం ఉన్న నటుడు, దర్శకుడు..వరుస విజయాలతో సత్తా చాటుకున్నారు. తన సంపాదన కేవలం తనకు, తనవాళ్లకు మాత్రమే ఖర్చుచేయాలని కాకుండా సమాజంలో పేదల కోసం ఓ ట్రస్టు స్థాపించి ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారు.. 60 మంది పిల్లలను పెంచటంతోపాటు వికలాంగులకు డ్యాన్స్ నేర్పించటం ,కరోనా సమయం లో నిత్యావసరాలు పంపిణీ చేశారు. గుండె ఆపరేషన్లు చేయించటం కూడ చేశారు.. ఈ క్రమంలో తన చారిటీకి ఎవరూ విరాళాలు ఇవ్వొద్దని ఆయన రిక్వెస్ట్‌చేశారు.. దీనికి సంబంధించి ఓ వీడియోను విడుదల చేశారు. నా ట్రస్టుకు ఎవరూ డబ్బులు పంపొద్దని, నా పిల్లల్ని నేనే చూసుకుంటానని అన్నారు. మేరకు ఆయన ట్వీట్ కూడ చేశారు. నాకు ఇచ్చే డబ్బులను మీకు దగ్గరలోని డబ్బుల్లేక కష్టపడే ట్రస్టులు చాలానే ఉన్నాయని,.అలాంటి వారికి సాయం చేయండి అని కోరారు.

# ప్రియాంకా అరుళ్‌మోహన్ పోర్షన్ కంప్లీట్



నేషనల్ అవార్డు విన్నర్ ధనుష్ తాజా చిత్రం కెప్టెన్ మిల్లర్.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌మూవీ.. 2023లో అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ఈ పీరియాడికల్ ఫిల్మ్ 1930-40ల నేప థ్యంలో తెరకెక్కుతుంది.. ధనుష్ పుట్టిన రోజు సందర్భంగా విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుణ్‌మోహన్ కథానాయికగా నటిస్తోంది. తాజాగా ఆమె పోర్షన్ షూటింగ్‌ను పూర్తిచేశారు. ఈసందర్భంగా వర్కింగ్ పోస్టర్‌లో దర్శకుడు పాయింట్ బ్లాంక్‌లో గన్ గురి పెట్టినట్టు కన్పించింది. జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.

# 'సైంధవ్' నుంచి మానస్‌గా ఆర్య పరిచయం

విక్టరీ వెంకటేష్ 75వ మైల్‌స్టోన్ మూవీ సైంధవ్ ను మెమరబుల్‌గా చేయటానికి భారీ తారాగణం., అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. హిట్‌వర్స్ ఫేమ్ శైలేష్ కొలను ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తు న్నారు. ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి నిహారిక ఎంటం టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తున్నారు. 8 మంది కీలక నటీనటులు చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది.. ఇప్పట వరకు 7 పాత్రలను పరిచయం చేశారు. బుధవారం సినిమాలోని మరో కీలకపాత్రను పరిచయం చేశారు.. తెలుగుప్రేక్షకులకు సుపరిచితుడైన కోలీవుడ్ స్టార్ ఆర్య ఈచిత్రంలో మరోముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ఈపాత్రను మానస్‌గా పరిచయం చేశారు..



ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఫార్మల్ దుస్తుల్లో స్లిక్, స్టైలిష్ లుక్‌తోచేతిలో మెషీన్ గన్‌తో ఫెరోషియస్‌గా ఆర్య కన్పిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మేకర్స్ నిఘా లోని ఇతర ప్రధానపాత్రలను పరిచయం చేయటానికి ఒక గ్లింప్స్ విడుదల చేశారు.. వెంకటేష్, నవాజుద్దీన్ సిద్ధఖి, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, సారా, జయప్రకాష్ వీడియోలో కన్పించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. పాన్‌ఇండియా మూవీ సైంధవ్ అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది.

# 'మా ఊరి పొలిమేర-2' రిలీజ్‌కు రెడీ

శ్రీ కృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరు గణబాబు సమర్పణలో గౌరి కృష్ణ నిర్మాతగా రూపొందు తున్న చిత్రం మా ఊరి పొలిమేర-2. డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకుడు. సత్యం రాజేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకెండ్ మౌళి తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రం అన్ని కార్య క్రమాలను పూర్తిచేసుకుని నవంబర్ 2న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత గౌరి కృష్ణ మాట్లాడారు.. మా ఊరి పొలిమేర.. మొదటి పార్ట్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే అన్నారు. సెకండ్ పార్ట్‌పై ఇప్పటికే భారీ



అంచనాలు ఏర్పడ్డాయన్నారు. ఆ అంచనాలకు తగ్గట్టుగా ఎక్కడా రాజీ పకుండా భారీ బడ్జెట్‌తో చేశామన్నారు.. ఇటీవల మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ చేతులమీదుగా టీజర్ విడుదలై మంచి స్పందన రాబట్టిందన్నారు.. నవంబర్ 2న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తెలిపారు.

# కార్తికేయ పెద్దహిట్ అందుకున్నాడు: శ్రీవిష్ణు

కార్తికేయ, నేహాశెట్టి జంటగా నటించిన చిత్రం బెదురులంక 2012.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈచిత్రానికి క్లాక్స్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం గత వారం విడుదలై విజయవంతంగా ప్రదర్శించబడుతోంది.. ఈసందర్భంగా చిత్రం యూనిట్ బుధవారం విజయోత్సవ సభను నిర్వహించింది.. యువ హీరో శ్రీవిష్ణు, దర్శకుడు అజయ్ భూపతి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. శ్రీవిష్ణు మాట్లాడుతూ, ఇపుడు కొత్తకథలను



ప్రోత్సహిస్తున్నారని అన్నారు. కార్తికేయ కొత్త ప్రాజెక్టులు చేస్తూనే ఉన్నారన్నారు.. ఈచిత్రంతో ఆయన పెద్ద హిట్ అందుకున్నారన్నారు. కార్యక్రమంలో కార్తికేయ, బివిఎస్ రవి, అజయ్ భూపతి, నేహాశెట్టి, తదితరులు మాట్లాడారు.

# 'రాజా రమ్యం' నుంచి సాంగ్ రిలీజ్



విగ్నేష్‌రెడ్డి గవి, శ్రీ అశ్రిత జంటగా నటిస్తున్న సినిమా రాజా రమ్యం.. విలేజ్ డ్రామా కథతో ఈ చిత్రాన్ని దర్శకుడు ప్రవీణ్ గౌవరి పాత రూపొందిస్తు న్నారు. గావి ఫిలిమ్స్, సిల్లీ మాంక్స్ స్టూడి యో స్‌పై కోకొండ జయ చందర్‌రెడ్డి ,సంజయ్ రెడ్డి అనిల్ పల్లాల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజా గా ఏమి పాపం.. అనే లిరికల్ సాంగ్ ను విడుదల చేశారు. చరణ్ అర్జున్ సంగీతం అందిం చారు.. సినిమా లో బాధా కరమైన సందర్భ ంలో ఈ పాట చిత్రీకరిం చినట్టు తెలు స్తోంది. ప్రస్తుతం షూటింగ్ తుది దశలో ఉంది. త్వరలోప్రేక్షకుల ముందుకు తీసుకు రావటానికి సన్నా హాలు చేస్తున్నారు.

# శ్రీకాంత్‌చే 'అంతిమ తీర్పు' ట్రైలర్

కబాలి ఫేం సాయిధన్సిక, విమలా రామన, గణేష్ వెంట్రామన్ ముఖ్యపాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం అంతిమ తీర్పు.. శ్రీసిద్ధి వినాయక మూవీ మేకర్స్ పతాకంపై డిరాజేశ్వ రరావు నిర్మిస్తున్నారు.. ఎ.అభిరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. షూటింగ్ తదితర కార్యక్రమాలు



పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలో విడుదలకు సిద్ధమైంది.. అంతిమ తీర్పు సినిమా ట్రైలర్‌ను హీరో శ్రీకాంత్ తన నివాసంలో విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన యూనిట్‌కు శుభా కాంక్షలు తెలిపారు. సినిమా సక్సెస్‌కావాలని ఆకాంక్షించారు. నిర్మాత డి.రాజేశ్వరరావు మాట్లాడుతూ, వినూత్న కథాంశాలతో రూపొందిన చిత్రమన్నారు. ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు ఈచిత్రంలో ఉన్నాయన్నారు. సాయిధన్సిక నటన సినిమాకు హైలెట్‌గా నిలుస్తుం దన్నారు. అతి త్వరలో చిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంల నటుడు దీపు, బండి రమేష్ తదితరులు ట్రైలర్‌ను విడుదల చేసిన శ్రీకాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా

# ఆదిత్య ఎల్1 ఉపగ్రహం ప్రయోగం



షార్‌లోని రెండవ ప్రయోగ వేదికపై ప్రయోగానికి సిద్ధంగా పిఎస్‌ఎల్‌వి సి-57

### నేడు శాస్త్రవేత్తల కీలక సమావేశాలు

### శనివారం మధ్యాహ్నమే ప్రయోగం

### సూర్య పరిశోధనల లక్ష్యంగా ఇస్రో మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధం




పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ శీర్షభాగంలో అమర్చిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 30 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఒక వైపు చంద్రయాన్ ప్రయోగ విజయాన్ని ఆస్వాదిస్తూనే మరో వైపు ఆదిత్య ఎల్1 ప్రయోగానికి సిద్ధమైంది. సతీష్ థవన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుంచి సెప్టెంబర్ 2న మధ్యాహ్నం 11.50 గంటలకు పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1ను ప్రయోగిస్తున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు ఎంతో పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 59వ ప్రయోగం. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికపై ఈ రాకెట్ ఆదిత్య ఎల్1ను మోసుకెళ్లడానికి సిద్ధంగా ఉంది. 1500 కిలోల బరువు ఉన్న సూర్య పరిశోధనల కోసం ఇస్రో రూపొందించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని రాకెట్‌లోని శీర్షభాగంలో హీట్ షీల్డ్ మధ్య అమర్చారు. ఉపగ్రహం బరువు కొంచెం ఎక్కువగా ఉన్న కారణంగా ఈ రాకెట్‌ను ఎక్స్ ఎల్ తరహాలో రూపొందించారు. సాధారణ పిఎస్‌ఎల్‌విలలాగే రాకెట్ క్రింది భాగంలో ఆరు స్ట్రాపాన్ బూస్టర్లు ఉంటాయి. అయితే వీటి పొడవు కొంత ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా ఎక్స్ ఎల్ తరహాలో రూపొందించిన రాకెట్ పొడవు పెరుగుతుంది. ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికి పిఎస్‌ఎల్‌వి రాకెట్లలో రెండు తప్ప మిగతావన్నీ విజయవంతంగా అంతరిక్ష కక్ష్యకు చేర్చి ఉన్నారు. ఈ సిరీస్‌లో ప్రతిష్టాత్మకమైన ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని మోసుకెళ్లే రాకెట్ 59వది. గురువారం ఎంఆర్‌ఆర్ సమావేశాన్ని నిర్వహించనున్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ప్రయోగ ఏర్పాట్లు పర్య వేక్షిస్తున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగానికి ముందే షార్‌ను చేరుకొని ఆదిత్య ఎల్1 ప్రయోగాన్ని వీక్షించనున్నారు.

# కాంగ్రెస్‌నేత ఆధిర్‌రంజన్‌కు ఊరట

### సస్పెన్షన్ ఎత్తివేయాలని సభాహక్కుల కమిటీ నివేదిక



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** పార్లమెంటు హక్కుల కమిటీ లోక్‌సభా పక్ష కాంగ్రెస్ నేత ఎంపి ఆధిర్‌రంజన్‌చౌదరిపై విధించినసస్పెన్షన్‌ను ఎత్తివేయాలని తీర్మానించింది. లోక్‌సభలో కాంగ్రెస్ సభా పక్షనేతగా వ్యవహరిస్తున్న చౌదరిని వర్షాకాల సమావేశాల్లో స్పీకర్ సస్పెన్షన్ వేటువేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో ప్రధానిపై అభ్యంతరకర వ్యాఖ్యలుచేసారని ఆయన్ను సస్పెండ్‌చేస్తూ ప్రకటించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి ఈ తీర్మానంప్రవేశపెట్టారు. ఆధిర్‌రంజన్ చౌదరి సభా సాంప్రదాయాలను పటించలేదని, సభా హక్కులను ఉల్లంఘించారని పేర్కొంటూ ఆయన్ను సస్పెండ్‌చేయాలని ప్రతిపాదించారు. దీనిపై స్పీకర్ ఆధిర్‌పై సస్పెన్షన్‌వేటు వేస్తూనే సభా హక్కుల కమిటీకి నివేదించారు. కమిటీ నివేదిక అందేంతవరకూ ఆధిర్‌రంజన్‌పై సస్పెన్షన్ కొనసాగుతుందని లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. బిజెపి ఎంపి సునీల్‌కుమార్‌సింగ్ అధ్యక్షతన ఉన్న సభా హక్కుల కమిటీ ఈమేరకు సస్పెన్షన్ ఎత్తివేయాలని తీర్మానించింది. కమిటీలోని ఇతర బిజెపి సభ్యులు కూడా తీర్మానాన్ని సమర్థించారు. ఆధిర్ రంజన్‌చౌదరి ప్యానెల్‌ముందు హాజరయి తన వివరణ ఇచ్చారు. తాను ఎవ్వరిని కించపరిచే ఉద్దేశ్యంతో ఆ వ్యాఖ్యలు చేయలేదన్నారు. మోడీజీ మణిపూర్ అంశంపై నీరవ్‌గా ఉన్నారని అన్నారు. నిరవ్ అంటే మౌనంగా ఉన్నారని అర్థమని, తన ఉద్దేశ్యం మోడిని కించపరచాలని కాదని ఆయనకు లేనిది ఆయన దర్బారీలకు తనను సస్పెండ్‌చేయాలని ఎంతో ఉత్సాహంగా ఉందని పేర్కొన్నారు. ఆధిర్‌రంజన్ సస్పెన్షన్ అప్రజాస్వామికమని పేర్కొంటూ కాంగ్రెస్ ఉభయసభల్లోనే కాకుండా బయట కూడా పెద్ద ఎత్తున నిరసన ప్రకటించింది.

# తమిళనాడుకోసం రోజుకు ఐదువేల క్యూసెక్కుల కావేరి జలాలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** కావేరి జలవనరుల యాజమాన్య అథారిటీ కర్ణాటక రాష్ట్రప్రభుత్వానికి తాజా ఉత్తర్వులు జారకీచేసింద.ఇ తమిళనాడులో ఉన్న పంటల సాగుకోసం తక్షణమే ఐదు వేల క్యూబిక్ అడుగుల జలాలను విడుదలచేయాలని ఆదేశించింది. అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న బిల్లిగుండులు రిజర్వాయరునుంచి వచ్చే 15 రోజులపాటు ఈనీటిని విడుదలచేయాలని సెప్టెంబరు 12వ తేదీవరకూ ఈ జలాలు తమిళనాడుకు ఎంతో అవసరమని తేల్చింది. న్యూఢిల్లీలో జరిగిన కావేరి జలవనరుల బోర్డు సమావేశం రెండు గంటలపాట ుసాగింది. తమిళనాడు మినహా ఈ సమావేశంలో జలవనరులశాఖ అదనపు కార్యదర్శి సందీప్‌సక్సే నా ఇతర రాష్ట్రాలప్రతినిధులు ఆన్‌లైన్‌లో హాజరయ్యారు. సుదీర్ఘ చర్చల తర్వాత తమిళనాడు తమకు 24 వేల క్యూసెక్కుల కావేరి జలాలు అవసరమిన కర్ణాటక కేవలం మూడువేల క్యూసెక్కులు మాత్రమే ఇస్తామంటున్నదని వాదనలు వినిపించిన సంగతి తెలిసిందేజ. దీనిపై తాజాగా జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో తమిళనాడుకు రోజుకు ఐదువేల క్యూసెక్కుల జలాలను విడుదలచేయాని ఉత్తర్వులు జారీచేసింది. వర్షపాతం తక్కువగా నమోదుకావడం, భారీ వర్షాలు కూడా లేకపోవడం, కర్ణాటకలో ఉన్న రిజర్వాయర్లలో ఉన్న నీటిని సరఫరా చేయాలని సూచించారు. కర్ణాటక పరిధిలో ఉన్న నాలుగు డ్యామ్‌లలో ఉన్న కావేరి జలాలు ఎంతమేర నీటిని సరఫరాచేయగలవనేఇ అందచనావేయనున్నట్లు తెలిపారు. అయితే జలవనరుల శాఖనిర్వహిస్తున్న డిప్యూటిసిఎం డికెశివకుమార్ మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేస్తుందని చెప్పారు. కావేరి బోర్డు రోజుకు 7200 క్యూసెక్కులు విడబుదలచేయాలని తమిళనాడుకు వచ్చే పదిరోజులపాటు ఈనీరు ఎంతో అవసరమని సూచించింది. అయితే కర్ణాటక మాత్రం నీటిని విడుదలచేయకుండా తన రిజర్వాయర్లలోస్టోరేజిని పెంచుకుంది. సాగునీటికి జలాల వినియోగం వల్ల తమిళనాడు రిజర్వాయర్లలో జలాలు అడుగంటుతున్నాయి. కర్ణాటక తాము మూడువేల క్యూసెక్కులు మాత్రమే ఇస్తామని వాదిస్తే కావేరి బోర్డు ఈప్రతిపాదనను తిరస్కరించింది.

# సింగపూర్ అధ్యక్ష ఎన్నికల రేసులో భారత సంతతి మాజీ మంత్రి



**సింగపూర్, ఆగస్టు 30:** భారతీయ సంతతికి చెందిన సింగపూర్ వాసి తార్మాన్ షణ్ముగరత్నం సింగపూర్ అధ్యక్ష ఎన్నికల రేసులో ముందున్నారు. సెప్టెంబరు ఒకటవ తేదీ జరిగే ఎన్నికల్లో ఇద్దరు చైనా సంతతికి చెందిన వాణిజ్యవేత్తలతో పాటు ఇపుడు తమిళసంతతికి చెందిన ప్రముఖుడు కూడా సింగపూర్ అధ్యక్ష ఎన్నికల రేసులో నిలిచారు. 66 ఏళ్ల తార్మన్‌తోపాటు 75 ఏళ్ల ఎన్జీ కాక్‌సాంగ్ , మరో 75 ఏళ్ల ప్రతినిధి తాన్‌కిన్ లియాన్‌లు పోటీలో ఉన్నారు. పభుత్వ అధీనంలోని ఇన్వెస్ట్‌మెంట్‌కంపెకనీ చీఫ్‌ఎన్జీ కాక్‌సాంగ్ పనిచేసారు. ముగ్గురు వ్యక్తులమధ్యనే ఈపోటీ ఉంటున్నది. వారి ఎన్నికల ధరావతులు సింగపూర్ డాలర్ల రూపంలో 40,500 చొప్పున డిపాజిటేసారు. ఈ ముగ్గురు కూడా డిపాజిట్లు కోల్పోని విధంగా అర్హత సాధించుకోగలుగుతారని అంచనాలు వేస్తున్నారు. ప్రస్తుత అధికారంలోని పీపుల్స్ యాక్షన్‌పార్టీ ప్రభుత్వంలో తార్మన్ సీనియర్ మంత్రిగా కూడా పనిచేసారు. అధ్యక్ష రేసులోకి వచ్చేందుకే తార్మన్ రాజీనామా ప్రభుత్వ పదవులన్నింటికీ గత జులైలోనే రాజీనామా చేసారు. ఆ తర్వాతనే అధ్యక్షపదవికి పోటీకి వస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తు మొత్తం సవాళ్లతో కూడున్నదని ఈ పోటీలో తనకున్న అనుభవం, సామర్థ్యాలను అన్నింటినీజోడించి పనిచేస్తానని తార్మన్ చెప్పారు. జాతీయ,అంతర్జాతీయంగా కొన్ని దశాబ్దాల అనుభవం తనకు ఉన్నదని తార్మన్ చెప్పారు.

తనకు అవకాశం వస్తే సింగ పూర్‌ప్రజలకు మరింత ఉన్నతమైన సేవలందించేందుకు కృషి చేస్తానన్నారు. ఆర్థికవేత్తగాను, ప్రజాప్రతినిధిగాను, ఆర్థికరంగంలోని మానిటరీ అథారిటీ సంస్థకు గాను ఆయన పనిచేసారు. 2001 రాజకీయాల్లోకి చేరేముందు కూడా ఆయన ఈ ప్రముఖసంస్థల్లో పనిచేసారు. డిప్యూటీ ప్రధానమంత్రిగా 2011 నుంచి 2019 వరకూ పనిచేసారు. అంతేకాకుండా విద్యాశాఖ, ఆర్థిక మంత్రిగా కూడా పనిచేసారు. ఎన్నీ తనను తాను అభ్యర్థిగా చైనా భాషలోను, మాల్లే, తమిళ భాషలలో పరిచయం చేసుకున్నారు.సింగపూర్ అధ్యక్షపదవికి ప్రాధాన్యత ఎంతో ఉంది. రాజకీయేతర పదవి అయినప్పటికీ అధ్యక్షుడు కొన్ని కీలకవ్యవహారాల్లో ముఖ్యనిర్ణయాధికారిగా ఉంటారు. కీలక ప్రభుత్వ నియామకాల్లోను, జాతీయ ఆస్తుల పరిరక్షణ ప్రతినిధిగానూ వ్యవహరిస్తుంటారు.

### చైనా మ్యాప్ వివాదం..

# మోడీ చెప్పేవి అబద్ధాలని యేళ్లుగా చెప్తున్నా: రాహుల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్ చిన్‌లను తమ భూభాగంలో చూపుతూ చైనా విడుదల చేసిన మ్యాప్‌పై ప్రధాని మోడీ ప్రకటన చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. చైనా దురాక్రమణ విషయంలో మోడీ చెప్పే మాటలు అబద్ధమని పునరుద్ఘాటించారు. 'లడఖ్‌లో అంగుళం భూమిని కూడా చైనా ఆక్రమించలేదని ప్రధాని మోడీ చెబుతున్నారు. కానీ ఆ మాటలు అబద్ధమని నేను కొన్నేళ్లుగా మొత్తుకుంటున్నాను. చైనా దురాక్రమణ గురించి లఢఖ్ ప్రజలందరికీ తెలుసు. ఈ మ్యాప్ అంశం చాలా తీవ్రమైంది. వారు మన భూభాగాన్ని లాగేసుకున్నారు. ప్రధాని మోడీ దీనిపై ప్రకటన చేయాలి' అని రాహుల్ డిమాండ్ చేశారు. అరుణాచల్‌ప్రదేశ్, అక్సాయ్ చిన్‌లను తమ భూభాగంలో చూపుతూ చైనా రూపొందించిన మ్యాప్‌పై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఇది సరిహద్దుల వివాదాలను మరింత రగల్చడమేనని అభిప్రాయపడింది. చైనా ఆధారాల్లేకుండా మ్యాప్‌నురూపొందించిందని స్పష్టంచేసింది. అసంబద్ధమైన వాదనల ద్వారా ఇతరుల భూభాగాలను తమవని చెప్పుకోజాలరు అని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ వ్యాఖ్యానించారు. భారత్ కొన్నిరోజుల జి-20 శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో ఈ మ్యాప్‌ను విడుదల చేయడం విశేషం.

# ఆరు నెలల్లోనే రెట్టింపయిన పర్యాటకుల సంఖ్య

### దేశ పర్యాటక స్థలాలపై విదేశీయులకు పెరుగుతున్న ఆసక్తి



**న్యూఢిల్లీ,ఆగస్టు 30:** విదేశీ పర్యాటకుల రాక భారత్‌కు ఈ ఏడాదిలో గణనీయంగాపెరిగింది. గత ఏడాదితోపోలిస్తే ఈ ఏడాది 106శాతం వృద్ధి నమోదయినట్లు కేంద్రం ప్రకటించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్యకాలంలోనే ఈ విదేశీయుల రాక పెరిగినట్లు గుర్తించారు. పర్యాటకరంగం వృద్ధికోసం భారత్ శాయశక్తులా కృషిచేస్తోంది. దేశీయంగాను, విదేశీ పర్యాటకుల సంఖ్యను మరింతగా పెంచుకోవాలనిచూస్తోంది. కొవిడ 19 మహమ్మారి కాలంలో పర్యాటకరంగం కుదేలయిన సంగతి తెలిసిందే. ఈఆరునెలల కాలంలోనే భారత్‌కు 43.80లక్షలమంది పర్యాటకులు వచ్చారు. అదుప గత ఏడాది తొలి ఆరునెలల్లో 21.24 లక్షలమంది మాత్రమే రాగా ఈసంఖ్య ఈ ఏడాది రెట్టింపయింది. దేశీయ పర్యాటక రంగంలో 2021లో 677 మిలియన్లమంది ఉన్నారు. ఈసారి 1731 మిలియన్లమంది వచ్చినట్లు తేలింది. జమ్ముకాశ్మీర్‌పరంగా ఈ ఏడాది1.9 కోట్లమంది సందర్శకులుగా వచ్చారు. ఇక వారణాసిలోనికాశీవిశ్వనాథుని దేవాలయానికి భారీసంఖ్యలో వచ్చారు. మొదటిదశ కాశీ కారిడార్ పనులను ప్రారంభించారు. ఐదులక్షలచదరపు అడుగుల విస్తీర్ణంలో కారిడార్ తొలి విడత ప్రాజెక్టుపూర్తయింది. ఇప్పటివరకూ ఈఏడాది 2.29కోట్లమంది సందర్శకులు వచ్చినట్లు వెల్లడిఅయింది. అయితే కాశీవిశ్వనాథ్‌కారిడార్ నిర్మాణం ప్రారభించినతర్వాత ఇప్పటివరకూ 10కోట్లమంది భక్తులు వచ్చారని అందరూ విదేశీ పర్యాటకులే ఎక్కువమంది ఉన్నారని సిఇఒ సునీల్‌వర్మ తెలిపారు.



# బైడెన్‌కు మతి భ్రమించింది.. ట్రంప్ కీలక వ్యాఖ్యలు!

**వాషింగ్టన్, ఆగస్టు 30:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. బైడెన్‌కు పూర్తిగా మతి భ్రమించిందని ట్రంప్ విమర్శించారు. మీడియా కథనాల ప్రకారం, అధ్యక్షుడు జో బైడెన్‌కు మతి భ్రమించిందని, ఆయన చర్యల కారణంగా భవిష్యత్తులో మూడో ప్రపంచ యుద్ధం సంభవించినా ఆశ్చర్యం లేదంటూ వ్యాఖ్యానించారు. 'దేశానికి రక్షణ కవచంలా ఉండే సరిహద్దుల విషయంలో బైడెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సరిహద్దుల వద్ద ఎలాంటి రక్షణ గోడ లేకపోవడం వల్ల దేశం ప్రమాదంలో పడే అవకాశాలున్నాయి. అంతేకాకుండా డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (డిఎజె), ఎఫ్‌బిఐ (ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) అంశంలోనూ, అదేవిధంగా ఆయుధాల సమీకరణలో బైడెన్ చర్యలు దేశ భవిష్యత్తుకు హాని కలిగిస్తాయి. బైడెన్ అనాలోచిత నిర్ణయాలు, చర్యలు మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీయవచ్చు. ఆయన మానసిక పరిస్థితి ద్వారా విపత్తు సంభవించవచ్చు' అంటూ బైడెన్‌పై విమర్శలు గుప్పించారు. ఇదిలా ఉండగా, గత కొన్నాళ్లుగా ట్రంప్‌ను హ్యాష్ మనీ, ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులు చుట్టుముట్టిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో జార్జియాలోని ఫుల్టన్ కౌంటీ జైలుకు వెళ్లి 20 నిమిషాలు జైలు శిక్ష కూడా అనుభవించారు. పోలీసు రికార్డుల కోసం ఆయన ఫోటో కూడా తీశారు. అనంతరం పూచికత్తుపై విడుదలయ్యారు. అమెరికా చరిత్రలోనే మగ్‌షాట్ తీయించుకొన్న తొలి మాజీ అధ్యక్షుడిగా ఆయన నిలిచారు.

# ఒబిసిలకు గుజరాత్ స్థానిక సంస్థల్లో 27% రిజర్వేషన్



**అహ్మదాబాద్, ఆగస్టు 30:** స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపరంగా ఒబిసి కులాలకు 27శాతం కేటాయిస్తున్నట్లు గుజరాత్‌ప్రభుత్వంప్రకటించింది. ఇతర వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన ఔత్సాహిక అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుక్నుట్లు గుజరాత్ ప్రభుత్వంప్రకటించింది. పంచాయతీలు ఇతర సంస్థలు పేసా చట్టంపరిదిలోయధావిధిగా పదిశాతం రిజర్వేషన్లు అందుకుంటారు. గిరిజన జనాభా అధికంగా ఉన్న గ్రామీణప్రాంతాల్లో ఈ రిజర్వేషన్ అమలవుతుంది. గుజరాత్ ఆరోగ్యశాఖ మంత్రి రిషికేష్‌పటేల్ ప్రభుత్వ ప్రతినిధిగా రిజర్వేషన్ల వివరాలనుప్రకటించారు. 27శాతం ప్రకటించకముందు ఒబిసి కులాలకు పదిశాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో అమలయ్యేది. ఒబిసి రిజర్వేషన్లప్రక్రియ ఖరారుచేసేందుకు అధికారికంగా ఎలాంటి కమిషన్ ఏర్పాటుకాకపోవడంతో ఒబిసిల్లో నిరసన ఆగ్రహం అసహనం పెరిగింది.

అలాగే ఝువేరి కమిషన్‌నివేదికను కూడా ప్రభుత్వం అమలుచేయలేదు. దీనివల్లనే వేలాదిగా ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలు గుజరాత్‌లో వాయిదాపడుతూ వచ్చాయి. ఈ రిజర్వేషన్లప్రకటనతో ఇపుడు ఎన్నికలకు మార్గం ఏర్పడుతోంది. రెండు జిల్లా పంచాయత్‌లు, 17 తాలూకా పంచాయత్‌లు 74 నగరపాలికలు, ఆరువేల గ్రామపంచాయతీల ఎన్నికలు ఇప్పటివరకూ పెండింగ్‌లోఉన్నాయని వాటన్నింటికీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం బుధవారం ఈ కీలక నిర్ణయానికి ఆమోదం తెలిపింది. ఈ రిజర్వేషన్ల అమలువల్ల ఎస్సీ ఎస్టీ వర్గాలకు అమలవుతున్న రిజర్వేషన్లకు ఎలాంటి విఘాతం కలుగదని అన్నారు. అలాగేఎస్సీ ఎస్టీ జనాభా అత్యధికంగా ఉన్న గ్రామాల్లో అంటే వారి జనాభా 50శాతం కంటే ఎక్కువ ఉంటే ఒబిసిలకు ఎలాంటిరిజర్వేషన్ రాదు. ఇలాంటి జిల్లాలు తొమ్మిది ఉన్నాయి. 51 తాలూకాలు కూడా ఉన్నట్లు తేలింది.

# ఎన్నికల హామీ 'గృహలక్ష్మి' అమలు.. కర్ణాటకలో 1.1 కోట్ల మందికి లబ్ధి



**మైసూరు, ఆగస్టు 30:** కర్ణాటకలో అధికారంలోకి వచ్చేముందు కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగానే ప్రతి కుటుంబంలో పెద్దగా ఉన్న మహిళకు రూ.2వేల రూపాయలు నెలసరి సాయం పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించింది. గృహలక్ష్మి పథకం కింద ఈ నెలవారీ ఆర్థికసాయం పథకాన్ని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, వాయనాడు ఎంపి రాహుల్ గాంధీలు పాల్గొని ప్రారంభించారు. ఈ పథకం వల్ల కర్ణాటకలోని 1.1 కోట్లమంది మహిళలకు లబ్ధిచేకూరుతుందని సిఎం సిద్ధరామయ్య ఈసందర్భంగాప్రకటించారు. ఈకార్యక్రమంలో ఢిల్లీ పెద్దలు, సిఎంతోపాటు డిప్యూటిసిఎం డికె శివకుమార్‌కూడా పాల్గొన్నారు. మైసూరులోని మహారాజా కళాశాల మైదానంలో వేలాదిమంది హాజరయిన ఈకార్యక్రమంలో గృహలక్ష్మిపథకంప్రారంభించారు. తమ ప్రభుత్వం ప్రకటించిన ఐదు హామీల్లో ఇప్పటికే మూడు అమలుచేసామని, శక్తి, గృహజ్యోతి, అన్నభాగ్య పథకాలు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని, గృహలక్ష్మిని నాగులోపథకం కింద అమలుచేస్తున్నట్లుసిఎం సిద్ధరామయ్య వెల్లడించారు. గృహలక్ష్మి పథకానికిగాను రాష్ట్రప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 17,500 కోట్లు కేటాయించింది. ఇక ఐదో హామీ గా యువనిధిని కూడాప్రకటిస్తామని, ఇందుకోసం ఈపథకంలో డిగ్రీ నిరుద్యోగులకు మూడువేలు, డిప్లొమా హోల్డర్లకు 1500 నెలసరి ఆర్థికసాయం అందిస్తామన్నారు. ఒక విద్యాసంవత్సరంలో పరీక్షలు పూర్తిచేసి ఉద్యోగం లభించని విద్యార్థులకు ఈ ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ఆరునెలలు పూర్తి అయినా ఉపాధిలేని వారికే ఈపథకం అందుతుందని కర్ణాటక ప్రభుత్వం స్పష్టంచేసింది. ఈ స్కీం అమలుచేస్తే ఎన్నికల్లో ప్రకటించిన ఐదు హామీలను కర్ణాటక కాంగ్రెస్ నెరవేర్చినట్లవుతుంది.

# రష్యా నుంచి కాలు బయటపెట్టనున్న పుతిన్..

### అరెస్టు వారెంట్ తర్వాత తొలిసారి!



**మాస్కో, ఆగస్టు 30:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఎట్టకేలకు విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఈ యేడాది అక్టోబరులో ఆయన చైనాలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. బీజింగ్‌లో జరిగే బెల్ట్ అండ్ రోడ్ సదస్సుకు ఆయన హాజరుకానున్నట్లు తెలిసింది. ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలకుగానూ పుతిన్‌పై ఐసిసి అరెస్టు వారెంట్ జారీ చేసిన తర్వాత ఆయన చేయనున్న తొలి విదేశీ పర్యటన ఇదే కావడం విశేషం. ఈ యేడాది అక్టోబరులో జరిగే బెల్ట్ అండ్ రోడ్ సదస్సుకు హాజరుకావాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, పుతిన్‌ను ఆహ్వానించారు. ఇందుకు రష్యా అధ్యక్షుడు అంగీకరించినట్లు కూడా మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇప్పటికే పుతిన్ చైనా పర్యటన కోసం క్రెమ్లిన్ షెడ్యూల్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. గత యేడాదికి పైగా ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను సాగిస్తున్న నేపథ్యంలో పుతిన్‌పై అనేక కేసులో నమోదయ్యాయి. ఉక్రెయిన్‌లోని పిల్లలను రష్యా అపహరించుకుపోయిందన్న ఆరోపణలపై ఈ యేడాది మార్చిలో అంత ర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీచేసింది. అంటే ఐసిసిలో సభ్యత్వం ఉన్న దేశాల్లో ఆయన కన్పిస్తే అరెస్టు చేయాల్సి ఉంటుంది. దీంతో అప్పటి నుంచి ఆయన రష్యా అంతర్జాతీయ సరిహద్దులు దాటలేదు. అరెస్టు ముప్పు నేపథ్యంలో ఇటీవల దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు ఆయన హాజరుకాలేదు. ఇక సెప్టెంబరులో భారత్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే జి-20 దేశాధినేతల సమావేశానికి హాజరుకాబోనని ఇప్పటికే వెల్లడించారు. ఐసిసి నిబంధనలను భారత్ అమలు చేయాల్సిన అవసరం లేనప్పటికీ, పుతిన్ ఆ సదస్సుకు వచ్చేందుకు విముఖత చూపించారు. అలాంటిది ఇప్పుడు అక్టోబరులో చైనా వెళ్లేందుకు సిద్ధమవడం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఇక 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించిన నాటి నుంచి పుతిన్ అరుదుగా ఇతర దేశాల్లో పర్యటిస్తున్నారు. మాజీ సోవియెట్ యూనియన్ దేశాలు, ఇరాన్ మినహా ఇప్పటి వరకు మరే దేశానికి ఆయన వెళ్లలేదు. ఇక కీవ్‌పై యుద్ధానికి కొద్ది రోజుల ముందు గతేడాది ఫిబ్రవరిలో పుతిన్ చైనాలో పర్యటించారు.

## ఫ్యాక్టరీ విషవాయువు పీల్చి ఐదుగురు మృతి

**మోరేనా(ఎంపి), ఆగస్టు 30:** మధ్యప్రదేశ్‌లోని మోరేనా జిల్లాలో విషవాయువు పీల్చడం వల్ల ఐదుగురు కార్మికులు చనిపోయారు. ఒకఫ్యాక్టరీలోని ట్యాంకునుంచి ఈ వాయువు వెలువడిందని, బుధవారం ఉదయం 11 గంటలకు ఈసంఘటన చోటుచేసుకన్నట్లు తేలింది. ఇద్దరు కార్మికులు ఈ ట్యాంకుపైకి ఎక్కి తనిఖీ చేసేందుకుప్రయత్నించారని, వారికి విషవాయువు సోకడం వల్ల మృతి చెందినట్లు మోరేనా ఎస్డీఎం భూపేంద్రసింగ్‌కు ష్వాహ్ తెలిపారు. అలాగే ఫ్యాక్టరీ లోనే ఉన్న మరో ముగ్గురు కార్మికులు కూడా ఈ విషవాయువు పీల్చడం వల్ల మృతిచెందారని తేలింది. వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించామని, అప్పటికే వారు చనిపోయినట్లు సివిల్‌స్జన్‌గజేంద్రసింగ్ తోమర్ చెప్పారని ఎస్డీఎం తెలిపారు. ఈసంఘటనకు సంబంధించి పూర్తి విచారణకు ఆదేశించామని, దర్యాప్తుకోసం కేసు నమోదుచేస్తున్నట్లు కూడా తెలిపారు.

### శిక్ష నిలిపివేసినా ఇమ్రాన్‌కు దక్కని ఊరట..

# మరో కేసులో జైలుకే వచ్చి విచారించిన జడ్జి



**ఇస్లామాబాద్, ఆగస్టు 30:** తోషాఖానా అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు ట్రయల్ కోర్టు విధించిన మూడేళ్ల శిక్షను అక్కడి హైకోర్టు నిలిపివేసిన విషయం విదితమే. దీంతో ఆయన జైలు నుంచి బయటకు వస్తారని భావించినప్పటికీ మాజీ ప్రధానికి మాత్రం ఊరట లభించలేదు. అధికారిక రహస్యాలను బహిరంగ పరిచారన్న ఆరోపణలపై నమోదైన మరో కేసుకు సంబంధించి జైల్లోనే విచారణ జరిపిన ప్రత్యేక న్యాయమూర్తి ఇమ్రాన్‌కు సెప్టెం బరు 13 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. దీంతో ఇమ్రాన్ జైలుకే పరిమి తమయ్యారు. ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్ పంజాబ్ ప్రావిన్సులోని అటక్ జైల్లో ఉన్నారు. తోషాఖానా కేసులో హైకోర్టు శిక్షను నిలిపివేయడం మరో కేసులో ఆయన విచారణ ఎదుర్కోవాల్సి రావడంతో ఇమ్రాన్‌ను బయటకు తరలిస్తే భద్రతా సమస్యలు ఏర్పడతాయని అంతర్గత వ్యవహారాల శాఖ ఆం దోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో సైఫర్ కేసుపై జైల్లోనే విచారణ జరపాలని పాక్ న్యాయశాఖ నిర్ణయించింది. దీంతో న్యాయమూర్తి అబ్దుల్ హసన్నత్ జుల్క ర్నియన్ అటక్ జైలుకే వచ్చి విచారణ జరిపారు. అనంతరం ఇమ్రాన్‌కు సెప్టెం బరు 13 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. మరోవైపు తోషాఖానా అవినీతి కేసులో ఆయనకు జిల్లాకోర్టు ఈ నెల 5న విధించిన మూడేళ్ల జైలు శిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు సస్పెండ్ చేసింది. రూ.లక్ష పూచీకత్తుపై ఖాన్‌ను విడుదలచేయాలని ఆదేశించింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు తమ అధినేత కు ఉపశమనం దొరికిందని పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ పార్టీ భావిం చినప్పటికీ, వారి ఆశలు గల్లంతయ్యాయి.

# పుణేలో ఘోర అగ్నిప్రమాదం: నలుగురు కుటుంబసభ్యులు మృతి

**పుణె, ఆగస్టు 30:** ఎలక్ట్రిక్ హార్డ్‌వేర్ షాపులో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. ఈ విషాద సంఘటన మహారాష్ట్రలోని పుణె జిల్లాలోని పింప్రి చించ్‌వాడ్ పట్టణంలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పంప్రి చించ్వాడ్‌లోని చిఖ్లీ ప్రాంతంలోని పూర్ణా నగర్‌లోని పూజా హైట్స్ భవనంలో ఉన్న దుకాణంలో ఉదయం 5:30 గంటలకు ఈ సంఘటన జరిగింది. దీంతో భవనం యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న హార్డ్‌వేర్ షాప్ మెజ్జనైన్‌పై నిద్రిస్తున్న ఇద్దరు మైనర్లు సహా నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మంటలను ఆర్పి మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని చిమ్నారం చౌదరి (48), నమ్రతా చిమ్నారం చౌదరి (40), భవేష్ చౌదరి (15), సచిన్ చౌదరి (13)గా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కాగా ఈ ప్రమాదం షార్ట్-సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.



డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణకు వినతిపత్రం సమర్పిస్తున్న కేబుల్ ఆపరేటర్లు

# అంతరాయం లేకుండా ఎపి ఫైబర్ సేవలు : డిప్యూటీ సిఎం కొట్టు

**తాడేపల్లిగూడెం,ఆగస్టు30,ప్రభాతవార్త:** ఏపీ ఫైబర్ నెట్ సేవలు అంతరాయాన్ని నివారించాలని కోరుతూ పలువురు కేబుల్ ఆపరేటర్లు బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణను కలిసి విన్నవించారు. ఈ మేరకు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. సుమారు గత ఆరు నెలలుగా ఏ.పి.ఫైబర్ సేవలు ప్రతీ రోజు పది గంటలు ఆగిపోయి అంతరాయం కలుగుతోందని వారు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనివలన తమ వినియోగదారులు మరో నెట్‌వర్క్ కు మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఏ.పి.ఫైబర్ అంతరాయం వలన తమ కనెక్షన్లు తగ్గిపోతున్నాయని ఆందోళన చెందారు. దీనిపై ఏ.పిఫైబర్ టెక్నికల్ టీమ్ కు ఫిర్యాదు చేసినా ఎటువంటి స్పందన లేదని తెలియజేసారు. ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ స్పందించి కేబుల్ ఆపరేటర్ల సమక్షంలోనే ఏ.పి.ఫైబర్ మేనేజింగ్ డైరెక్టర్ మధుసూధన్ రెడ్డితో ఫోనులో మాట్లాడి ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైన సాంకేతిక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్లు డి.బుజ్జినాయుడు, పి.దుర్గారావు, ఆర్.శివకృష్ణ, కె.మురళి, జి.కె.వి.సుధాకర్, పి.వి.చౌదరి తదితరులు పాల్గొన్నారు.



పుంగనూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న దస్తావేజులేఖరులు

# ఆన్‌లైన్ ప్రిటింగ్ రిజిస్ట్రేషన్ పత్రాలు వృథా

## దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్

**పుంగనూరు,ఆగస్టు 30 ప్రభాతవార్త :** రాష్ట్ర రిజిస్ట్రేషన్ విధానంలో కొత్త ఆలోచన అంటూ ప్రైమ్ 2.0 విధానాన్ని అందుబాటులోనికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని,ఈవిధానం ద్వారా వచ్చే ప్రింట్‌లన్నీ ఒకేలా ఉండడంతో దీనిని బ్యాంకులు,కోర్టులు అంగీకరిం చవని,దీని వల్ల ప్రజల ఆస్తులకు భద్రత,రక్షణ ఉండబోదని దస్తావేజులేఖరుల సంఘ రాష్ట్రనాయకులు, పుంగనూరు సబ్‌డివిజన్ నాయకులు కాసలనాటి రామమూర్తి,పూల త్యాగరాజులు పేర్కొన్నారు.బుధవారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరులు పెన్‌డౌన్ సమ్మెకు దిగారు. ఈసందర్భంగా సంఘ అధ్యక్షుడు కాసలనాటి రామమూర్తి,కోశాధికారి పూల త్యాగరాజులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బుధ, గురు వారాలు రెండురోజుల పాటూ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద దస్తావేజులేఖరులు పెన్‌డౌన్ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వము పూర్తిగా అసం బద్ధమూ, ఆచరణీయం కాని ప్రైమ్ 2.0 విధానం ద్వారా ఆన్‌లైన్ ప్రింటింగ్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు చర్యలు తీసుకుంటోందన్నారు. ఈయితే ఈ విధానంలో ఆస్తుల కొనుగోలు దారులకు ఆన్‌లైన్‌ద్వారా తీసిచ్చే ప్రింట్‌నే ఒరిజినల్‌గా భావించాల్సి వస్తుందన్నారు. నేటి సాంకేతిక పరిస్థితుల కాలంలో అనేక మోసాలకు పాల్పడుతున్న నేరస్తులు ఇటువంటి విధానం ద్వారా సులభంగా అనేక నకిలీ పత్రాలు రూపొందించగలరని,దీనివల్ల ప్రజా ఆస్తులకు దారుణమైన ఆపద వాటిల్లబోతోందని వారు ఆందోళన చెందారు. తరతరాలుగా వస్తున్న దస్తావేజు వ్రాయడం అనేపద్ధతి వల్ల ఇప్పటివరకు ప్రజాస్తులకు ఎటువంటి ఆపద,నష్టమూ వాటిల్లలేదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇదివరకే ఇటువంటి సాహసమొకటి చేసిందని,దాని పర్యవసనంగా అనేక ఇబ్బందులు పడాల్సివచ్చిందని కూడా వారు గుర్తుచేశారు. దీంతో పాటూ ఆన్‌లైన్ ప్రింటింగ్ విధానం వల్ల రాబోయే కాలంలో నకిలీబెడద తీవ్రతరమౌతుందన్నారు. ఈమేరకు నిరసన పత్రాన్ని వారు స్థానిక సబ్‌రిరిస్ట్రార్ బాలాజీకు అందచేశారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.దస్తావేజు లేఖరుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని కోరుతూ పిఎంకే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్‌కు వినతిపత్రం అందచేశారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి

# నిరంతరం వాసవి వనిత క్లబ్‌ల సేవలు

## ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి

**తాడేపల్లిగూడెం,ఆగస్టు30,ప్రభాతవార్త:** వాసవి వనిత క్లబ్‌లు సేవా పరంపర నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఒక రోజు పర్యటన నిమిత్తం వచ్చిన ఆమె పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి సత్రంలో ఆమె మాట్లాడారు. 32 జిల్లాల్లో వాసవి వనిత క్లబ్ విస్తరించి ఉందని, సేవా కార్యక్రమాలు అమలులో ఈ జిల్లా అగ్రభాగాన ఉందన్నారు. సమాజంలో నిరుపేదలకు ఆదుకునేందుకు వాసవి వనిత క్లబ్‌లు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. తాడేపల్లిగూడెం వాసవి వనిత క్లబ్ అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి ముందంజలో నిలిచిందన్నారు. జోన్ ఛైర్‌పర్సన్ నున్న శ్రీనాగలక్ష్మి మాట్లాడుతూ 62సంవత్సరాల చరిత్రలో మొదటిసారి ఒక మహిళ అంతర్జాతీయ అధ్యక్షురాలు కావడం చాలా ఆనందదాయకమన్నారు. తాడేపల్లిగూడెం వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ ఆల పాటి అచ్యుతలక్ష్మి మాట్లాడుతూ తాము ఈ సంవత్సరం ఇన్ని కార్యక్రమాలు చేయడానికి సహ కరిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ అదనపు కోశాధికారి నాగసూరి మురళీమోహనరావు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గమిని సుబ్బారావు, జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ గాదంశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు మండవల్లి చెన్న నాగేంద్రరావు, పూర్వాధ్యక్షులు ఒబిలిశెట్టి నటరాజ్, ఆలయ కార్యదర్శులు ఆలపాటి చిన్నా, కె.శ్యామ్, కోశాదికారి నున్న బాల త్రిపుర సుందరరావు ప్రభృతులు హాజరయ్యారు.

# కళాకారులకు,సాంకేతిక నిపుణులకు గుర్తింపు కార్డులు

## ఎపిఎఫ్‌డీసీ ఛైర్మన్ పోసాని కృష్ణమురళి

## సెప్టెంబరు 19 నాటికి నంది నాటకాలకు తుది ప్రదర్శనలు ఎంపిక

## సభ్యత్వాలు,ఐడీ కార్డుల కోసం కమీషన్లుండవు

## అల్లు అర్జున్ మంచివాడు,అవార్డు రావడం అభినందనీయం



**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కళాకారులకు అండగా ఉంటామని,వారందరికి గుర్తింపు కార్డులు,పలు సదుపాయాలు కల్పిస్తామని ఏపీఎఫ్‌డీసీ ఛైర్మన్ పోసాని కృష్ణమురళి వెల్లడించారు.ఇందుకోసం వారి నుంచి సభ్యత్వ రుసుముగాని కమీషన్ తీసుకోమని స్పష్టం చేసారు.నంది నాటక అవార్డులకు ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉత్తమ కళాకారులను ఎంతో పారదర్శకంగా ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.118 దరఖాస్తుల్లో 39ని తుది ప్రదర్శనకు ఎంపిక చేసినట్లు తెలిపారు.తుది ప్రదర్శనకు సెప్టెంబరు 19 కల్లా కళాబృందాలను ఎంపిక చేస్తామన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ఐదు విభాగాల్లో నంది అవార్డులకు ఎటువంటి విమర్శలకు తావులేకుండా ఉత్తమ కళాకారును ఎంతో పారదర్శకంగా ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.బుధవారం పోసాని మీడియాతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో కళాకారులకు, టెక్నిషియన్లుకు అందరికి అండగా నిలిచే దిశలో చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందాలన్నదే ఆయన ఆకాంక్ష అన్నారు. సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా సినిమా,బుల్లితెర కళాకారులకు,సాంకేతిక నిపుణులకు ఐడీ కార్డులు ఇస్తామన్నారు.దాని వల్ల బయటవారికి ఆర్టిస్టుల ఎంపిక సులభతరమవుతుందన్నారు., సినిమా రంగంలో మా అసోషియేషన్ ఉందని కానీ, అక్కడ సభ్యత్వం కావాలంటే డబ్బులివ్వాలనా న్నరు.ఇతర అసోషియేషన్‌లోను డబ్బులు తీసుకుంటారన్నారు.కానీ ఇక్కడ ఒక్క రుపాయి కుడా కమీషన్ తీసుకోమన్నారు.జూనియర్ ఆర్టిస్టులు ఎంతో కష్టపడుతున్నా వారి డబ్బు సగం ఏజెంటే తింటున్నాడన్నారు.వారికి రూ.400 ఇస్తే అందులో ఏజెంట్ కమీషన్ తీసుకుంటున్నాడు, కాబట్టి ఏజెంటు మధ్యవర్తిత్వమే వద్దు అన్నాడు,డైరెక్టర్ ఆన్‌లైన్‌లో సెర్చ్ చేస్తే కళాకారుల వివరాలన్ని వస్తాయన్నారు. ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా సినిమాలు చేయాలన్నారు.వారికి ఇంకా ఎటువంటి రాయితీలు ఇవ్వాలన్నదే ఆలోచిస్తున్నామన్నారు.అల్లు అర్జున్‌కు జాతీయ ఉత్తమ నటుడి అవార్డు రావడంపై ఆయన స్పందిస్తూ బన్నీ చాలా మంచివాడన్నారు.నన్ను ఎంతో అభిమానిస్తాడన్నారు. ఓసారి నాకు రూ.5లక్షలు ఇచ్చాడన్నారు.నాకెందుకిచ్చావని అడిగితే మీరు డబ్బు వృథా చేయరన్నారు. చాలా మంది ఆపరేషన్ చేయించారు.అది నాకు తెలుసు,మీరు మంచిపనికై ఉపయోగిస్తారు.అందుకే ఇచ్చానన్నారు.ఆ డబ్బును ఆర్థిక స్తోమత లేని చదువు ఆపేసిన ముగ్గురు విద్యార్థులకు,చెరో లక్షన్నర ఇచ్చానన్నారు. దాన్ని చదువు కోసం వాడమని చెప్పాను. మిగిలిన రూ.50వేలను మళ్ళీ ముగ్గురికి పంచేసి కొత్త బట్టలు కొనుక్కోమన్నాను.ఈ డబ్బులిచ్చింది అల్లు అరు జ్జన్,ఆయనకు కృతజ్ఞతలు చెప్పమని లైవ్‌లో పిల్లలతో థ్యాంక్స్ చెప్పించినట్లు పోసాని తెలిపారు.నంది నాటకాలకు సంబంధించిన ఆయన ఎండీ తుమ్మా విజయకుమార్‌రెడ్డి జ్యూరీ సభ్యులతో సమావేశమై ప్రాథమిక పరిశీలనకు సభ్యులు అనుసరించాల్సి తీరును వివరించారు.పద్యనాటక విభాగానికి సంబంధించిన న్యాయ నిర్ణేతలు తమ పర్యటనను సెప్టెంబరు 8న, కర్నూలు నుండి ప్రారంభించి 18వ తేదితో విశాఖలో ముగిస్తామన్నారు.సాంఘిక నాటకం,యువజన నాటిక విభాగం న్యాయనిర్ణేతలు సెప్టెంబర్ 10న పిఠాపురంలో ప్రారంభమై,18వ తేదితో కర్నూలులో తమ పర్యటనను ముగిస్తారన్నారు. కర్నూలులో తమ పర్యటనను ముగిస్తారన్నారు. అదే విధంగా సాంఘిక నాటికలు, బాలల నాటికల న్యాయ నిర్ణేతలు సెప్టెంబరు 7న అనంతపురంలో ప్రారంభమై 18వ తేదిన విశాఖపట్టణంలో తమ పర్యటన ముగిస్తారన్నారు. తుది ప్రదర్శనకు అర్హమైన కళా బృందాలను సెప్టెంబరు 19న ప్రకటిస్తామన్నారు. నాటకరంగ తెలుగు రచనలకు సంబంధించి ఆచార్య అప్పాజోశ్యుల సత్యనారాయణ(చీరాల),ఆచార్య ఎన్‌వి కృష్ణారావు(గుంటూరు), న్యాయ నిర్ణేతలుగానియమించామన్నారు. పద్యనాటక విభాగానికి కురుటి సత్యనాయుడు(విశాఖ),ఎమ్.కుమార్‌బాబు(తెనాలి),మెతకపల్లి సూర్యనారాయ యాదవ్(ఏలూరు),సాంఘిక నాటకం,యువజన నాటికకు ఆకుల మల్లేశ్వ రరావు(తిరుపతి), పి.శివప్రసాద్(విశాఖపట్టణం), ఎస్‌ఆర్ఎస్ ప్రసాద్( పొద్దుటూరు), సాంఘికబాలల నాటికవిభాగానికి డాక్టర్ కెజి వేణు(విశాఖ),డా.దాసిరి నల్లన్న(తిరు పతి), పి.సుమ(సుబ్రహ్మణ్యంఒంగోలు),న్యాయనిర్ణేతలుగా నియమించడం జరిగిందన్నారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించాలి

## రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

**అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** కరోనా కన్నా కరువు ప్రమాదకరమని అనంతపురం ఉమ్మడి జిల్లాలో పూర్తి స్థాయి వర్షాభావ పరిస్థితి నెలకొన్న దృష్ట్యా ఉమ్మడి అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని వక్తలు అభిప్రాయపడ్డారు. కరువు నివారణకు ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బుధవారం అనంతపురంలోని ఎన్‌జిఒ హోంలో నిర్వహించిన సమావేశంలో అన్ని పార్టీల నాయకులు, రైతు సంఘాల నాయకులు, మేధావులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, కరువును జయించే ప్రణాళికలపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో కొద్ది మొత్తం సాగుచేసిన వేరుశనగ, ఆముదం పంటను రక్షించుకునే చర్యలపై చర్చించారు. గతంలో జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులు మళ్లీ దాపురించాయని వాటిని ఎలా ఎదుర్కోవాలో విభిన్న ప్రణాళికలు రచించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. పంటకు నీరు అందించే ప్రణాళికు చేపట్టాలన్నారు. ఎలినినో ప్రభావంతో దక్షిణ భారతదేశంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన కారణంగా అనంతపురం జిల్లాలో కూడా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, జిల్లాలో 84 శాతం లోటు వర్షపాతం నమోదైందన్నారు. సీనియర్ శాస్త్రవేత్త వాసుదేవరెడ్డి మాట్లాడుతూ జిల్లా రైతులకు వాతావరణ పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామని వేరుశనగ పంటను తగ్గించి చిరుధాన్యాలను సాగుచేయాలని సూచించామని అయినప్పటికి చాలా మంది రైతులు వేరుశనగ వైపే వెళుతున్నారన్నారు. వాతావరణ పరిస్థితులను మరింత క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి డ్రాప్లర్ రాడర్‌ను జిల్లాలో ఏర్పాటు చేయగలిగితే ఖచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించగలిగేందుకు అవకాశం వుంటుందన్నారు. ఉరవకొండ ప్రాంతానికి చెందిన మహిళా రైతు గంగమ్మ మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా తాము సాగుచేసిన పంట పూర్తిగా నష్టపోయామని ప్రభుత్వాలు కనీసం ఇప్పటికైనా రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలన్నారు. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ పశువుల మేతకు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రక్షక తడుల వైపు కానీ రెయిన్‌గన్‌ల గురించి కానీ ఆలోచించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ద్వారా జిల్లాలోని ఐదు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ కిందకు తీసుకుని దాదాపు 6 ఎకరాల పంట కాపాడగలిగామని ఏఎఫ్ఏ కళాశాల సిబ్బంది తెలిపారు.



రైతుల సమస్యలను వివరిస్తున్న మహిళా రైతు గంగమ్మ, సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయశాస్త్రవేత్త సహదేవరెడ్డి

ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి గేయానంద్, సిపిఎం నాయకుల రాంభూపాల్, రామిరెడ్డి, టిడిపి నాయకులు సరిపూటి రమణ, బిజెపి నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, రైతు సంఘం నాయకులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వీరభద్రారెడ్డి, సురేంద్రారెడ్డి, జనవిజ్ఞానవేదిక డాక్టర్ ప్రసూన, రిటైర్డ్ తహశీల్దార్ శిలా జయరామప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగు దాడిలో భార్యభర్తలు మృతి, మరొకరి పరిస్థితి విషమం

## ఏనుగును బంధించడానికి కుప్పం నుండి కుంకీలు రాక

**చిత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలో బుధవారం ఓ ఒంటరి ఏనుగు బీభత్సం సృష్టించింది. మండలంలోని 190 రామాపురం దళితవాడకు చెందిన భార్యభర్తలు వెంకటేష్(52), సెల్వి(48)లపై ఒంటరి ఏనుగు దాడి చేసి వారిని హతమార్చింది. అంతకుముందు ఈ ఏనుగు బసవపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కార్తీక్(30)పై మామిడితోటలో దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఏనుగు దాడిలో తీవ్రంగా గాయపడిన కార్తీక్ పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా వుంది. కార్తీక్ ప్రస్తుతం వేలూరు సిఎంసి ఆసుత్రిలో చికిత్స పొందుతున్నాడు. అటవీ ప్రాంతం నుండి గుడిపాల మండలంలోని గ్రామాల్లోకి ప్రవేశించిన ఈ ఒంటరి ఏనుగు బుధవారం తెల్లవారుజాము నుండి రాత్రి వరకు ఇటు అధికారులు, అటు ప్రజలను ముప్పతిప్పలు పెడుతోంది. ఈ ఏనుగును ఎలాగైనా నివాస ప్రాంతాల నుండి అడవిలోకి తీసుకెళ్ళడానికి అటవీశాఖ అధికారులు, పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం ఫలితం ఇవ్వడం లేదు. ఒంటరి ఏనుగు అడవిలోకి వెళ్ళకుంటే కుప్పం నుండి శిక్షణ పొందిన ఏనుగులు(కుంకీ)లను తీసుకువచ్చి పట్టివేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. చిత్తూరు రూరల్ మండలం తుమ్మిందపాళెం అటవీ ప్రాంత పరిసరాల్లో బుధవారం తెల్లవారుజాము రెండు ఏనుగులు హాల్‌చల్ చేశాయి. ఈ రెండు ఏనుగుల్లో ఒక ఏనుగు మళ్ళీ అటవీ ప్రాంతంలోకి వెళ్ళిపోగా దారి తప్పిన రెండవ ఏనుగు ఒంటరి అయ్యింది. ఈ ఒంటరి ఏనుగు గుడిపాల మండలంలోకి ప్రవేశించింది. తెల్లవారుజాము 5.30 గంటల ప్రాంతంలో బసవపల్లి గ్రామ పరిసరాల్లోని మామిడి తోటలో ఒంటరి ఏనుగు వుండటం అదే గ్రామంకు చెందిన కార్తీక్ చూసి స్నేహితులను పిలుచుకొని వెళ్ళాడు. ఈ క్రమంలో ఏనుగు కార్తీక్‌పై దాడి చేసి తొండంతో విసిరి కొట్టింది. ఇది చూసి కార్తీక్ స్నేహితులు అక్కడి నుండి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పారిపోయి ఈ విషయంను గ్రామస్తులకు చెప్పారు. గ్రామస్తులు అటవీ, పోలీసు శాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు ఉదయం 6.30 గంటలకల్లా సంఘటనా స్థలం చేరుకొన్నారు. ఏనుగును ఎలాగైనా అటవీ ప్రాంతంలోకి తరిమివేయాలని భావించి అటవీశాఖ, పోలీసు అధికారులు ప్రయత్నిస్తున్న క్రమంలో ఏనుగు కట్టకిందపల్లె మీదుగా వెళ్తుండగా దాని దారి మళ్ళించడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఏనుగు 190 రామాపురం దళితవాడుకు చెందిన భార్యభర్తలు వెంకటేష్, సెల్విలు తమ వ్యవసాయ పొలంలో కలుపు తీస్తుండగా వారిపై దాడి చేసి ఏనుగు వారిని కిరాతకంగా కాళ్ళతో తొక్కి, తొండంతో కొట్టి కిరాతకంగా చంపివేసింది. అప్పటికే కోపోద్రిక్తంగా వున్న ఒంటరి ఏనుగు పరిసరాల్లో కన్పించిన రెండు పశువులపై దాడి చేసి చంపివేసింది. ఏనుగు చంపివేసిన మృతదేహాలను వెంకటేష్ కుటుంబ బం ధువులు చిత్తూరు-వేలూరు రహదారిపై తీసుకెళ్ళి న్యాయం కోసం ధర్నా చేశారు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ ఎంసి విజయానందరెడ్డి, డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డిలు మృతదేహాలతో బంధువులు చేస్తున్న ధర్నా వద్దకు వచ్చి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మృతి చెందిన ఒకొక్కరికి ప్రభుత్వం రూ.5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందని పేర్కొన్నారు. అలాగే ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ఎంసి విజయానందరెడ్డి మృతి చెందిన ఇద్దరికి తన సొంత నిధులు రూ.2లక్షలు చెల్లించారు. ఏనుగు గ్రామాల్లోకి వెళ్ళకుండా డిఎఫ్ఓ చైతన్యకు మార్‌రెడ్డి, ఫారెస్ట్‌కన్జర్‌వేటర్ నాగేశ్వరరావు, వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రవిశం కర్‌రెడ్డి, వెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాలకృష్ణారెడ్డి, డిప్యుటీ రేంజర్ స్వప్న, తహసిల్దారు బాబు రాజేంద్రప్రసాద్, ఎంపిడిఓ రాజశేఖర్ తదితరులు చర్యలు తీసుకొంటున్నారు.



# ఇంజినీరింగ్ విభాగం పని తీరు మార్చుకోవాలి: పనుల్లో వేగం పెంచాలి: ఛైర్మెన్ సమీక్ష

**శ్రీకాళహస్తి,ఆగస్టు 30 ప్రభాతవార్త:** అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి,స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుదలగా ఉన్నారు.కానీ శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం ఇంజనీరింగ్ అధికారుల తీరు బాధాకరంగా ఉందని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అసంతృప్తి వ్యక్తం చేసారు.బుధవారం పరిపాలనా భవనంలోని చాంబర్‌లో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించారు.ఈ సందర్భంగా పలు అబివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు.పనుల్లో వేగం పెంచాలన్నారు.దేవస్థానంకు నిధులకు కొరత లేదు.మరి ఎందుకు పనులు నత్తనడకన సాగుతున్నాయి? అని ప్రశ్నించారు. ఇంజనీరింగ్ అధికారులు తమ తీరునుమార్చుకోవాలని సూచించారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో నిత్యం ఎందుకు పరిశీలించటం లేదని ప్రశ్నించారు.

**వర్షాలు వస్తున్నాయి?వరదరాజస్వామి ఆలయ నిర్మాణం రాయి తెప్పిచండి:** శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతిష్టత్మకంగా పురాతన ప్రసన్నవరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణం కార్యక్రమాలు రూ.10కోట్లతో చేపట్టారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టిన పనులకు సంబంధించి రాళ్ళను కుప్పం నుంచి తెప్పిస్తున్నారు. ఇక్కడ ఆలయం 15లేయర్స్‌తో చేపట్టడం జరిగింది. అయితే నాల్గవ లేయర్ పనులు జరుగుతున్నాయని అక్టోబర్ నుంచి వర్షాలుమొదలౌతున్నాయి.కుప్పం నుంచి రాయిని తెప్పించి స్కిట్ కళాశాల వద్ద లేదా లోబావిలో ఏర్పాటు నిల్వ చేసుకోవాలని ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచించారు. ఇక ముత్యాలమ్మగుడి వద్ద రూ.40లక్షలతో పునర్నిర్మాణం చేపట్టుటకు టెండర్లు పిలిచారు. పనులు ఎప్పుడు చేపడతారు? ఎప్పుడు పనులు చేపడతారని ప్రశ్నించారు.నవంబర్‌లో కొత్త ఆలయం నిర్మించి గంగమ్మజాతరను నిర్వహించాలని యోచిస్తున్నట్లు ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

**సన్నిధి వీధి పనులు చేపట్టండి:** శ్రీకాళహస్తీశ్వరాలయం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా దిగువ సన్నిధివీధిలో నిర్మిస్తున్న రూ.40లక్షలతో కాలువ నిర్మాణం పనులను సమీక్షించారు. ఇంజనీరింగ్ అధికారులు కాలువ నిర్మాణం పనులు పూర్తి అయినట్లు తెలిపారు. త్వరలోనే రోడ్డు నిర్మాణాన్ని చేపట్టుటకు అంచనాలు తయారు చేస్తున్నామని వివరించారు. అక్కడ సిమెంటు రోడ్డును నిర్మించాలని ఛైర్మెన్ ఇంజనీరింగ్ అదికారులను సూచించగా మొదట తారురోడ్డు నిర్మిద్దామని సలహా ఇచ్చారు.ఇప్పటికే కాలువ నిర్మాణం పూర్తి అయ్యిందని విద్యుత్ పోల్స్‌ను తొలగిస్తున్నామని ఇంజనీరింగ్ అధికారులు వివరించారు.కాగా నిర్మాణంలో ఉన్న లోబావి రోడ్డు పనులను సత్వరంగా పూర్తి చేయాలని ఛైర్మెన్ శ్రీనివాసులు సూచించారు.సమీక్షల్లో ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇలు పాల్గొన్నారు.



ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షిస్తున్న ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

# యాత్ర సృష్టించిన ప్రభంజనమే ప్రజామద్దతుకు తార్కాణం

## లోకేష్ యువగళం' 200 రోజుల సందర్భంగా అచ్చెన్నాయుడు వ్యాఖ్య

**అమరావతి, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** అకుంఠిత దీక్షతో తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్రం 200 రోజులకు చేరుకుని ఆయన లోకప్రియనేత అయ్యారని ఎపి తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం ఆయన స్పందించారు. లోకేష్ పాదయాత్ర ఊహించిన దానికంటే విజయవంతంగా ముందుకు సాగుతోందన్నారు.. వినూత్న రీతుల్లో ప్రజలతో ఆయన మమేకం అవుతున్నారని పేర్కొనానరు. ఈ యాత్ర సృష్టించిన ప్రభంజనమే ప్రజా మద్దతుకు తార్కాణమని అన్నారు. యాత్ర విజయంపై అనుమానాలు పటాపంచలయ్యాయని, స్వయం ప్రకాశిత నాయకుడిగా లోకేష్ ఆవిర్భవించారన్నారు. తెదేపా భావినాయకత్వం ప్రశ్నకు దొరికి సమాధానమే లోకేష్ అని వ్యాఖ్యానించారు.దాదాపు పదేళ్ల క్రితం రాజకీయ అడుగులు వేసి, ఒకసారి మాత్రమే ఎమ్మెల్సీగా ఉండి తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కుమారిడిగా గుర్తింపు ఉన్నా, లోకేష్ నేడు స్వయం ప్రకాశితుడై భావిస్తున్నారన్నారు. 400 రోజుల్లో 4వేల కిలోమీటర్ల దూరం నడిచి ప్రజలతో మమేకమై వారు పడుతున్న కష్టనష్టాలను సమగ్రంగా అవగాహన చేసుకోవటానికి యువగళం పాదయాత్ర చేస్తానని గత ఏడాది చివరిలో లోకేష్ ప్రకటించినట్టు అందరూ ఆశ్చర్యపోయారన్నారు. అధికార పార్టీవారు అయితే ఆయన పాదయాత్ర విఫలం కావాలని కూడకోరుకున్నారని అన్నారు. పెద్ద అంచనాలు లేకుండా ప్రారంభమైన లోకేష్ యువగళం యాత్ర మొదటి కొద్దిరోజుల్లోనే తన ప్రభావాన్ని చూపించిందన్నారు. జనవరి 27న కుప్పంలో ప్రారంభమైన ఆయన పాదయాత్ర ఇవాల్టికి 200 రోజులుపూర్తిచేసుకుం దన్నారు.ప్రజాధరణను పెంచుకుంటూ ఒకప్రభంజనంలా మారి సాగుతోందన్నారు.

## నేడు రాష్ట్రవ్యాప్తంగా సంఘీభావ యాత్రలు: టిడిపి పిలుపు

**అమరావతి, ఆగస్టు 30,ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర నేటికి 200 రోజులు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో 3 కి.మీ మేర సంఘీభావ పాదయాత్రలు నిర్వహించాలని తెదేపా పిలుపు నిచ్చింది.200 రోజులుగా సాగుతున్న పాదయాత్ర ఇప్పటికి 77 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2710 కిమీ పూర్తిచేసుకుందని పార్టీ పేర్కొంది.

# బిజెపీ,టీడీపీ కలవాలని అనుకుంటే ఎవరు ఆపుతారు?

## వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి సజ్జల




**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ,బిజెపిని కలవాలని అనుకుంటే ఎవ్వరు ఆపుతారని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.ఎన్టీఆర్ రూ.100 నాణం విడుదల సాకుతో రాష్ట్రపతి భవన్‌లో బిజెపి నాయకురాలు దగ్గుపాటి పురంద్రేశ్వరి, చంద్రబాబులు రాజకీ యాలు చేసారన్నారు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిజెపిని, టీడీపీని కల్పడానికి పురంద్రేశ్వరి కీలకంగా వ్యవహరిస్తుందన్నారు.ఆమె నిజరూ పం ఇప్పుడు బయటపడుతుందన్నారు.ఆమె ప్రవర్తనకు ఎన్టీఆర్ ఆత్మఘోషిస్తుందన్నారు.లక్ష్మీపార్వతిని ఎన్టీఆర్ లక్షలమంది అధికారికంగా పెళ్ళి చేసుకున్నారు. లక్ష్మీపార్వతిని ఎన్టీఆర్ ధర్మపత్నిగా ప్రజలు ఒప్పుకున్నారన్నారు. ఎన్టీఆర్ నాణం విడుదల సందర్భంగా ఆమెను పిలవకుండా ఎన్టీఆర్ ఆత్మక్షోభకు గురిచేసారని ఆవేదన వ్యక్తం చేసారన్నారు.చంద్రబాబు సొంత గుర్తింపు లేదన్నారు. ఎన్టీఆర్ పేరు,పార్టీ వాడుకున్నారని విమర్శించారు.చంద్రబాబు బఫూన్‌కి ఎక్కువ, జోకర్‌కి తక్కువ అంటూ సెటైర్లు వేసారు.చంద్రబాబు గేట్లు తెరిస్తే వైకాంగ్రెస్ పార్టీ ఉండదని చంద్రబాబు పరాచికరాలు ఆడుతున్నారన్నారు. పవన్ కల్యాణ్,బిజెపీ పొత్తు ఉహగానాలు లేకుంటే లోకేష్ పాదయాత్ర క్యాడర్ రారన్నారు. చంద్రబాబుకు దేని మీద నమ్మకం లేదన్నారు. చంద్రబాబుకి దేని మీదా నమ్మకంలేదన్నారు. ఢిల్లీవెళ్ళి చంద్రబాబు జేపీ నడ్డాతో ఒంగి.ఒంగి నంగి గా మాట్లాడన్నారన్నారు.చంద్రబాబుతిట్టి,గంటలో కాళ్ళు పట్టుకోగలడన్నార న్నారు. మోడీ కుటుంబాన్ని కుడా చంద్రబాబు గతంలో తిట్టారని సజ్జల గుర్తు చేసారు.

## ఎమ్మెల్యే జ్యోతుల కుమార్తె వివాహానికి సీఎం జగన్

### - ఇర్రిపాకలో వధూవరులను ఆశీర్వదించిన జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జగ్గంపేట, ఆగష్టు30, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కుమార్తె వివాహం సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే స్వగృహం ఇర్రిపాకకు సిఎం జగన్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు దంపతులు సీఎం జగన్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వైఎస్ జగన్ నూతన వధూవరులను ఆశీర్వదించి కొద్దిసేపు ముచ్చటించారు. సీఎం జగన్‌కి మహిళా సోదరులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అధికారికంగా బుధవారం ఉదయం 11:20కి రావాల్సి ఉండగా 12గంటలకు ఇర్రిపాక చేరుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర మంత్రులు తానేటి వనిత, పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, కాకినాడ ఎంపి వంగా గీత, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, ఎపి బిసిసంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు తదితరులు

# మెడికల్ అడ్మిషన్లలో రిజర్వేషన్‌వర్గాల విద్యార్థులకు న్యాయం చేయండి

## మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ వినతి

**అమరావతి, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రిజర్వేషన్ వర్గాల అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని కోరుతూ బుధవారం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్, రిజిస్ట్రార్లకు మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, ఎపి బిసి సంక్షేమం అధ్యక్షుడు కేసన శంకరరావు వినతిపత్రం అందజేశారు. తక్కువ మార్కులు పొందిన అభ్యర్థులకు ఓపెన్ కాంపిటీషన్‌లో, ఎక్కువ మార్కులు పొందిన అభ్యర్థులకు రిజర్వేషన్ కేటగిరీలో ఎంబిబిఎస్ సీట్లను కేటాయించటాన్ని అరికట్టాలని కోరారు..రాష్ట్రంలో మెడికల్ అడ్మిషన్లలో పారదర్శకత కోసం హైకోర్టు సూచన మేరకు 2020లో రాష్ట్ర ప్రభుత్వం ఆరుగురు సభ్యుల హైపర్ కమిటీని నియమించిందన్నారు. ఈ కమిటీ ఇచ్చిన నివేదికను అనుసరించి ఎపి ప్రభుత్వం జివో నెం 151న జారీ చేసిందన్నారు. ఆ జీవోను అనుసరించి వన్‌టైం ఆల్ ఆప్షన్స్ అనే విధానం అమలులోకి తెచ్చిందన్నారు.డాక్టర్ వైఎస్ఆర్ వైద్య విశ్వవిద్యాలయం అధికారులు ఎంబిబిఎస్ అడ్మిషన్స్ రెండో రౌండ్ నుంచి ఈ జీవోను సక్రమంగా అమలు చేయకపోవటం వల్ల ప్రతిఏటా రిజర్వేషన్ వర్గాలకు చెందిన విద్యార్థులు 100 మెడికల్ సీట్లను నష్టపోతున్నారని తెలిపారు. జీవో 550, జీవో 111లను అనుసరించి ఓపెన్ కాంపిటీషన్ సీట్లను తొలుత భర్తీచేయాలని కోరారు.ప్రస్తుతం రెండవ రౌండ్ మెడికల్ అడ్మిషన్స్‌లో అన్ని జీవోలను సక్రమంగాఅమలుచేసి అన్నివర్గాల విద్యార్థులకు న్యాయంచేయాలని కోరారు. కార్యక్రమంలోకాంగ్రెస్‌పార్టీకిచెందిన బిసి రాష్ట్రనాయకుడు కొలుకొండ శివాజీ తదితరులున్నారు.

# ప్రాతఃకాలార్చన ప్రాయశ్చిత విధులతో ఆలయ పవిత్రోత్సవాలు ఆరంభం



## ఘనంగా పరిటాల రవి జయంతి

### వెంకటాపురంలోని ఘాట్ వద్ద ఘనంగా నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు

**అనంతపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త బ్యూరో:** దివంగత నేత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారని మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల ఘాట్ వద్ద పెద్ద ఎత్తున రవి జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా పరిటాల సునీత పరిటాల శ్రీరామ్‌తోపాటు ఇతర కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన అభిమానులు ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం పరిటాల సునీత చేతుల మీదుగా అందరికీ మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా సునీత శ్రీరామ్ మాట్లాడుతూ.. పరిటాల రవి బ్రతికున్నన్ని రోజులు పేద ప్రజల కోసమే పరితపించారని గుర్తు చేసుకున్నారు. ఆయన కొందరు పెత్తందారులు, దౌర్జన్య పరులపై వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారన్నారు. తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన తర్వాత పెనుకొండ రాప్తాడు నియోజకవర్గాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారన్నారు. ముఖ్యంగా రైతులు వలసలు వెళ్లకుండా అన్ని ప్రాంతాలకు నీరు అందించాలని ఆ రోజుల్లో ఎంతో పరితపించారని సునీత అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పరిటాల కుటుంబంతోపాటు అభిమానులంతా ముందుకు నడుస్తారని ఆమె స్పష్టం చేశారు.

### శ్రావణ పౌర్ణమి గిరి ప్రదక్షిణలు

### క్వాంటమ్ ఎనర్జీస్ లిమిటెడ్ (కుశలవ గ్రూప్) ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విరాళం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 30, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు నిర్వహించిన పవిత్రోత్సవాల్లో మొదటి రోజు శ్రావణ పౌర్ణమి బుధవారం ఉదయం 3 గంటలకు అమ్మవారికి సుప్రభాతం, స్నపనాభిషేకం అనంతరం ప్రాతఃకాలార్చన, పవిత్రధారణ, ఉదయం 9 గంటల నుండి విఘ్నేశ్వర స్వామి పూజ, పుణ్యాహవచనం, మండపారాధన, అగ్ని ప్రతిష్ఠాపన, సర్వప్రాయశ్చిత్త విధి తత్తత దేవతారాధన, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు మూలమంత్ర హవనాలు, వేదపారాయణలు, హారతి, మంత్రపుష్పం నిర్వహించబడిన అనంతరం ఉదయం 9 గంటల నుండి భక్తులను అమ్మవారి దర్శనం లభించింది. పవిత్రోత్సవాల సందర్భంగా అన్ని ఆర్జిత సేవలు నిలుపుదల చేయడమైనది. నిత్య కైంకర్యములను దేవస్థాన అర్చకులు మాత్రమే నిర్వహించారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, వైదిక సిబ్బంది, అర్చక, ఆలయాధికార సిబ్బంది పాల్గొన్నారు.

**గురువారం శ్రావణ పౌర్ణమి గిరి ప్రదక్షిణ ఆహ్వానాలు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలను గురువారం గిరి ప్రదక్షణలో భాగంగా లోక కళ్యాణార్ధం నగర వీక్షణకు కొండదిగి వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిధ్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పణ అనంతరం రథయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లిఖార్జున మహా మండపమునకు చేరుకుంటుంది. గిరి ప్రదక్షిణకు అడుగడుగున భక్తులు ఎదుర్కోలుతోవిరివిగా పాల్గొనవలసినదిగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

**శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనంలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు సాహిత్య అకాడమి (కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ) కార్యదర్శి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు'లు రాగా వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

**క్వాంటమ్ ఎనర్జీస్ లిమిటెడ్ (కుశలవ గ్రూప్) ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విరాళం :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారైన క్వాంటమ్ ఎనర్జీస్ లిమిటెడ్, హైదరాబాద్ కుశలవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వారు ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబును కలసి సంస్థకు చెందిన రూ.1లక్షా 10వేల విలువచేసేబిజినెస్" మోడల్ ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాన్ని అమ్మవారి దేవస్థానమునకు విరాళముగా క్వాంటమ్ ఎనర్జీస్ లిమిటెడ్ డైరెక్టర్ చుక్కపల్లి సిద్ధార్ధ, చుక్కపల్లి సుధ, కమర్షియల్ మేనేజర్ ఎన్.శ్రీనివాస్'లు అందచేశారు. వీరికి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనంనాంతరం వేదపండితులు ఆశీర్వచనం ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.





పవిత్రోత్సవాల్లో పాల్గొన్న దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు'లు



## నూతన సాంకేతికతతో మణిపాల్ ఆసుపత్రిలో వెన్నెముక, మెదడు శస్త్ర చికిత్సలు

**అనంతపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త బ్యూరో:** బెంగుళూరు కేంద్రంగా వైద్య సేవలు అందిస్తున్న ప్రఖ్యాత మణిపాల్ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతికత కూడా వెన్నుముఖ మెదడు శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నామని, ఆ సదరు ఆసుపత్రికి వైద్యులు డాక్టర్ అజయ్‌కుమార్, శరత్ రాజమణిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. మనిషి శరీరంలో కీలకమైన మెదడు వెన్నెముఖలలో ఎదుర్కొనే వివిధ రకాల సమస్యలకు మణిపాల్ ఆసుపత్రిలో అత్యాధునికమైన కేంద్ర పరికరాలతో శస్త్రచికిత్సలు విజయవంతంగా తక్కువ ఖర్చుతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మెదడుకు నిర్వహించేసరికి చాలా ప్రధానంగా మినీ మల్లి ఇన్వాసి టెక్నాలజీని వినియోగిస్తున్నామని దీని ద్వారా పుర్రెకు అతి చిన్న రంధ్రాన్ని చేసి మెదడులోని రక్త కణాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పడిన సమస్యలను న్యూరో నావిగేషన్ ప్రిక్రియ ద్వారా సమస్య ఖచ్చితత్వాన్ని గుర్తించి శస్త్రచికిత్స నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా మణిపాల్ ఆసుపత్రిలో త్వరలో రోబోటిక్ సర్జరీని ప్రవేశ పెడుతున్నామని తెలిపారు.



## చంద్రబాబునాయుడికి రాఖీ కట్టిన టిడిపి రాష్ట్ర అంగన్‌వాడీ విభాగ అధ్యక్షురాలు ఆచంట సునీత

**జగ్గయ్యపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి సందర్భంగా సీనియర్ మహిళా నాయకురాలు టిడిపి రాష్ట్ర అంగన్‌వాడీ విభాగ అధ్యక్షురాలు ఆచంట సునీత మాజీసిఎం, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రాష్ట్ర టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు అనితతో కలిసి చంద్రబాబుకు రాఖీ కట్టి, శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు తినిపించి భాతృప్రేమను చూపారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో పడేందుకు చంద్రబాబు సిఎం కావాలని ఆకాంక్షించినట్లు సునీత తెలిపారు.

## గొట్టిపాళ్లలో టిడిపి కార్యకర్తలపై దాడిని ఖండించిన చంద్రబాబు

### బాధితులకు మెరుగైన వైద్యం అందించాని పార్టీ నేతలకు సూచన

**అమరావతి, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గొట్టిపాళ్ల గ్రామంలో తెదేపా కార్యకర్తలపై విచక్షణా రహితంగా మారణాయుధాలతో జరిగిన దాడిని పార్టీ అధినేత చంద్రబాబు తీవ్రంగా ఖండించారు.. ప్రస్తుతం మాచర్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై జిల్లా నేతలను అడిగి సమాచారం తెలుసుకున్నారు. దాడుల్లో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు. గ్రామంలో వైకాపా గూండాలు ఇళ్లపై పడి దాడులు సృష్టిస్తుంటే నివారించలేక పోవటం పోలీసులు వైఫల్యంకాదా అని ప్రశ్నించారు. పల్లెల్లో హింసారాజకీయాలు చేస్తున్న వైకాపా నేతలకు పోలీసుల మద్దతే ఈ తరహా ఘటనలకు కారణం అని చంద్రబాబు మండిపడ్డారు.

## రాజ్యాధికారంలో బిసిలకు న్యాయమైన వాటా ఇవ్వాలి

### పొన్నాల ఇంటికి వెళ్లిన రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాజ్యాధికారంలో బిసిలకు న్యాయమైన వాటా ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు బిసి సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కోరారు. బుధవారం టిపిసిసి మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య నివాసంకు మర్యాదపూర్వకంగా కలవాడనికి బిసి వర్గాల డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. రానున్న ఎన్నికల్లో బిసిలకు జనాభా దామాషా పద్ధతిలో సీట్లు కేటాయించాలని కృష్ణయ్య కోరారు. కాంగ్రెస్ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ తెలంగాణ అమలు చేయాలని ఆయన కోరారు. బిసిలకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తే మిగితా పార్టీలు కూడా అదే బాటలలో నడుస్తుందని 130 ఏళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ బిసిలనువిస్మరించకూడదని కృష్ణయ్య కోరారు.

## భూములిచ్చిన రైతులకు జగన్ న్యాయం చేయడంలేదు: లోకేష్

**జంగారెడ్డిగూడెం ఆగస్టు 30 ప్రభాతవార్త :** యువగళం పర్యటనలో భాగంగా నారా లోకేష్ జంగారెడ్డిగూడెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజోపయోగం నిమిత్తం భూములిచ్చిన రైతులకు జగన్ న్యాయం చేయడంలేదని రైతులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందనలేదన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్వాసిత రైతులకు చట్టప్రకారం న్యాయం చేస్తామన్నారు. రైతుల పొలాలకు నీరివ్వడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అంతకుముందు రైతులు సమస్యలను ఏకరువుపెట్టారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇప్పించాలని లేదా మార్కెట్ ధరలను బట్టి రేటు ఇవ్వాలన్నారు. రైతుల పొలాల్లోకి వెళ్లేందుకు సర్వీస్ రోడ్లు వేయాలన్నారు. పంటబోదులు, మురుగుకాలువలున్న ప్రాంతంలో రోడ్లు నిర్మించడం వల్ల భూములకు నీరందడంలేదన్నారు. రైతుల అభ్యంతరాలను పెడచెవినపెట్టి రెవెన్యూశాఖను అడ్డుగాచూపించి రైతుల భూములను స్వాధీనం చేసుకున్నారని ఎద్దేవాచేసారు. ఖమ్మం నుండి దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. లోకేష్‌ను కలిసి వినతిపత్రాలిచ్చారు.



## ఆసియాకప్ తొలిమ్యాచ్‌లో పాక్ విక్టరీ

### 238పరుగుల తేడాతో పసికూన నేపాల్ ఓటమి

**ముల్తాన్(పాక్):** ఆసియాకప్‌లో పాకిస్తాన్ బోణీకొట్టింది. పసికూన నేపాల్‌ను గ్రూప్‌ఏ లో జరిగిన మ్యాచ్‌లో 238 పరుగుల తేడాతో భారీ విజయం అందుకుంది. 343 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిననేపాల్ 23.4 ఓవర్లలో 104 పరుగులకే ఆలౌట్ అయింది. షాదాబ్‌ఖాన్ 4 వికెట్లతో నేపాల్‌ను తిప్పేసాడు. షాహీన్‌అఫ్రిది, హరీస్ రవూఫ్‌లు చెరో రెండు వికెట్లు సాధించారు. నేపాల్ తరపున సోంపాల్‌కామి 28 పరుగులు చేసి టాప్ వస్కోరర్‌గా నిలిచాడు. ఆరిఫ్‌షేక్ 26 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. వీరిద్దరుమినహా ఇతర ప్లేయర్లుఘోరంగా దెబ్బతిన్నారు. నేపాల్ బ్యాటింగ్‌లో ఏకంగా ఎనిమిది మంది సింగిల్ డిజిట్‌కే వెనుదిరిగారు. భారీలక్ష్యంతో బరిలోకి దిగిననేపాల్‌ను పాక్‌బౌలర్లు ఒక ఆట ఆడుకున్నారు. తొలి ఓవర్‌వేసిన షాహీన్‌అఫ్రిది ఆ ఓవర్ చివరి రెండు బంతులకు 8పరుగులకే కుశాల్, పరుగులే లేకుండా రోహిత్‌లను ఔట్‌చేసాడు. ఆసిఫ్‌షేక్‌ను ఐదు పరుగులవద్ద నసీమ్‌షా పెవిలియన్‌కు చేర్చాడు. ఈ సమయంలోక్రీజులో జతకలిసిన ఆరిఫ్, సోంపాల్‌లు జట్టును ఆదుకునే ప్రయత్నంచేసారు. వీరిద్దరు పాక్‌బౌలింగ్‌ను కాసేపు ప్రతిఘటించారు. ఇద్దరూ నాలుగో వికెట్‌కు 59 పరుగులుజోడించారు. ఈ దశలో బౌలింగ్‌కు వచ్చిన హ్యారీస్ రవూఫ్‌తన వరుస ఓవర్లలో ఇద్దరినీ ఔట్‌చేసాడు. అనంతరం షాదాబ్‌ఖాన్‌తన స్పిన్ మాయాజాలాన్ని చూపించాడు. దాంతో నేపాల్‌పేకమేడలా కుప్పకూలింది. పాకిస్థాన్ తన తదుపరి మ్యాచ్‌ను సెప్టెంబరు రెండున భారత్‌తో ఆడనునంది.



నేపాల్ సెప్టెంబరు 4వ తేదీ టీమిండియాతో ఆడుతుంది. తొలుత బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ 50 ఓవర్లలో ఆరువికెట్లకు 343 పరుగుల భారీ స్కోరు సాధించింది. బాబర్ ఆజమ్ 130 బంతుల్లో 151, 14 ఫోర్లు నాలుగు సిక్సర్లతో చెలరేగాడు. ఇఫ్తికర్ అహ్మద్ 71 బంతుల్లో 109 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆతడు సైతం 11ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు. మహ్మద్ రిజ్వాన్ 44 పరుగులతో పర్వాలేదనిపించాడు. ఫ్లాట్‌పిచ్‌పై పాకిస్థాన్ తమ ఇన్నింగ్స్‌ను నెమ్మదిగాప్రారంభించింది. ఓపెనర్లు ఫకర్‌జమాన్ 14, ఇమాముల్‌హక్ ఐదు పరుగులతో నెమ్మదిగా బ్యాటింగ్‌చేసారు. వీరిద్దరూ స్వల్పతేడాతో పెవిలియన్‌కు చేరుకున్నారు. దాంతో పాకిస్థాన్ 25 పరుగులకే రెండు వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈదశలో క్రీజులో జతకలిసిన బాబర్ ఆజమ్ మహ్మద్ రిజ్వాన్ 44లు జట్టును ఆదుకున్నారు. మొదట నెమ్మదిగా ఆడిన వీరు ఆ తర్వాత వేగంపెంచారు. ఊహించని విధంగా రిజ్వాన్‌రనౌట్ అయ్యాడు. దాంతో 86 పరుగులతో మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఇక్కడే ఇఫ్తికర్ అహ్మద్ క్రీజులోకి రావడంతో మ్యాచ్ ఒక్కసారిగా మారిింది. అప్పటివరకూ నెమ్మదిగా బ్యాటింగ్‌చేస్తున్న బాబర్ ఆజమ్ ఒక్కసారిగా రెచ్చిపోయాడు. దాంతో పాకిస్థాన్ స్కోరుబోర్డు వేగంగా కదిలింది. బాబర్ ఆజమ్ సెంచరీపూర్తిచేసాడు. మరో ఎండ్‌లో ఉన్న ఇఫ్తికర్ అహ్మద్‌కూడా వేగంగా బ్యాటింగ్‌చేసాడు. దాంతోస్కోరు బోర్డు ర్యాలీ తీసింది. బాబర్, ఇఫ్తికర్‌లు సిక్సర్లమోతమోగించారు. సెంచరీ కాసేపటికే బాబర్ ఆజమ్ 150 మార్కును అందుకున్నాడు. మరో ఎండ్‌లో ఇఫ్తికర్ అహ్మద్‌కూడా సెంచరీ చేసాడు. ఇద్దరూ ఐదో వికెట్‌కు 214 పరుగుల భారీ భాగస్వామ్యం సాధించారు. దాంతో పాకిస్థాన్ భారీ స్కోరును అందుకుంది.

## కన్న తండ్రే కాలయముడు

### కొడుకును హత్య చేసిన కసాయి తండ్రి అగస్త్యలింగాయపల్లెలో దారుణం కత్తితో కొడుకు గొంతు కోసి హత్య

**కమలాపురం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కడప జిల్లా కమలాపురం మండలం అగస్థ్యలింగాయపల్లె గ్రామంలో బుధవారం తెల్లవారుజామున కన్న తండ్రి కొడుకును హతమార్చిన సంఘటన చోటు చేసుకుంది. మండల పరిధిలోని నల్లలింగాయపల్లె అగస్థ్యలింగాయపల్లెకు చెందిన వీరం శివశంకర్‌రెడ్డికి ఎర్రగుంట్ల మండలం తిప్పలూరుకు చెందిన సుజాతతో 2006లో వివాహమైంది. ఆగస్థ్యలింగాయపల్లెలో జీవనం ఉంటున్నారు. శివశంకర్‌రెడ్డి స్థానిక భారతి సిమెంట్ ఫ్యాక్టరీలో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు. వీరి దాంపత్య జీవితం కొన్ని రోజులు సజావుగా సాగింది. కొన్ని రోజులుగా వీరశంకర్‌రెడ్డి భార్యపై అనుమానం పెంచుకుని తరచూ గొడవపడేవాడు. పిల్లలు ఇద్దరిలో పెద్దకుమారుడు సోమేశ్వర్‌రెడ్డి (11) తనకు పుట్టలేదని అనుమానించాడు. ఎలాగైనా ఆ పిల్లవాన్ని హతమార్చాలని ఆలోచించాడు. మంగళవారం రాత్రి సోమేశ్వర్‌రెడ్డి తండ్రి పక్కనే నిద్రించాడు. ఇదే అదనుగా శివశంకర్‌రెడ్డి బుధవారం తెల్లవారుజామున కుమారుని గొంతు కోశాడు. భయపడి నిద్రమేల్కొన్న సోమేశ్వర్‌రెడ్డి గట్టిగా అరవడంతో పక్కనే నిద్రిస్తున్న సుజాత పరుగున కుమారుని వద్దకు వెళ్లింది. అప్పటికే తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న కుమారున్ని చూసి నిశ్చేష్టురాలయింది. చుట్టుపక్కల వారి సాయంతో సోమేశ్వర్‌రెడ్డి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమద్యలోనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కన్నకొడుకు మృతిని జీర్ణించుకోలేని సుజాత కన్నీరుమున్నీరుగా విలపించడం చూపరులను కలిచివేసింది. సోమేశ్వర్‌రెడ్డి మరణంతో ఆగస్త్యలింగాయపల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న కమలాపురం ఎస్ఐ చిన్న పెద్దయ్య తర పిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కన్నకొడుకునే హత్యమార్చిన శివశంకర్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దేశాన్ని దోచుకోవడానికే బిఆర్ఎస్‌గా రూపాంతరం

### సిఎం కెసిఆర్‌పై మాజీమంత్రి పుష్పలీల ఆరోపణ

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కెసిఆర్ దేశాన్ని దోచుకోవడానికె టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా రూపాంతరం చేశారని మాజీ మంత్రి పుష్పలీల ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ బిజెపి కాళ్ళు పట్టుకోవడం వల్లే లిక్కర్ స్కామ్‌లో నిందితురాలైన కవిత అరెస్టు కాలదేని ఆమె వివరించారు. బిఆర్ఎస్ బిజెపి రెండూ ఒకటేనని ప్రజలు గుర్తించాలని ఆమె కోరారు. కవిత ఒక పిట్ట అని ఆమె మాటలు ఎవరు పెద్దగా పరిగణలోకి తీసుకోరని కాంగ్రెస్ చరిత్ర ముందు ఆమె బ్రతుకెంతా అని ఎద్దేవా చేశారు. కెసిఆర్ గుంజుకున్న దళితగిరజన వర్గాలభూములు తిరిగి వారికి అప్పగిస్తామని ఆమె తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణలేదు అని ఆమె అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చేసమయం ఆసన్నమైందని కాంగ్రెస్ ను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ఆమె కోరారు.

## సెప్టెంబరు 2, 3 తేదీల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్

### హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రెండవ స్పెషల్ సమ్మరి రివిజన్‌లో భాగంగా అర్హులైన వారందరూ ఓటరు నమోదు చేసుకోవడానికి సెప్టెంబరు 2, 3 తేదీలలో రెండు రోజుల పాటు పోలింగ్ స్టేషన్ స్థాయిలో ప్రత్యేక క్యాంపేయిన్‌ను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. స్వచ్ఛమైన, పటిష్టమైన ఓటరు జాబితా తయారీలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన వారు, ఇప్పటి వరకు ఓటరు జాబితాలో పేరు లేని వారిలో పాటు అక్టోబరు 1, 2023 నాటికి 18 సంవత్సరాలు వయస్సు నిండబోయే వారు ముందస్తుగా నమోదు చేసుకోవచ్చునన్నారు. 21.08.2023న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన నేపథ్యంలో ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో ముందుగా పరిశీలన చేసుకోవాలన్నారు. పేరులో ఏదైనా తప్పుల ఉన్నచో సవరించుకునే అవకాశం ఉందన్నారు. ప్రత్యేక క్యాంపేయిన్ సందర్భంగా మీ బూత్ లెవల్ అధికారి పోలింగ్ స్టేషన్‌లో ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో చెక్ చేసుకునేందుకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ceotelangana.nic.inలో కూడా పరిశీలన చేసుకోవచ్చునన్నారు. నూతన ఓటరు నమోదుకు ఫారం.6 ద్వారా ఆధార్ అనుసంధానంను ఫారం.6బి, ఓటరు జాబితాలో అభ్యంతరాలు, ఓటరు తొలగింపుకు ఫారం.7, మార్పులు చేర్పులకు ఫారం.8 ద్వారా సెప్టెంబరు 19, 2023 వరకు నమోదు చేసుకోవచ్చునన్నారు. ఓటరు జాబితాలో మొబైల్ నెంబర్ అప్‌డేషన్, అక్షర దోషాలు, ఇంటి నెంబరు, అడ్రస్ మార్పు, మిస్‌మ్యాచ్ ఫోటోలు, ఫోటో స్థానంలో ఏదైనా ఇతర సర్టిఫికెట్లు మార్పులు, చేర్పులకు ఓటరు నమోదు పాటు ఓటరు జాబితా చెకింగ్ కోసం ఈసిఐ వెబ్‌సైట్, https://voters.eci.gov.in గానీ ఓటరు హెల్ప్‌లైన్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సవరణ చేసుకోవాలని తెలిపారు. నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల అధికారి తెలిపారు.

## సమ్మక్క, సారక్క జాతరకు జాతీయ పండుగ హోదాకై చర్యలు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కుంభమేళాగాపేరుగాంచిన తెలంగాణలోని సమక్క, సారక్క జాతరకు జాతీయ హోదా కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జాతీయ హోదా కల్పన, జాతర నిర్వహణకు నిధుల అవసరం వంటి వివరాలను పంపాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖకు లేఖ రాసింది. ఈ నేపథ్యంలో జాతర, దాని వైభవం తదితర అంశాలతో పాటు, నిధుల వాటా, ఖర్చు తదితర అంచనా లను గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సేకరిస్తున్నారు. అలాగే జాతర జరిగే ప్రాంతంలో భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన, అందుకు చేపట్టాల్సిన నిర్మాణాల వివరాలను కూడా రూపొందిస్తున్నారు. కాగా సమక్క, సారక్క జాతరకు జాతీయ హోదా కల్పించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు కేంద్రాన్ని కోరింది. వీటికి సంబంధించిన లేఖలు సైతం రాసింది.

## నాటు తుపాకులతో తిరుగుతున్న ఇద్దరి అరెస్టు

**నారాయణఖేడ్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీవన్‌రావుపేట అటవీ ప్రాంతంలో జంతువుల కొరకు రాత్రి సమయంలో అటవీ ప్రాంతంలో తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నారాయణఖేడ్ ఫారెస్టు అధికారి చంద్రశేఖర్‌రావు తెలిపారు. బుధవారం నారాయణఖేడ్ ఫారెస్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో జంతువులను నాటు తుపాకులతో వేటాడుతున్నట్లు తమకు ఆయా గ్రామాలకు చెందిన కొందరు రైతులు సమాచారం ఇచ్చారన్నారు. విషయం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు అటవీ ప్రాంతానికి చేరుకుని నాటు తుపాకులతో తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. మెట్టుకుంట తండాకు చెందిన రాములునాయక్, జయదేవునాయక్‌లను అదుపులోకి తీసుకునివారి ఇద్ద ఉన్న నాటు తూపాకీలను స్వాదీనం చేసుకున్నమ న్నారు. లైసెన్సు లేకుండానాటు తూపాకీలు ఉండటం చట్టరిత్యా నేరమన్నారు.

## కాంగ్రెస్ బిసి డిక్లరేషన్‌కు కర్ణాటక సిఎం సిద్దరామయ్య రాక

### మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**షాద్‌నగర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** సబండ వర్గాలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలో పద్మావతి ఫంక్షన్ హాల్‌లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశాన్ని ఐక్యం చేయడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక పాలనలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులు చూడలేకనే కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ గతంలో భారత్ జోడో యాత్ర నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. షాద్‌నగర్‌లో బీసీ డిక్లరేషన్ ప్రకటించి బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చాటిచెపుతామని ఆయన అన్నారు. ఈ బీసీ డిక్లరేషన్ కార్యక్రమానికి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య వస్తున్నారని, సెప్టెంబర్ మొదటి వారంలో జరుగనున్న ఈ సభకు అన్ని ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయని ఆయన వివరించారు.

**హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు:** షాద్‌నగర్ నియోజకవర్గం జిల్లేడ్ చౌదరిగూడ మండలానికి చెందిన రావిరాల బీఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, జగన్, ఎం.డి.యూసుఫ్, మెరుగు రాజు తదితరులు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

## టిపిసి సమాచార మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మహేందర్‌రెడ్డి

**హైదరాబాద్, అగస్టు 30, ప్రభాతవార్త :** సమాచార శాఖ మంత్రిగా పి మహేందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సచివాలయంలో బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ కె అశోక్‌రెడ్డి, డైరక్టర్ రాజమౌళి మంత్రికి అభినందనలు తెలిపారు.



## ప్రజ్ఞానందకు సిఎం స్టాలిన్ రూ.30 లక్షల ప్రోత్సాహకం

**చెన్నై:** ప్రపంచకప్‌లో తన సంచలనప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్న భారత గ్రాండ్‌మాస్టర్‌ప్రజ్ఞానందకు చెన్నైలో ఘనస్వాగతం లభించింది. ఎయిర్‌పోర్టులో ప్రజ్ఞానంద అంటూ గట్టిగా అరుస్తూజేజేలు పలికారు. తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్‌ను ఆయన నివాసంలో తన కుటుంబసభ్యులతో కలిసాడు. ప్రజ్ఞానందను సిఎం స్టాలిన్ ప్రశంసలతో ముంచెత్తారు. తమిళనాడుతోపాటు యావత్‌భారత్ గర్వించే గొప్పప్రదర్శన చేసావని అన్నారు. ప్రోత్సాహకంగా రూ.30 లక్షల చెక్కును అందించి మెమెంటోను అందచేసారు. తమిళనాడు యువజనసంక్షేమం క్రీడాశాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్‌కూడా ప్రజ్ఞానందను శాలువాతో సత్కరించారు. ప్రజ్ఞానందను కలుసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. గొప్ప విజయం సాధించిన తర్వాత తిరిగి చెన్నైకి వచ్చాడు. ఆతడు సాధించిన విజయాలు తమిళనాడుతోపాటు యావత్‌దేశానికీ కీర్తిని తెచ్చాయి. మున్ముందుకూడా ఆతడు ఇదే ఆటతీరుతో అద్భుత విజయాలు సాధించాలని సిఎం స్టాలిన్ ట్వీట్‌చేసారు.

## ఆసియాకప్ ఆరంభ మ్యాచ్‌కు
# ప్రేక్షకులు కరవు!



**ముల్తాన్(పాక్):** ఆసియాకప్ 2023 ప్రారంభ మ్యాచ్ పాకిస్తాన్‌లోని ముల్తాన్‌లో జరుగుతోంది. పాకిస్తాన్-నేపాల్ జట్లమధ్య జరిగే ఈమ్యాచ్ కోసం భారీ సంఖ్యలో ఫ్యాన్స్ వస్తారని అంచనావేసారు. అయితే ప్రేక్షకులు లేక స్టేడియం వెలవెలబోయింది. బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్, షాహీన్‌అఫ్రిది లాంటి లోకల్‌స్టార్లు ఉన్నా వారిని చూసేందుకు కూడా జనం స్టేడియంకు రాలేదు. 30వేల కెపాసిటీ ఉన్న స్టేడియంలో కేవలం వందలసంఖ్యలోనేప్రేక్షకులు కనిపించారు. మ్యాచ్‌కు భారీగా జనం వస్తారని పిసిబి పలువురు లోకల్ సెలబ్రిటీలతో ఓపెనింగ్ వేడుక కూడా నిర్వహించింది. కనీసం వారిని చూసేందుకుకూడా జనం రాలేదు. మెగా ఈవెంట్ ఆరంభ వేడుకలుకు స్థానిక జాతీయ జట్టు ఆడుతున్న మ్యాచ్‌చూసేందుకు జనం రాకపోవడంతో టోర్నీ నిర్వహించిన పీసిబిపై క్రికెట్‌ఫ్యాన్స్ నిప్పులు చెరిగారు. తమ దేశ స్టార్‌క్రికెటర్లు మ్యాచ్ ఆడుతున్నా జనాలను స్టేడియంకు రప్పించలేకపోయారని పిసిబిని ఛీకొడుతున్నారు. జింబాబ్వే లాంటి చిన్న స్టేడియంలో వరల్డ్‌కప్ క్వాలిఫయర్ మ్యాచ్‌జరిగితే స్టేడియానికి భారీగా జనం వచ్చాని గుర్తుచేస్తున్నారు. ఆసియాకప్ 2023 పాకిస్థాన్ లెగ్ అట్టర్‌ఫ్లాప్ అని సోషల్‌మీడియాలో నెటిజన్లు తెగ ట్రోల్‌చేసారు.

# చెస్ లిటిల్‌మాస్టర్ ప్రజ్ఞానందకు మహీంద్ర విద్యుత్ ఎస్‌యువి



**చెన్నై:** ఫిడే వరల్డ్‌కప్‌లో భారతగ్రాండ్ మాస్టర్ 18 ఏళ్లప్రజ్ఞానంద్ అద్భుత ప్రతిభ కనబరచిన సంగతి తెలిసిందే. ఫైనల్స్‌లో ఓడినా ప్రపంచనంబర్ వన్ ఆటగాడు మాగ్నస్ కార్లసన్‌ను ముప్పుతిప్పలు పెట్టి అందరినీ ఆకర్షించాడు. ఈ క్రమంలోనే చదరంగం అభిమానులు పారిశ్రామిక వేత్త ఆనంద్‌మహీంద్ర ఆయన ఉత్పత్తిచేసే థార్ జీప్‌ను బహుమతిగా ఇవ్వాలంటూ విజ్ఞప్తులు పంపించారు. క్రీడల్లో మంచి ట్యాలెంట్ చూపించినవారికి మహీంద్ర స్పెషల్ ఎడిషన్ వాహనాలు ఇవ్వడం ఆనంద్‌కు అలవాటు. ప్రజ్ఞానందను చిన్నప్పటి నుంచి వారి తల్లితండ్రులు చదరంగంలో ఎంతోప్రోత్సహించారని, అందుకు ప్రతిగా మహీంద్ర ఎక్స్‌యువి400 ఈవీ గిఫ్ట్‌గా ఇవ్వాలని భావిస్తున్నట్లు మహీంద్ర ట్వీట్‌చేసారు. తన సూచనను పరిశీలించాలని కంపెనీకి చెందిన రాజేష్‌కు ట్యాగ్‌చేసారు. తక్షణమే స్పందించిన రాజేష్ ప్రజ్ఞానంద తల్లితండ్రులకు ఆల్ ఎలక్ట్రిక్ ఎస్యూవీ ఎక్స్‌యువి400 ప్రత్యేక ఎడిషన్ అందించనున్నట్లు తేలింది. మీరు అమేజింగ్ సార్ అంటూ నెటిజన్లు ఆనంద్‌మహీంద్రను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. అలాగే ప్రజ్ఞానంద తల్లితండ్రులు నాగలక్ష్మి, రమేష్‌బాబులను గౌరవిస్తున్నట్లుఆనంద్ మహీంద్ర తెలిపారు. చెస్ ఆడటం వల్ల చిన్నపిల్లల్లో మేధస్సు ఎదుగుదలకు తోడ్పడుతుందని కూడా మహీంద్ర ట్వీట్‌చేసారు.


# గంటలోపే హాట్‌కేకుల్లా అమ్ముడైపోయిన భారత్ పాక్ మ్యాచ్ టికెట్లు




**న్యూఢిల్లీ:** చిరకాలప్రత్యర్థులుగా క్రికెట్‌లోకొనసాగుతున్న భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కోసం అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. వచ్చే అక్టోబరు 14న అహ్మదాబాద్‌లోజరిగే ప్రపంచకప్ మ్యాచ్ టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడయ్యాయి. తొలి విడతగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచిన టికెట్లు అన్నీ కూడా గంటలోపే అమ్ముడయిపోయాయి. సాయంత్రం ఆరుగంటలకు బుక్‌మైషో వెబ్‌లో టికెట్ల అమ్మకాలుప్రారంభిస్తే 60 నిమిషాలకే సోల్డ్ ఔట్ అనే సందేశం వచ్చింది. సెప్టెంబరు మూడో తేదీ మరోసారి భారత్ పాక్ మ్యాచ్ టికెట్లను విక్రయిస్తారు. మాస్టర్‌కార్డు, క్రెడిట్, డెబిట్‌కార్డు ఉన్నవారికోసం మాత్రమే తొలివిడత టికెట్లు విక్రయించామని, మనిషికి రెండు టికెట్లే ఇచ్చామని, కానీ అమ్మకం వేగంగా ముగిసిందని, సెప్టెంబరు 3న మరో సేల్ ఉంటుందని బిసిసిఐ అధికారులు తెలిపారు. వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ పాక్ మ్యాచ్ ఎంతో కీలకంగా మారుతోంది. భారత్‌పాక్ మ్యాచ్‌కు టికెట్‌ధర రూ.2వేలుగా ఉంటే గరిష్ఠంగా రూ.లక్షవరకూ ఉంది. ఆన్‌లైన్ టికెట్ల అమ్మకం పూర్తికాగానేఆఫ్‌లైన్‌లోకూడా టికెట్లు అమ్మకాలుంటాయి. కానీ ఇవి చాలా తక్కువగా ఉంటాయని వినికిడి. ఇపుడు లక్షరూపాయల టికెట్ అందుబాటులో ఉంది. ప్రెసిడెన్షియల్‌సూట్ లెవల్ ఫోర్ టికెట్లని వీటికి పేరు. ప్రీమియం సూట్స్ అయితే రిలయన్స్‌ఎండ్ బాక్స్ టికెట్‌ధర అయినా 75 వేలు ఉంటుంది.

## ఆసియాకప్ రెండుమ్యాచ్‌లకు
# రాహుల్ దూరం

**బెంగళూరు:** వన్డేప్రపంచకప్‌కు ఎంపికయిన జట్టులో రాహుల్ ఆడే పరిస్థితులు లేవు. ఆటగాళ్ల ఫిట్‌నెస్ సమస్యలు ఇప్పటికీజట్టును వెంటాడుతున్నాయి. వికెట్‌కీపర్ బ్యాటర్ కెఎల్‌రాహుల్ ఆసియాకప్‌లో తొలిరెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని ప్రధానకోచ్ రాహుల్‌రదవిడ్ వెల్లడించడం ఆందోళనను పెంచుతోంది. సెప్టెంబరు ఐదులోపు 15 మంది సభ్యుల ప్రపంచకప్ జట్టునుప్రకటించాలి. సెప్టెంబరు రెండున పాకిస్థాన్, నాలుగు ననేపాల్‌తో జబారత్ తలపడే మ్యాచ్‌లకు ఆతడు అందుబాటులో ఉండే వీలులేదు. సూపర్‌ఫోర్‌దశలోనే జట్టులోకి వస్తాడు. వారం రోజులు రాహుల్ మాతో ఉన్నాడని, బాగా ఆడుతున్నాడని, పురోగతి బాగానే ఉన్నా మొదటిదశ టోర్నీకి రాహుల్ అందుబాటులోకి రాలేదని



ద్రావిడ్‌చెప్పాడు. తొలి రెండుమ్యాచ్‌లు రాహుల్ ఆడబోడన్నాడు. ఎన్సీఏ పర్యవేక్షణలో రాహుల్ ఆటతీరు ఉంటుందన్నాడు. సెప్టెంబరునాలుగున మరోసారి సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని సంకేతాలు మాత్రం సానుకూలంగా ఉన్నాయన్నాడు. రాహుల్‌గైర్హాజరీలో ఇషాన్‌కిషన్ వికెట్ కీపింగ్‌చేస్తాడు. సంజుశాంసన్ రిజర్వు ఆటగాడిగా జట్టుతో వెళతాడు. ప్రపంచకప్‌కు పోటీపడే అన్ని టీమ్‌లకు సెప్టెంబరు 27వరకూ జట్టులోమార్పులుచేసుకునే వీలుంది. ఇదిలా ఉంటే ప్రపంచకప్‌లో పాల్గొనే భారత జట్టులో నాలుగు, ఐదు స్థానాలను 18 నెలలక్రితమే నిర్ణయించామని రాహుల్‌ద్రవిడ్ చెప్పారు. శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్;రిషబ్‌పంత్ ఊహించనివిధంగాజట్టుకు దూరం కావడంతో ఇతర ఆటగాళ్లతోప్రయోగాలుచేయడం అనివార్యమైందన్నాడు. ఎప్పటినుంచో ఆ స్థానాలు రాహుల్; శ్రేయస్, పంత్‌మధ్యనే ఉన్నాయని, వాటిలో ఎలాంటి అనుమానం లేదని ద్రవిడ్‌స్పష్టత ఇచ్చాడు.

# యూఎస్ ఓపెన్‌లో జకోవిచ్ బోణీ



**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ బోణీచేసాడు. ఏడాది తర్వాతయుఎస్ ఓపెన్ బరిలోకి దిగిన రెండోసీడ్ జకోవిచ్ 6-0, 6-2, 6-3తో ఫ్రాన్స్‌కు చెందినముల్లర్‌ను ఓడించాడు. తొలి సెట్లో ఫ్రాన్స్ ఆటగాడికి ఒక్కగేమ్‌కూడా కోల్పోకుండా ఆడిన జకోవిచ్‌కు రెండుమూడు సెట్లలో కాస్తప్రతిఘటన వచ్చింది. అయినా జకోవిచ్ సులువుగా విజయంసాధించాడు. ఈ క్రమంలో జకోవిచ్ ఆరు ఏస్‌లు, 32 విన్నర్లు కొట్టాడు. ఈ విజయంతో జకోవిచ్ మళ్లీ నంబర్‌వన్ ర్యాంకును కూడా సాధించుకోగలడు. కరోనా వ్యాక్సిన్ వేసుకోనని జకోవిచ్‌ను గత ఏడాది యుఎస్ ఓపెన్‌కు అనుమతించలేదు. ఈసారి ఆనిబంధనలు సడలించడంతో ఛాన్స్ వచ్చింది. రష్యా స్టార్ డానియల్ మెద్వెదేవ్ 6-1, 6-1, 6-0తో హంగేరికి చెందిన బలాజ్స్‌ను ఓడించాడు. ఓడోసీడ్ గ్రీస్ సిట్సిపాస్‌కూడా 6-2, 6-3, 6-4తేడాతో కెనడాకు చెందిన రోనిచ్‌పై విజయం సాధించాడు. నాలుగో సీడ్‌డెన్మార్క్ రూన్‌మాత్రం ఓటమి పాలయ్యాడు. స్పెయిన్‌కు చెందిన కార్‌బెల్లాస్ 6-3, 4-6, 6-3, 6-2తో రూన్‌కు షాకిచ్చాడు. అమెరికాకు చెందిన టియాఫో, ఫ్రాన్స్‌మనారియో, స్పెయిన్ దేవిడోవిచ్, అమెరికాకు చెందిన ఫ్రిట్జ్‌లు కూడా ముందంజలో ఉన్నారు.

మహిళల సింగిల్స్‌లో ట్యూనీసియా స్టార్ ఆన్స్ జాబెర్ బోణీచేసింది. ఐదోసీడ్ జాబెర్ 7-5, 7-6 స్కోరతో కొలంబియాకు చెందిన కమిలా ఒసోరియోను ఓడించింది. తరమ్యాచ్‌ల్లో బౌల్టర్‌ను 6-4, 6-0 స్కోరతోఁ ఫ్రాన్స్‌కు చెందిన పారీ ఓటమి పాలయింది. ఆరోసీడ్ అమెరికా క్రీడాకారిణి కోకోగాఫ్ జర్మనీకి చెకందిన సిగ్మాండ్‌పై 3-6, 6-2, 6-4 స్కోకరతో విజయం సాధించింది. ఈమ్యాచ్‌లో గాఫ్ ఏడు ఏస్‌లు సంధించి 34 విన్నర్లు కొట్టింది. డెన్మార్క్ వోజ్నియాకి, చెక్ క్రీడాకారిణి క్విటోవా, లాత్వియాకు చెందిన ఓస్టాపెంకోలు కూడా మందంజలో ఉన్నారు.

# ఆ దేశానికి బియ్యం ఎగుమతులకు కేంద్రం ఓకే

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** భారత్-సింగపూర్ దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేలా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశ ఆహార భద్రత అవసరాలను తీర్చేలా భారత్ నుంచి సింగపూర్‌కు బియ్యాన్ని ఎగుమతి చేసుకునేలా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అనుమతులు జారీచేసింది. భారత్, సింగపూర్ దేశాల మధ్య వ్యూహాత్మక ఒప్పందాలు, ఆర్థికంగా బలోపేతం అయ్యేలా కొనసాగుతున్న సన్నిహిత సంబంధాల్ని దృష్టిలో పెట్టుకుని, ఆహార భద్రత అవసరాలకు అనుగుణంగా బియ్యం ఎగుమతిని అనుమతించాలని భారత్ నిర్ణయించిందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి తెలిపారు. ఆగస్టు 27న దేశీయంగా బియ్యం ధరల్ని అదుపులో ఉంచేలా ఉప్పుడు బియ్యం ఎగుమతులపై 20శాతం సుంకాన్ని విధించింది. ఆగస్టు 25 నుంచే ఈ సుంకం అమల్లోకి రాగా, ఈ యేడాది అక్టోబరు 16వరకు ఈ నిబంధన కొనసాగుతుందని పేర్కొంది. ప్రపంచంలోని బియ్యం ఎగుమతులలో భారత్ వాటా సుమారు 40శాతం. భారత్ నుంచి సుమారు 140దేశాలకు బియ్యం ఎగుమతి అవుతుంది. భారత్ తర్వాత అత్యధికంగా థాయిలాండ్, వియత్నాం, పాకిస్థాన్, అమెరికా బియ్యం ఎగుమతి చేస్తున్నాయి. అయితే ఉత్తర భారతదేశంలో వరి పండించే రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవడం, దేశంలోని మరి కొన్ని రాష్ట్రాల్లో వర్షాభావం కారణంగా ఈ యేడాది వరి ఉత్పత్తి తగ్గనుందన్న అంచనాలున్నాయి. దాని వల్ల బియ్యం ధరలు పెరగకుండా ఉరుములేని పిడుగులా బాస్మతి బియ్యం మినహా మిగతా రకాల తెల్ల బియ్యం ఎగుమతుల్ని తక్షణమే నిషేధిస్తూ, 'ఆహారం, వినియోగదారుల వ్యవహారాల' మంత్రిత్వ శాఖ జులై 20న ఉత్తర్వులు జారీచేసింది. అమెరికాలో ఆసియా ప్రజల ప్రధాన ఆహారం బియ్యమే. ఎక్కువగా భారత్ నుంచే అక్కడకు ఎగుమతి అవుతుంది. బియ్యం ఎగుమతులపై కేంద్రం ఆంక్షలతో అమెరికాలోని భారతీయులు అప్రమత్తమయ్యారు. దాంతో కొన్ని సూపర్ మార్కెట్లలో రైస్ బ్యాగ్‌లు కొద్ది నిమిషాలలోనే అమ్ముడు పోవడం, బియ్యం లభ్యం కాక పోవడంతో క్యూ లైన్‌లలో నిలబడి ఎదురుచూపులు చూస్తున్న ఫోటోలు, విడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.



# వాణిజ్యం

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఆగస్టు 30:** బంగారం రేట్లు విరామం లేకుండా పెరుగుతూ పోతున్నాయి. దీంతో కనీసం కాసు బంగారం కొనుక్కోవాలనే సామాన్యుల కోరికలు ఆవిరైపోతున్నాయి. బుధవారం రిటైల్ మార్కెట్లో 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.300 మేర పెరిగింది. దీంతో వివిధ నగరాల్లో మారిన ధరలను పరిశీలిస్తే, చెన్నైలో 55,300, ముంబైలో రూ.55,000, ఢిల్లీలో రూ.55,150, కోల్‌కతాలో రూ.55,000, బెంగళూరులో రూ.55,000, కేరళలో రూ.55,000, వడోదరలో రూ.55,050, జైపూర్‌లో రూ.55,150, మధురైలో రూ.55,300, సూరత్‌లో రూ.55,050, నాసిక్‌లో రూ.55,030, వెల్లూరులో రూ.55,300గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో బుధవారం 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.330 మేర పెరిగింది. దీంతో దేశవ్యాప్తంగా రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను పరిశీలిస్తే, చెన్నైలో 60,330, ముంబైలో రూ.60,000, ఢిల్లీలో రూ.60,150, కోల్‌కతాలో రూ.60,000, బెంగళూరులో రూ.60,000, కేరళలో రూ.60,000, వడోదరలో రూ.60,050, జైపూర్‌లో రూ.60,150, మధురైలో రూ.60,330, సూరత్‌లో రూ.60,050, నాసిక్‌లో రూ.60,000, వెల్లూరులో రూ.60,300గా ఉన్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం 10 గ్రాములకు 22 క్యారెట్ల పసిడి రూ.55,000గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ రేటు ధర రూ.60,000 వద్ద ఉంది. వెండి ధర కిలోకి రూ.500 పెరిగి ఏపి, తెలంగాణలో రూ.80,700గా రిటైల్ విక్రయ ధరలు కొనసాగుతున్నాయి.

# పాతికేళ్లలో 'రియాల్టీ' భారీ వృద్ధి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ప్రస్తుతం దేశ జిడిపిలో రియల్ ఎస్టేట్ మార్కెట్ 7.3 శాతం వాటా కలిగి ఉండగా, 2047 నాటికి 15.5 శాతానికి చేరుకుంటుందని ఒక నివేదిక అంచనా వేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నూరేళ్లకు అంటే 2047 నాటికి దేశ జిడిపి 33 లక్షల కోట్ల డాలర్ల నుంచి 40 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని పేర్కొంది. నివాస గృహాల మార్కెట్ 299 బిలియన్ డాలర్ల నుంచి 3.5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని తెలిపింది. ఆఫీస్ రియల్ ఎస్టేట్ మార్కెట్ విలువ 40 బిలియన్ డాలర్ల నుంచి 473బిలియన్ డాలర్లకు, వేర్ హౌసింగ్ మార్కెట్ విలువ 2.9 బిలియన్ డాలర్ల నుంచి 34 బిలియన్ డాలర్లకు విస్తరిస్తుందని వెల్లడించింది. 2023 సంవత్సరంలో రియల్ ఎస్టేట్ మార్కెట్లోకి ప్రైవేట్ ఈక్విటీ (పిఇ) పెట్టుబడులు క్రితం



యేడాదితో పోలిస్తే 5శాతం పెరిగి 5.6 బిలియన్ డాలర్లుగా ఉండొచ్చని అంచనా వేసింది. '2047 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ గణనీయంగా విస్తరించడానికి రియల్ ఎస్టేట్ రంగం చేదోడుగా నిలవనుంది. ఆర్థిక వ్యవస్థ ఎన్నో రెట్లు విస్తరించడంతో అది రియల్ ఎస్టేట్‌లోని అన్ని విభాగాల్లోనూ డిమాండ్‌కు ఊతమిస్తుంది. పెరుగు తున్న అవసరాలు, వినియోగానికి అనుగుణంగా ఎన్నో రెట్లు వృద్ధిని చూస్తుంది' అని కూడా ఆ నివేదిక వెల్లడించింది. ఆర్థిక వ్యవస్థలో అనుకూల వాతావరణం, మౌలిక రంగ వృద్ధి ప్రణాళికలు ఇవన్నీ రియల్ ఎస్టేట్ రంగం వృద్ధికి దోహదపడ తాయని కూడా తెలిపింది. 'వచ్చే 25 యేళ్లలో భారతఆర్థిక వ్యవస్థ, రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతో రూపాంతరం చూడనున్నాం. అధికజనాభా, మెరుగైన వ్యాపార పెట్టుబడుల వాతావరణం, తయారీ, ఇన్‌ఫ్రాకు ప్రభుత్వం నుంచి విధానపర మైన మద్దతు అనుకూలతలు అని కూడా తెలిపింది. 'కరోనా తర్వాత హౌసింగ్ రంగం మరింత బలంగా, ఆరోగ్యంగా మారింది. విక్రయాలు బలంగా నమోదవు తున్నాయి. ధరలు పెరగడమే కాకుండా, అదే సమయంలో విక్రయం కానీ యూనిట్ల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది.

# టెక్స్‌టైల్ స్టార్టప్‌లకు కేంద్రం రూ.50లక్షల గ్రాంట్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ప్రపంచంలో ఇండియాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇప్పటికే మ్యానుఫాక్చరింగ్ ఇండస్ట్రీని డెవలప్ చేసేందుకు మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం అమలు చేస్తోంది. తాజాగా టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో ఇన్నొవేషన్, డెవలప్‌మెంట్ లక్ష్యంగా కీలక చర్యలు తీసుకుంది. ఈ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి స్టార్టప్‌లు, వ్యక్తులకు రూ.50 లక్షల వరకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ అందించనున్నట్లు పేర్కొంది. ఇందులో గ్రాంట్ ఫర్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అక్రాస్ యాస్పైరింగ్‌ఇన్నొవేటర్స్ ఇన్ టెక్నికల్ టెక్స్‌టైల్స్ (జిఆర్ఇఎటి) పేరిట స్టార్టప్ గైడ్‌లైన్స్ పేర్కొంది. టెక్స్‌టైల్ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం, అత్యాధునిక సాంకేతికతలు, ఉత్పత్తుల అభివృద్ధిని ప్రోత్సహించడం ఈ ప్రోగ్రామ్ లక్ష్యం. జిఆర్ఇఎటి ఇనిషియేటివ్‌కి అధికారిక ఆమోదం లభించిందని జౌళి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ వెల్లడించారు. రాయల్టీలు లేదా ఈక్విటీ రిక్వైర్‌మెంట్స్ మాదిరిగా కాకుండా స్టార్టప్స్‌కు పూర్తి మద్దతు అందించడానికి ఈ ఇనిషియేటివ్‌ని రూపొందించినట్లు సక్సేనా చెప్పారు. ఐఐటిలు, ఎన్ఐటిలు టెక్స్‌టైల్స్ రీసెర్చ్ అసోసియేషన్‌లు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ వంటి ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూషన్‌లు ఈ కార్యక్రమంలో కీలకంగా పనిచేస్తాయి. ఈ ప్రోగ్రామ్‌కి అప్లై చేసుకునేందుకు త్వరలోనే ఆన్‌లైన్ పోర్టల్ ప్రారంభించనున్నారు. 100-150 స్టార్టప్‌లకు సహాయం చేసే లక్ష్యంతో జిఆర్ఇఎటి పనిచేస్తుంది. స్టార్టప్‌ల నిబద్ధతను నిర్ధారించడానికి, ఇంక్యుబేషన్ స్థాయి నుంచి కనీసం 10 శాతం పెట్టుబడిని తప్పనిసరిగా రెండు సమాన వాయిదాలుగా పెట్టుబి పెట్టాలని కూడా వెల్లడించారు. జిఆర్ఇఎటి పథకం ప్రధాన లక్ష్యం భారతదేశంలో టెక్నికల్ టెక్స్‌టైల్స్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించడం. ఇది సస్టైనబుల్ టెక్స్‌టైల్స్, అధిక పనితీరు గల ఫైబర్లు, స్మార్ట్ టెక్స్‌టైల్స్ వంటి ఇతర స్పెషలైజ్డ్ సెక్టార్స్‌ను కలిగి ఉంటుంది. సెలక్టెడ్ స్టార్టప్‌లు, ఇంక్యుబేటర్ల మధ్య కొలాబరేషన్ మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ ద్వారా ఒప్పందం జరుగుతుందని సక్సేనా వివరించారు.

# స్టాక్ సూచీలు చివర్లో లాభాల స్వీకరణ

**ముంబై, ఆగస్టు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు దాదాపు ఆఖరి గంటన్నర వరకు అదే ధోరణిని కనబరచాయి. చివరికి సెన్సెక్స్ 11 పాయింట్లు పెరిగి 65,087.25 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 4.80 పాయింట్లు పెరిగి 19,347.45 పాయింట్ల వద్ద నిలిచింది. జియోఫిన్, టాటా స్టీల్, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు కోటాక్‌మహీంద్రాబ్యాంకు, ఎన్‌టిపిసి, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, టెక్ మహీంద్రా వంటి షేర్లు క్షీణించాయి. రూ.4వేల కోట్ల నిధు సమీకరణకు డైరెక్టర్ల కమిటీ అనుమతి లభించినట్లు ఇండియన్ బ్యాంకు తెలిపింది. దీంతో ఈ షేరు 2.54శాతం క్షీణించి రూ.381.80వద్ద నిలిచింది. టిటాగఢ్ రైల్‌సిస్టమ్స్ షేరు 1.91శాతం పెరిగి రూ.745.40 వద్ద నిలిచింది. జిఎస్‌టి ఇన్వాయిస్ ఆధారంగా త్వరితగతిన రుణాలు పొందేలా ఎంఎస్ఎంఇల కోసం పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రత్యేక యాప్‌ను లాంచ్ చేసింది. బ్యాంకు షేరు ఇంట్రాడేలో ఒకశాతానికిపైగా పెరిగింది. చివరికి రూ.63.30 వద్ద నిలిచింది.

# అగ్ర రాజ్యాలతో పోలిస్తే భారత్ భేష్: ఆర్బీఐ రిపోర్టు

**ముంబై, ఆగస్టు 30:** పలు రంగాల్లో దేశం దినదినాభివృద్ధి చెందుతోంది. 77యేళ్ల స్వతంత్ర భారతావనిలో పెను మార్పులు సంభవించాయి. శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు టెక్నాలజీ, వైద్యం, ఎలక్ట్రికల్ సహా వివిధ రంగాలు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. ఆయా రంగాల పనితీరుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల డేటా విడుదల చేసింది. అగ్రరాజ్యాలు పేరుగాంచిన దేశాలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, ఐటి, వ్యవసాయం సహా వివిధ విభాగాల్లో భారత్ ముందడుగు వేస్తోంది. ఎదురొస్తున్న అడ్డంకులను ధీటుగా ఎదుర్కొంటూ, పెద్దఎత్తున విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ముఖ్యంగా ఆటోమొబైల్, సెమీకండక్టర్, ఫార్మా, విమానయానం, టెలికం, సోలార్ రంగాల్లో ముందంజలో ఉంది. దేశంలో సుమారు 144 కోట్ల జనాభా ఉండగా, వారిలో 120 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగిస్తున్నారు. 114 కోట్ల మందికి సెల్‌ఫోన్స్ ఉన్నాయి. 65 కోట్ల మంది స్మార్ట్‌ఫోన్స్ వాడుతున్నారు. ఈ విభాగాలకు సంబంధించి గత దశాబ్దకాలంలో వచ్చిన గ్లోబలైజేషన్, కనెక్టివిటీ కారణంగా అంతర్జాతీయ విపణిలో ఇండియా ధీటుగా ముందడుగు వేస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇతర విషయాలను పరిశీలిస్తే, ఇండియాలో యువత ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ఇదే ట్రెండ్ మరో 50 యేళ్లు కొనసాగుతుందని ఆర్‌బిఐ అంచనా వేసింది. 25యేళ్లలోపు వారు 40శాతం పైగా ఉండగా, వృద్ధులు కేవలం 7శాతం మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. ఇక యుపిఐ వినియోగదారులు 30కోట్ల మంది ఉన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ యూజర్స్ 51 కోట్లు, మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్టర్స్ 3.5 కోట్ల మంది ఉన్నట్లు ఆర్‌బిఐ నివేదించింది.



# రాబడి వనరులపై యువతకు 5 టిప్స్

**ముంబై, ఆగస్టు 30:** కాలం ఎంతో విలువైనది. సంపద సమకూర్చుకోవడంలో కాలం అన్నింటికంటే ముఖ్యమైనది. ఎందుకంటే ముందుగా పెట్టుబడులు ప్రారంభించడం వల్ల దీర్ఘకాలంలో అది ఎక్కువ పిల్లలు పెట్టే అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. 20ల్లో ప్రారంభిస్తే రెండు నుంచి మూడు దశాబ్దాల పాటు అవి గణనీయంగా వృద్ధి చెందడానికి వీలుంటుంది. ఉద్యోగం/కెరీర్ ఆరంభించిన వెంటనే ఆచరణలో పెట్టాల్సిన ఐదు డబ్బు చిట్కాలను ఎడెల్వీస్ సూచించింది. పెట్టుబడులు ప్రారంభించడమే లక్ష్యం కావాలి కానీ, రాబడులు కాదు. అంటే ఆ పెట్టుబడి ఎంతమేర పెరుగుతుంది, ఎన్ని రెట్లు అవుతుందన్న లెక్కలకు దూరంగా ఉండాలి. ఉద్యోగం మొదలుపెట్టిన రెండేళ్ల తర్వాత పొదుపు, మదుపు ఆరంభించడాన్ని చెడ్డ ఆలోచనగా ఆమె పేర్కొన్నారు. ముందుగా ఆరంభించడం వల్ల తర్వాత కాలంలో బలమైన నిర్ణయాలు తీసుకునే ఆర్థిక స్వేచ్ఛ ఏర్పడుతుంది. ఆలస్యం చేయడం వల్ల ఆ తర్వాత తొందరపాటు నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉంటుంది. 20యేళ్ల ఆరంభంలో ఉన్న వారు అయినా 100 శాతం పెట్టుబడులు తీసుకెళ్లి ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేయడం సరికాదు. అత్యవసరాల కోసం కొంత మొత్తాన్ని డెట్ రూపంలో ఇన్వెస్ట్ చేసుకోవాలి. ఇలా ఒకటికి మించి సాధనాలకు కేటాయింపులు చేయడాన్ని అస్సెట్ అలోకేషన్‌గా చెబుతారు. పెట్టుబడులు అనేవి సరళతరంగా ఉండాలి. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ రూపంలో బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్, మిడ్, స్మాల్ క్యాప్ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేసుకుంటూ వెళ్లాలి. ముందుగా పెట్టుబడులు ఆరంభించే వారు తమ లక్ష్యాలు, సూత్రాల గురించి పేపర్‌పై రాసుకోవాలి. ఎందులో ఇన్వెస్ట్ చేయాలి? ఎందుకు? అన్నది కూడా రాసుకోవాలి. అలాగే ఎందులో ఇన్వెస్ట్ చేయకూడదు? ఎందుకు అనే వివరాలు కూడా ఉండాలి. చెడు పనితీరు మధ్య తేడా తెలుసుకోవాలి. పొదుపు, మదుపు చేయడం ముఖ్యమే. అలాగే ఆ డబ్బుతో ఆనంధించడం కూడా అవసరమే. నచ్చిన వాటి కోసం ఖర్చు పెట్టడం అవసరమే అంటున్నారు నిపుణులు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14